అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 17-12-2023
సంపుటి : 9 | సంచిక : 346 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00

దూసుకెళ్తున్న పిఎస్‌యుల షేర్లు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థల షేర్లు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్లు రికార్డ్ గరిష్టాలను చేరగా.. ఆ క్రమంలోనే పిఎస్‌యుల స్టాక్స్‌కు డిమాండ్ నెలకొంది. డిసెంబర్ 15 నాటికి సెన్సెక్స్ 71,000 పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. మార్కెట్ల ర్యాలీలో టాటా, అంబానీ, ఆదానీ కంపెనీల కంటే ప్రభుత్వ రంగ సంస్థలు ప్రధాన పాత్ర పోశించడం విశేషం. ముఖ్యంగా సెన్సెక్స్ 60వేల పాయింట్ల నుంచి 70వేల పాయింట్లకు మధ్యన ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ప్రభుత్వ రంగ సంస్థల మార్కెట్ విలువ రెట్టింపు అయ్యింది. ఈ మధ్యకాలంలో పిఎస్‌యుల మార్కెట్ విలువ రెట్టింపై డిసెంబర్ 14 నాటికి రూ.46.4 లక్షల కోట్లకు చేరింది. వీటి విలువ 129 శాతం ఎగిసింది.



నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే
కారణం..
పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై రాహుల్

న్యూఢిల్లీ : పార్లమెంటులో చోటుచేసుకున్న పరిణామాలు, భద్రతా వైఫల్యంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుతాన్ని తప్పుపట్టారు. ఈ వైఫల్యానికి నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణమని మండిపడ్డారు. 'లోక్‌సభలో భద్రతా లోపం కన్పించింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగాయి. సభలో చోటుచేసుకున్న పరిణామాలకు ఇవే కారణం' అని ఆయన చెప్పారు. రాహుల్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'ఉద్యోగాలు ఎక్కడున్నాయి? దేశంలో యువత తీవ్ర నిరాశానిస్పృహలకు లోనయ్యారు. మనం ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలి. పార్లమెంటులో జరిగింది కచ్చితంగా భద్రతా వైఫల్యమే. జరిగిన ఘటన అవాంఛనీయమే. కానీ, దీని వెనుక ఉన్న కారణం దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య...నిరుద్యోగం' అని తెలిపారు.

అయితే రాహుల్ విమర్శలను బీజేపీ తోసిపుచ్చింది. దేశంలో నిరుద్యోగం కేవలం 3.2% మాత్రమేనని, ఆరు సంవత్సరాలలో ఇది అత్యంత కనిష్టమని తెలిపింది. పార్లమెంటులో చొరబడిన నిందితులతో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ (ఎం)కు ఉన్న సంబంధంపై రాహుల్, ఇండియా కూటమి వివరణ ఇవ్వాలని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాల్వియా డిమాండ్ చేశారు. చొరబాటుదారులకు న్యాయ సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన అసిమ్ సరోడ్ భారత్ జోడో యాత్రలో రాహుల్‌తో కలిసి నడిచారని చెప్పారు. సరోడ్‌తో ఉన్న సంబంధమేమిటో రాహుల్ చెప్పాలని సూచించారు.

అదాని చేతికి ఐఏఎన్‌ఎస్ న్యూస్ ఏజెన్సీ
మెజారిటీ వాటా స్వాధీనం వివరాలు 6లో..



వాడి వేడిగా
అసెంబ్లీలో మాటల తూటాలు...
వివరాలు 13లో..

రాష్ట్ర మూడో శాసనసభలో మాటల తూటాలు పేలాయి. ఇప్పటి వరకూ సభ్యుల ప్రమాణ స్వీకారాలు, స్పీకర్ ఎన్నిక, ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం... తదితర కార్యకలాపాలతో ప్రశాంతంగా, సాదాసీదాగా కొనసాగిన సభ శనివారం... అధికార, ప్రతిపక్ష సభ్యుల విమర్శలు, ప్రతి విమర్శలతో హీటెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ ఢీ అంటే ఢీ అనే స్థాయిలో వాగ్బాణాలను వదిలారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా శనివారం శాసనసభలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఒకదానిపై మరోటి పై చేయి సాధించేందుకు ప్రయత్నించాయి

కఠోర వాస్తవాలు వినిపిస్తా.. పరివర్తన తెప్పిస్తా...
- ఓడినా...ప్రజా తీర్పును గౌరవించరా?
- ప్రగతిభవన్‌లో మంత్రులకే ప్రవేశం లేదు
- దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం
- ఉద్యమకారులపై కేసులెందుకు ఎత్తేయలే?
- డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం
- పేపర్ లీకేజీలపై బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి
- ఆరు గ్యారంటీలే కాదు...మా ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యం
- మీ నియంతృత్వం ఎంతో కాలం చెల్లదు : సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 6లో..

ఢిల్లీ నామినేటెడ్ సీఎం..ప్రజలెన్నుకున్న సీఎం కాదు
- చీమలు పెట్టిన పుట్టలో దూరింది ఆయనే
- గవర్నర్ ప్రసంగంలో అన్నీ అసత్యాలు, అభూతకల్పనలే
- ఇంతటి దారుణమైన ప్రసంగాన్ని అసెంబ్లీ చరిత్రలో వినలే
- పాలకపక్షమైనా..విపక్షమైనా..మేమెప్పుడూ ప్రజల పక్షమే
- బస్సులు ఫ్రీ, బంగారం ఫ్రీ, బండి ఫ్రీ అన్నోళ్లు నిలబెట్టుకోవాలే : కేటీఆర్

వివరాలు 6లో..

ఇది ప్రజాస్వామ్యం..రాచరికం కాదు
నిర్బంధం నుంచి తెలంగాణకు స్వేచ్ఛ...
- ఇన్నాళ్లుగా ఎన్నిసార్లు వెళ్లినా కేసీఆర్‌ను కలవలేకపోయా
- పది రోజుల్లో రేవంత్‌రెడ్డిని నాలుగుసార్లు కలిశాను
- భవిష్యత్‌లోనూ ఇదే తరహా పాలన కొనసాగాలి
- అవినీతి, అక్రమాలపై విచారణ జరపాల్సిందే : మండలిలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
'ఇది ప్రజాస్వామ్యం... రాచరికం కాదు'అని శాసనమండలిలో స్వతంత్ర సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి...13లో

ప్యానల్ స్పీకర్లు
నలుగురు
ప్రకటించిన స్పీకర్ గడ్డం ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్
శాసనసభను నడిపించేందుకుగానూ నలుగురు ప్యానల్ స్పీకర్ల పేర్లను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. ఆ నలుగురిలో బాలూనాయక్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కౌసర్ మొయినొద్దీన్, కూనంనేని సాంబశివరావు ఉన్నారు. డిప్యూటీ స్పీకర్ ఎవరనేది ఇంకా ప్రకటించాల్సి ఉంది.

మీరు 65..మేము 54 అనడం దేనికి సంకేతం?
బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటేనా...
- అసెంబ్లీని అస్థిరపరిచే ప్రసంగాలు సరికాదు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
'ఇప్పటికీ శాసనసభలో మాకు బలం ఉంది. మీరు 65...మేము 54 అంటూ బీఆర్ఎస్ నాయకులు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడ్డం దేనికి సంకేతం'అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. ఎనిమిది మంది బీజేపీ సభ్యులతోపాటు, ఏడుగురు ఎంఐఎం సభ్యులను కలుపుకుని తామంతా ఒక్కటేనని బీఆర్ఎస్ నాయకులు చెప్పదలచుకున్నారా? అని శనివారం ఒక ప్రకటనలో నిలదీశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల సందర్భంగా అనేక సభల్లో మాట్లాడుతూ తన చివరి శ్వాస వరకు బీఆర్ఎస్ లౌకిక పార్టీగానే కొనసాగుతుందని నొక్కి వక్కాణించారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు సభలో ఈ ప్రస్తావన ఆ ప్రకటనకు పూర్తిగా విరుద్ధం కదా?అని...13లో

కలవరపరుస్తున్నాయి
దేశంలో పరిణామాలపై జస్టిస్ నారిమన్
- బీబీసీపై దాడులు, ఆర్టికల్ 370పై సుప్రీం తీర్పు ప్రస్తావన
- ఈసీ బిల్లు, గవర్నర్ల వైఖరిని తప్పుపట్టిన సుప్రీం మాజీ న్యాయమూర్తి

ఈ సంవత్సరం దేశంలో నాలుగు 'అత్యంత కలవరపరిచే' ఉదంతాలు చోటుచేసుకున్నాయని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రోహింటన్ ఎఫ్ నారిమన్ తెలిపారు. రాజ్యాంగ తనిఖీలు, మానవ హక్కులు ఉల్లంఘునకు గురయ్యాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన సుప్రీంకోర్టు పైన, నరేంద్ర మోడీ ప్రభుత్వం పైన కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. ఇవన్నీ ఈ సంవత్సరంలో తీవ్ర కలవరపాటుకు, ఆందోళనకు గురిచేసిన ఉదంతాలని అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల ఎంపిక విధానం వలన నిస్పక్షపాతంగా ఎన్నికలు జరపడమనేది ఓ ఫార్సుగా మారుతోందన్నారు.



న్యూఢిల్లీ : గుజరాత్ అల్లర్లలో ప్రధాని నరేంద్ర మోడీ పాత్రకు సంబంధించి బీబీసీ డాక్యుమెంటరీ వెలువడిన ఆ తర్వాత దేశంలో ఆ సంస్థపై ఆదాయపన్ను శాఖ అధికారుల దాడులు పెరిగాయని నారిమన్ చెప్పారు. ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఓ మంత్రికి ఎలా స్థానం కల్పిస్తారని ప్రశ్నించారు. కేరళ గవర్నర్ తన వద్దకు వచ్చిన బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతికి ఎలా పంపుతారని కూడా నిలదీశారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. ఇవన్నీ ఈ సంవత్సరంలో తీవ్ర కలవరపాటుకు, ఆందోళనకు గురిచేసిన ఉదంతాలని అన్నారు. జస్టిస్ నారిమన్ శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రధానికి వ్యతిరేకంగా డాక్యుమెంటరీని ప్రసారం చేసిన బీబీసీని ఐటీ దాడులతో వేధింపులకు గురిచేశారని చెప్పారు. మీడియాపై జరుగుతున్న దాడులను కూడా ఆయన ప్రస్తావిస్తూ 'మీడియాపై దాడుల విషయంలో న్యాయస్థానాలు జాగరూకతతో వ్యవహరించాలి. స్వతంత్ర మీడియా ఏదో ఒక విషయాన్ని బయటపెడితే ఆ సంస్థపై ఆదాయపన్ను అధికారులు దాడులు చేస్తున్నారు. ఇలాంటి దాడులు చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం' అని అన్నారు. మీడియాను నిర్వీర్యం చేస్తే ఇంకేం మిగులుతుందని ప్రశ్నించారు.

> ఆర్టికల్ 370పై నిర్ణయం తీసుకోవడానికి సుప్రీంకోర్టు సుమారు నాలుగు సంవత్సరాల సమయం తీసుకోవడాన్ని కూడా నారిమన్ తప్పుపట్టారు. 2019లో కేంద్రం నిర్ణయం తీసుకున్నదని, అప్పుడే కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయని, ఆ సమయంలో ఐదు సంవత్సరాల పాటు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కూడా లేదని ఆయన గుర్తు చేశారు

పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషన్ బిల్లుపై కూడా నారిమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఓ చట్టాన్ని చేసే వరకూ ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్లను ఎంపిక చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని అంటూ సీజేఐ స్థానంలో కమిటీలో కేంద్ర మంత్రిని చేరుస్తూ బిల్లు ప్రవేశపెట్టడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. 'ఈ విధంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్లను ఎంపిక చేస్తే స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు జరపడమనేది ఓ ఫార్సుగా మారుతుంది. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బ తీస్తుంది. ఇలాంటి చట్టాలను కోర్టులు తోసిపుచ్చాలి' అని అన్నారు. తన వద్దకు ప్రభుత్వం పంపిన బిల్లులను కేరళ గవర్నర్ 'హోల్‌సేల్'గా రాష్ట్రపతికి పంపడాన్ని జస్టిస్ నారిమన్ తప్పుపట్టారు. ఇలాంటివి జరిగినప్పుడు రాష్ట్ర పాలనా వ్యవస్థ స్తంభించిపోతుందని అన్నారు. 'సంప్రదాయకంగా మైనారిటీలు అధిక సంఖ్యలో నివసించే రాష్ట్రం కేరళ. గవర్నర్ 23 నెలల పాటు బిల్లులను తన వద్దే అట్టి పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు మందలించినప్పుడు ఆయన ఏం చేశారు? అలాంటి బిల్లులు ఎనిమిది ఉంటే ఒక దానిని ఆమోదించి, ఏడింటిని రాష్ట్రపతికి నివేదించారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్రంగా వ్యవహరించే వారినే ...13లో

మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్‌లో సీఐటీయూ
విజయకేతనం
ఈ విజయం కార్మికులకే అంకితం : చుక్క రాములు


వివరాలు 3లో..


వివరాలు 13లో..

అక్రమం పేరిట నిర్మాణాల కూల్చివేత
లబోదిబోమంటున్న బాధితులు
- తాము మోసపోయాం..
- ఎన్నో ఏండ్లుగా ఉంటున్నాం.. ఎక్కడికెళ్లాలని ఆవేదన
- సుమారు 200కి పైగా నిర్మాణాలు నేలమట్టం
- కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు : ఆర్డీవో

ఢీసీఐ
రైతుల పత్తి కొనుగోలుకు అనాసక్తి



- వ్యాపారుల పత్తికి మద్దతు ధరతో పెద్దపీట
- పంటల సాగు సర్వేలో అధికారుల ఇష్టారాజ్యం
- ఆన్‌లైన్‌లో నమోదు కాలేదంటూ కొనుగోలుకు నిరాకరణ
- మిల్లర్లు, అధికారులు, సీసీఐ, వ్యాపారుల సిండికేట్
- రైతుల నిలువు దోపిడీ

వివరాలు 6లో..

శాసనమండలి
ప్రతిపక్ష నేత ఎవరు?

- ఇంకా ఎన్నుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు
- కల్వకుంట్ల కవితకే ఎక్కువ ఛాన్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎవరు?అన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో బీఆర్ఎస్ఎల్పీ నేతగా మాజీ సీఎం కేసీఆర్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాసనమండలిలో బీఆర్ఎస్ఎల్పీ నేతను మాత్రం ఆ పార్టీ ఎమ్మెల్సీలు ఇంకా ఎన్నుకోలేదు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం మండలిలో చర్చ జరిగింది. ఈ సమయంలో ప్రతిపక్ష నేత సీటులో ఎవరూ కూర్చోకపోవడం గమనార్హం. మండలిలో సభ్యుల సంఖ్య 40. ప్రస్తుతం 34 మంది సభ్యులున్నారు. అందులో బీఆర్ఎస్ నుంచి 27 మంది, ఎంఐఎం నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి ఇద్దరు (కూచుకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిపి), బీజేపీ నుంచి ఒకరు, స్వతంత్ర సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, కూర రఘోత్తంరెడ్డి ఇద్దరున్నారు. ఎమ్మెల్యే కోటాలో రెండు, స్థానిక సంస్థల కోటాలో ఒకటి, గవర్నర్ కోటాలో రెండు, పట్టభద్రుల కోటాలో ఒకటి కలిపి మొత్తం ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయి. అయితే శాసనమండలి ప్రతిపక్ష నేతగా సీనియర్ సభ్యున్ని ఎన్నుకునే అవకాశమున్నది. కల్వకుంట్ల కవితను ఎన్నుకునేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని తెలుస్తున్నది. లేదంటే మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎల్ రమణ, టి భానుప్రసాదరావు, దేశపతి శ్రీనివాస్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలోనే ఈ అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశమున్నది.

కాంగ్రెస్‌తోనే ఉద్యమ లక్ష్యాలు నెరవేరుతాయి

ఐదేండ్లలో ఆరు లక్షల ఉద్యోగాల భర్తీ

- బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
- 10 ఏండ్ల బీఆర్ఎస్ అకృత్యాలపై విచారణ జరపాలి
- కమీషన్ల కోసమే మిషన్ భగీరథ
- కాళేశ్వరం, మేడిగడ్డపై న్యాయ విచారణ చేపట్టాలి : మండలిలో కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉద్యమ లక్ష్యాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆ పార్టీ సభ్యుడు టి జీవన్‌రెడ్డి చెప్పారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఆయన శనివారం ప్రవేశపెట్టారు. దాన్ని స్వతంత్ర సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి బలపరిచారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించాలని చెప్పారు. కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సాంకేతిక, నిర్మాణ లోపానికి కారకులైన దోషులను శిక్షించాలని కోరారు. రూ.నాలుగు వేల కోట్లతో తాగునీరు అందించాల్సి ఉండగా, రూ.40 వేల కోట్లతో మిషన్ భగీరథ చేపట్టారని అన్నారు. కమీషన్ల కోసమే ఆ పథకాన్ని అమలు చేశారని ఆరోపించారు. ఐటీఐఆర్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తే బీఆర్ఎస్ ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. బిశ్వాల్ కమిటీ సిఫారసుల ప్రకారం రాష్ట్రంలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటి భర్తీకి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. టీఎస్‌పీఎస్సీ పనితీరు, ప్రశ్నాపత్రాల లీకేజీ, గ్రూప్-1 రద్దు కావడం వంటి పరిణామాలతో ప్రభుత్వ ప్రతిష్ట దిగజారిందని అన్నారు. చైర్మెన్, సభ్యులను తొలగించి నియామకాలు చేపడితే బాగుండేదని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు జరిగితే, ఉద్యోగాల కోసం ప్రత్యేక రాష్ట్రంలోనూ అవి కొనసాగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు వేల సర్కారు బడులు మూతపడ్డాయనీ, వాటిని తెరిపించాలని కోరారు. పర్యవేక్షణకు ఎంఈవో, డిప్యూటీఈవో, డీఈవోలు లేరనీ, అంతా ఇన్‌చార్జీలు కొనసాగుతున్నారని వివరించారు. 20 వేల ఉపాధ్యాయ ఖాళీలుంటే ఐదు వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఓ జోన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుత జోనల్ విధానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాలుగు జోన్ల పరిధిలో ఉందన్నారు. 317 జీవోను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సమీక్షించాలని కోరారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు కాకుండా నాలుగు నుంచి పదో తరగతి వరకు ప్రాతిపదికన స్థానికతను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గురుకులాలకు శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ప్రయోజనం కలిగిస్తున్నా, ఆటో కార్మికులను ఆదుకోవాలనీ, ఏటా రూ.12 వేలు చెల్లించాలని కోరారు. మద్యం నియంత్రణ శాఖకు బదులుగా మద్యం ప్రోత్సాహక శాఖగా మారిపోయిందన్నారు. ఆబ్కారీ శాఖకు గతంలో రూ.ఎనిమిది వేలున్న ఆదాయం ఇప్పుడు రూ.40 వేల కోట్లకు చేరిందని వివరించారు. బెల్టుషాపులను అరికట్టాలని కోరారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభించాలని సూచించారు. రైస్‌మిల్లర్ల దోపిడీని అరికట్టాలని చెప్పారు. రూ.లక్షలోపు రుణాలు మాఫీ కానివారుంటే అవి పూర్తి చేయాలని అన్నారు. ధరణిలో లోపాలను సరిదిద్దాలని కోరారు. తొలిఏడాది రెండు లక్షలు, ఆ తర్వాత నాలుగేండ్లలో ఏడాదికి లక్ష చొప్పున నాలుగు లక్షల ఉద్యోగాలు కలిపి ఐదేండ్లలో ఆరు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తుందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తేవాలని కోరారు. ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలివ్వాలనీ, పెండింగ్ బిల్లులను చెల్లించాలనీ, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని చెప్పారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించాలని సూచించారు. కులగణన చేపట్టాలని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందుకే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఆమోదిస్తున్నానని చెప్పారు.

ప్రజాతీర్పును అవమానించేలా గవర్నర్ ప్రసంగం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ప్రజాతీర్పును అవమానించేలా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం శాసనమండలి ఆవరణలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలోని కొన్ని పదాలను తొలగించాలని సవరణలను ప్రతిపాదించానని చెప్పారు. మొదటిరోజు కావడంతో ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సవరణలను ఉపసంహరించుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి మండలిలో మెజార్టీ ఉన్న నేపథ్యంలో తమ సవరణలు ఆమోదం పొందే అవకాశమున్నా ప్రభుత్వానికి సహకరించాలన్న ఆలోచనతో ఉపసంహరించుకున్నట్టు చెప్పారు. ఇదే స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని సూచించారు. గడిచిపోయిన కాలం గురించి కాకుండా భవిష్యత్తులోనూ చేపట్టబోయే పనులు, తెలంగాణ ప్రగతి గురించి రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని కోరారు. ప్రజలకు నష్టం చేసే నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా పోరాడతామని హెచ్చరించారు. గవర్నర్ ప్రసంగాన్ని చూసి చాలా మంది బాధపడ్డారని అన్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలను నిరంకుశ, నియంతృత్వ ప్రభుత్వాలుగా ప్రసంగంలో దూషించే ప్రయత్నం జరిగిందన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు.

నిర్బంధాలకు కేరాఫ్ కాంగ్రెస్ : దేశపతి శ్రీనివాస్

తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటేనే కాంగ్రెస్ నిర్బంధాలు, అణచివేత గుర్తుకొస్తుందని బీఆర్ఎస్ సభ్యుడు దేశపతి శ్రీనివాస్ అన్నారు. శాసనమండలిలో శనివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై పలువురు సభ్యులు మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ బిడ్డలను అవహేళన చేసినట్టుగా ఉందని ఆపార్టీ సభ్యుడు తాత మధు చెప్పారు. బీఆర్ఎస్‌కే చెందిన మరో సభ్యుడు శంభీపూర్ రాజు మాట్లాడుతూ ఏడు రోజుల్లో ఏడు మోసాలు చేసిన తీరు హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా కాంగ్రెస్ పాలన ఉందన్నారు. గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు, అవాస్తవాలను మాట్లాడించారని బీఆర్ఎస్ సభ్యుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు చెప్పారు. గోరటి వెంకన్న మాట్లాడుతూ సోనియాగాంధీ, కేసీఆర్ విశిష్ట వ్యక్తులని అన్నారు. బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించకుండా, మౌలిక వసతులు కల్పించకుండా పేదలకు నాణ్యమైన విద్య అందకుండా చేసిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని స్వతంత్ర సభ్యుడు కూర రఘోత్తంరెడ్డి అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

- బడుల్లో సర్వీసు పర్సన్లను నియమించండి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీలో కలిసి మూడు వినతిపత్రాలను సమర్పించారు. ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కొనసాగించేందుకు ఆదేశాలివ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీసు పర్సన్లను నియమించేందుకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పురుగుల్లేని బియ్యాన్ని సరఫరా చేయాలని తెలిపారు. తూకంలో తేడాల్లేకుండా చూడాలని కోరారు. మధ్యాహ్న భోజనం వండి, వడ్డించే కార్మికులకు పారితోషికం, బిల్లులు ప్రతినెలా సక్రమంగా చెల్లించాలని పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని పాఠశాలల్లో సెంట్రలైజ్డ్ కిచెన్ పద్ధతి, గుడ్లు సరఫరాపై దర్యాప్తు జరిపించి విద్యార్థులందరూ తినేందుకు అనుకూలమైన పద్ధతిని పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మద్దతు ధరల చట్టం తేవాలి

- ఎఐకేఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు టీ.సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అరకొర మద్దతు ధరలు ప్రకటించినా అవి సక్రమంగా అమలు కావడం లేదనీ, అందువల్ల మద్దతు ధరల చట్టం తేవాలని ఎఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించినట్టు ఆ సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు టి.సాగర్ తెలిపారు. జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది ఎఐకేఎస్ అఖిల భారత మహాసభ కేరళలోని త్రిసూర్‌లో జరిగిందనీ, అప్పటి నుంచి ఇప్పటి వరకూ చేపట్టిన ఉద్యమాలను సమీక్షించామని తెలిపారు. రైతుల సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశామని వివరించారు. మోడీ ప్రభుత్వంలో లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారనీ, రుణమాఫీ చేయాలనీ, కేరళ తరహాలో రుణ విముక్తి చట్టం తేవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లులో భాగంగా ఏపీలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడుతున్నారనీ, విద్యుత్ సవరణ బిల్లు ప్రజలందరికీ నష్టమేనని తెలిపారు. ఈ సవరణలపై రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. తుఫానులు, అడవి జంతువులు, కరువుల వల్ల పంటలు నష్టపోతున్నాయనీ, పీఎం ఫసల్ బీమా యోజన కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చేలా, రైతులకు నష్టం చేకూర్చేలా ఉందని తెలిపారు. రైతులకు ఉపయోగకరమైన పంటల బీమా చట్టాన్ని తేవాలన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇవ్వాల్సిన భూములు ఇవ్వకుండా అటవీ సంరక్షణ చట్టానికి తూట్లు పొడిచేలా కేంద్రం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన దానిపై పోరాటాలు చేసేలా అన్ని సంఘాలతో కలిసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఎగుమతులు, దిగుమతుల విషయంలో రైతాంగానికి ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. కేంద్రం తన వైఖరి మార్చుకోకపోతే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేలా రాజకీయ నిర్ణయం తీసుకునేలా రైతులను సన్నద్ధం చేయనున్నట్టు తెలిపారు, సెమినార్లు, సదస్సులు నిర్వహించనున్నామన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ సమావేశంలో 29 రాష్ట్రాల కౌన్సిల్ కమిటీ సభ్యులు మాట్లాడారనీ, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులకు నష్టం ఎలా చేస్తున్నాయో చర్చించారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ, దానిపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కరువు మండలాలను తక్కువగా ప్రకటించారనీ, వాటిల్లోనూ కరువు సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని పంటలకూ ఎకరాకు రూ.6800 నష్టపరిహారం ఇవ్వాలనడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై ఈ నెల 21న రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాలుగా సచివాలయాలు, మండల స్థాయిల్లో ఆందోళనలు చేపట్టనున్నట్టు తెలిపారు. సమావేశంలో రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ పాల్గన్నారు.

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/227/2017 14-11-2023

Canara Bank (e-Syndicate Bank
Versus
M/s. Baba Auto Care

To

(CD 1) **M/s. Baba Auto Care**, Rep. by its Prop. **Shri NVS Ciri, S/o. Radhakrishna**, Workshop at 10/66-67, Sowbhagyanagar Colony, Opp. IDPL Colony, Balanagar, Hyderabad-500037. **Also at:** R/o. 3-4-615, Flat No.204, Mega City Residence, Narayanaguda, Hyderabad-500027.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the **Presiding Officer, Debts Recovery Tribunal Hyderabad (DRT 2)** in **OA/52/2017**an amount of **Rs.95,66,852.93 (Rupees Ninety Five Lakhs Sixty Six Thousands Eight Hundred Fifty Two and Paise Ninety Three Only)** along with pendentellite and future interest @ 14.25% Simple Interest Yearly w.e.f. **09.03.2017** till realization and costs of **Rs.0 (Only)** has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within **15 days** of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **02/01/2024 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 14/11/2023

Sd/- Recovery Officer
Debts Recovery Tribunal Hyderabad (DRT 2)

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి లిక్విడేషన్‌లో
(లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ గుర్తింపు నెంబరు ఎఎఎఫ్-5769) (తేది.06 సెప్టెంబర్, 2023నాటి గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్, బెంచ్ చే ఆమోదించిన ఉత్తర్వుల ఆధారంగా)

లిక్విడేటర్ వారి చిరునామా: ఇ.నెం. 1-5-87/ఎ1, అభిలా అపార్ట్‌మెంట్స్, వివేకానందనగర్, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్-500007

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని ప్రొవిజన్స్ క్రింద గోయింగ్ కన్సర్న్ (క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి ఇన్ లిక్విడేషన్)గా కార్పొరేట్ డేటార్ అమ్మకం సాధారణ ప్రజానీకానికి క్రింది సంతకందారుచే ప్రకటన ఇవ్వడమైనది, దీని రిజిష్టర్డు ఆఫీసు: ఇ.నెం. 1-18/1, ప్రభాత్‌నగర్ కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500060 (ఎంసిఎ వెబ్‌సైట్ చూపినట్లుగా) కలదు.

కార్పొరేట్ డేటార్ "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు నో రికోర్స్ ప్రతిపాదికన" విక్రయించబడును మరియు సదరు డిస్పోజిషన్ అనునది ఏ రకమైన వారెంటీలు మరియు ఇండెమ్నిటీలు లేకుండా ఉంటుంది. ఆస్తుల దరఖాస్తుదారులు kpcsllpliquidation@gmail.com వద్ద ఇమెయిల్ పంపించుటచే వివరణాత్మక ప్రాసెస్ మెమోరాండంను చూడవచ్చును. ఆసక్తిగల బిడ్డరుదారులు దిగువ ఆప్షన్ క్రింద వారి బిడ్‌ను సమర్పించాల్సిందిగా కోరుతున్నారు.

ఆప్షన్	వేలం క్రింద కార్పొరేట్ డేటార్	రిజర్వు ధర	ఈఎండి	బిడ్ పెంపుదల విలువ
A.	కార్పొరేట్ డేటార్ గోయింగ్ కన్సర్న్	2,44,41,750	24,44,175	రూ. 1 లక్ష (భారతీయ రూపాయలు ఒకలక్ష మాత్రమే)
B.	సెక్యూరిటీస్ & ఫైనాన్షియల్ అసెట్స్	2,44,41,750	24,44,175	

దయచేసి కార్పొరేట్ డేటా యొక్క వివరణాత్మక ఆస్తులకు వివరణాత్మక ఇ-వేలం ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్‌ను రిఫర్ చేయండి.

వేలం నియమనిబంధనలు :

వేలం తేది మరియు సమయం	11 జనవరి, 2024 ఉ.10.00గం.ల నుండి మ.1.30గం.ల మధ్య 5 నిమిషాల పరిమిత పొడిగింపులు అనగా వేలం ముగింపు ముందు చివరి 5 నిమిషాలలో బిడ్ చేయబడితే 5 నిమిషాల చొప్పున ఇ-వేలం సమయం పొడిగించబడును. వేలం సమయాల బ్రేక్-అప్: ఆప్షన్-ఎ క్రింద ఇ-వేలం: ఉ.10.00గం.ల నుండి ఉ.11.30గం.లు ఆప్షన్-ఏ క్రింద ఇ-వేలం: మ.12.00గం.ల నుండి మ.1.30గం.లు (గోయింగ్ కన్సర్న్‌గా అమ్మకం కోసం ఆప్షన్ ఏ క్రింద బిడ్ అందనియెడల మాత్రమే ఆప్షన్ బి యాక్టివేట్ చేయబడును) ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌చే కల్పించిన ఇ-వేలం కొరకు లింక్ https://bankeauctions.com ను చూడండి.
ధరావత్తు చెల్లింపుకు బ్యాంకు వివరాలు	"క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి ఇన్ లిక్విడేషన్" యొక్క ఖాతాలో డిడి/ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్‌ను ద్వారా చెల్లించాలి. ఖాతా నెం. 42395337963,ఎస్‌బిఐ, రామంతాపూర్, హైదరాబాద్ (ఐఎఫ్ఎస్‌సి: ఎస్‌బిఐఎన్0010100)
తనిఖీచేయు వివరాలు	కనీసం 48 గం.ల ముందస్తు సమాచారం లోబడి 01 జనవరి, 2024 వరకు ఉ.10.0గం.ల నుండి సా.5.00గం.ల మధ్య లిక్విడేటర్ వారి ఆఫీసు దర్శించవచ్చును. సంప్రదించు వ్యక్తి: నాగరాజ దార్ పి, మొబైల్ నెం.9440023155
ఈఎండి మరియు పత్రాలు సమర్పించుటకు చివరి తేది	31 డిసెంబర్, 2023
ఆస్తులు, ఇ-వేలం టెండరు పత్రాలు కలిగిన ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వివరాలు, ఇవేలం యొక్క నియమ నిబంధనలు, అర్హత నియమావళి & ఇతర వివరాలు	ఇ-వేలం కొరకు లింక్ https://bankeauctions.com వద్ద లభించు పూర్తి ఇ-వేలం ప్రాసెస్ మెమోరండంను రిఫర్ చేయండి లేదా kpcsllpliquidation@gmail.com వద్ద లిక్విడేటర్‌కు ఇమెయిల్ చేయండి.

గమనిక: పొడగింపు దరఖాస్తు లేదా లిక్విడేషన్ టెన్యూర్‌ను అడ్జుడికేటింగ్ అథారిటీకి సమర్పించాలి. ప్రచురించిన వేలం నోటీసు అనునది లిక్విడేషన్ కాలపరిమితి యొక్క పొడగింపు మంజూరుకు గౌరవ ఎన్‌సిఎల్టీ ఆమోదానికి లోబడి ఉంటుంది.

తేది: 15 డిసెంబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్

క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి యొక్క లిక్విడేటర్
Reg No: IBBI/IPA-001/IP-P-02184/2020-2021/13363

పథకాలపై అవగాహన కల్పించడానికే
వీక్షిత్ సంకల్ప యాత్ర

గవర్నర్ తమిళిసై

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సంకల్ప యాత్ర ప్రారంభం



నవతెలంగాణ-శామీర్‌పేట

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామాల్లో అవగాహన కల్పించడమే వీక్షిత్ సంకల్ప యాత్ర ఉద్దేశమని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేటలో భారత్ సంకల్ప యాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎంతో దూర దృష్టితో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రధాని మోడీ తీసుకొచ్చిన ఎన్నో కార్యక్రమాలను దేశ ప్రజలందరికీ తెలిసే విధంగా రథయాత్రను ప్రారంభించినట్టు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ వద్దకు వచ్చి మోడీ చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా తెలిసే విధంగా రథయాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ ఫైనాన్షియల్ అడ్వైజర్ శాంతమను, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జెడ్పీటీసీ అనిత లాలయ్య, ఎంపీపీ దాసరి యెల్లుబాయి, తహసీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్ గీతామహేందర్, ఉపసర్పంచ్ రవికిరణ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన ఆశా వర్కర్ల యూనియన్ నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి జయలక్ష్మి, ఆర్ నీలాదేవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయంలో వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. సమ్మె సందర్భంగా మంత్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా, ఆర్థికంగా అనేక సహాయ సహకారాలు అందించారని తెలిపారు. అందుకు మంత్రికి, కాంగ్రెస్ నాయకత్వానికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు. ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇచ్చారనీ, వాటిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె సునీత, జి.కవిత, గంగమణి, కార్యదర్శి ఎం కొండలక్ష్మి, నాయకులు మీన, టి యాదమ్మ, ఎం అనిత, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జీహెచ్ఎంసీ పరిధిలో 200 ప్రాంతాల్లో 500 మందికి బహుమతులు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కార్యాలయంలో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సెలబ్రేషన్ కమిటీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న మొట్ట మొదటి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల సంపదను వారికి పంచడంలో భాగంగా పేద కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా గిఫ్ట్ ప్యాక్ ల పంపిణీ, విందును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈనెల 22న ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 200 ప్రాంతాల్లో 500 మంది చొప్పున, మిగతా 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెయ్యి మంది చొప్పున గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేయడంతో పాటు విందు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహణ కార్యాచరణ గురించి మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్, డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా వివరించారు. పేద క్రైస్తవులకు పంపిణీ చేసే గిఫ్ట్ ప్యాక్ దుస్తుల నాణ్యతను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు.సమావేశంలో ఎంసీహెచ్‌ఆర్ డీఅడిషనల్ డైరెక్టర్ బి.ఎం ఎక్కా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎమ్ డీ కాంతి వెస్లీ, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఏదైతే,

క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత /సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్న తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఆదిత్య దీకొండ/ నివేదిత కొండూరు/ LBHYD00005127636	నెక్నంపూర్ గ్రామం& జీ.పి, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల సర్వే నెం.లు 71, 72, 73& 74 లోని 5443.7చ.గ.లు లేదా 4503.93చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ఖాళీ స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం:40-0" వెడల్పు రోడ్& సర్వే నెం.71, దక్షిణం: సర్వే నెం.74, తూర్పు: సర్వే నెం.71, పడమర: 40-0" వెడల్పు వెడల్పు. మాదిరేపుల గ్రామం, రాజేంద్రనగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా యొక్క సర్వే నెం.లు 418, 425 & 470 ఫార్మింగ్‌పార్ట్, అమిగో యూనైట్ అవెన్యూస్‌గా పేరుగల నివాసిత కాంప్లెక్స్‌లో దాదాపు 210చ.అ.ల విస్తీర్ణపు బేస్‌మెంట్‌లో డబుల్ కార్ కొరకు కేటాయించిన పార్కింగ్ స్పేస్ మరియు 40చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా సూపర్ బిల్టప్ (అనగా 1255చ.అ.ల నిర్మితమైన ఏరియా & 418చ.అ.ల ఉమ్మడి ఏరియా) యొక్క 1673చ.అ.ల విస్తీర్ణపు బ్లాక్ నెం.'సి'లోని 14వ అంతస్తులోని ఫ్లాట్ నెం.సి-1601 ఫార్మింగ్ పార్ట్ మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: 6' 6 వెడల్పు రోడ్, తూర్పు: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా: 14.12.2023	15.11.2022 Rs. 57,29,988.00/-	హైదరాబాద్
2.	హన్మంత్ల సమ్మెళ్లమేట/ రేణుక సమ్మెళ్లమేట/ మస్తానయ్య డి/ LBHYD0001121312	ఆస్తి యొక్క షెడ్యూలు: న్యూ వివేకానంద నగర్, కుత్బుల్లాపూర్ గ్రామం, మండలం & మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఉప-జిల్లా మేడ్చల్, జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, ఆం.ప్ర వద్దగల బ్లాక్ నెం.8 క్రింద కవరుచేయబడిన సర్వే నెం.లు 57, 75 & 76లోని ప్లాట్ నెం.54, 'తిరుమల రెసిడెన్సీ'గా బిల్డింగ్‌లో 267చ.గ.ల పూర్తి స్థలానికిగాను 16.72 చ.మీ.లకు సమానమైన 20చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 520చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.ఎఫ్-103 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: 6' కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం.ఎఫ్-104, పడమర: ఓపెన్ టు స్కై. ఈ డీడ్ యొక్క పర్చు ద్వారా నిర్మాణంతోసహా 20చ.గ.ల విడదీయలేని భాగం మరియు 267చ.గ.ల పూర్తి స్థలానికిముగా ఎక్స్‌టర్నల్ యొక్క ఏదేని హక్కు లేదా ఏదేని సైడ్ లేకుండా పై పేర్కొన్నట్లుగా సంక్రమించిన ఫ్లాట్ హక్కులు/ లాంఛనప్రాయ స్వాధీనతా: 15.12.2023	12.07.2023 Rs. 2,00,633.00/-	హైదరాబాద్
3.	దామోదర్ పెనుగొండ/ సరేందర్ పెనుగొండ/ LBHYD00004951058	జమిస్తాన్‌పూర్, హైదరాబాద్ వద్దగల ప్లాట్ నెం.127, న్యూ నెం.156 పై మున్సిపల్ నెం.1-7-572/4 కలిగిన ఆవరణ లో 826చ.గ.లకుగాను 25చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతోసహా ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తోకలిపి 851చ.అ.ల విస్తీర్ణపు "చంద్రా రెసిడెన్సీ" యొక్క 4వ అంతస్తులోని వీడిగా మున్సిపల్ నెం.1-7-572/4/402, (పిటిఐ నెం.1090138605) కలిగిన ఫ్లాట్ నెం.402 మొత్తం భాగం మరియు సరిహద్దులు దిగువ విధంగా కలవు: ఫ్లాట్ నెం.402 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, తూర్పు: 5'-0' వెడల్పు కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. రూఫ్ నేచర్: పిల్లర్స్ నిర్మితమైన ఏరియాతో ఆర్‌సిసి: 851చ.అ.లు × రూ.1800/- చ.అ.లకు, సైట్ యొక్క పూర్తి విస్తీర్ణం: 826చ.గ.లకుగాను 25చ.అ.ల యుడిఎస్, ఫ్లాట్ యొక్క పార్టీల స్వంత అంచనా మార్కెట్ విలువ: రూ.15,31,000/-, అమ్మకం కన్సిడరేషన్: రూ.22,50,000/-/ లాంఛనప్రాయ స్వాధీనతా: 12.12.2023	16.06.2023 Rs. 20,28,660.00/-	హైదరాబాద్


ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: డిసెంబర్ 16, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఆత్మానుభవం అయితేనేగాని..!

ఆరెస్బీ



కొందరికి సీటొచ్చేదాకా ఒకెత్తు.. తీరా సీటొచ్చిన తర్వాత గెలవడం మరొకెత్తు! గెలిచిన తర్వాత తాను పోటీ చేసిన పార్టీ అధికారంలోకి రావడం రాకపోవడం మరో కీలకాంశం. లేకుంటే ఇంత ఖర్చు పెట్టి గెలిచింది వేస్ట్ అవుతుంది కదా అని వారి ఆందోళన! మరికొన్ని కోట్లు తనవి కాదనుకుంటే మంత్రి పదవి దక్కి, మరిన్ని కోట్లకు మార్గం 'ఖుల్‌జా సెసేమ్' అనకుండానే తెరుచుకుంటుందని దశాబ్ద కాలం పాటు అనుభవించిన వారికి ఒక అడియాశ! ఇన్‌ఫ్లేషన్ వల్ల రేట్లు పెరిగే మణులు మాణిక్యాలపై వారికి పెద్దగా ఆశల్లేవు. డబ్బు ఇబ్బడిముబ్బడిగా పెరిగే ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు కావాలని, ఉన్నవి ఇంకా పెరగాలని వారి ఆశ! అన్ని దానాల్లోకి విద్యా 'దానం' గొప్పదన్నారు కాబట్టి చదువు'కొన'డానికి మార్గం సుగుమం చేసే ఈ ప్రక్రియ వల్ల 'ఇహ, పర' సుఖాలు దక్కే మార్గం ఉంటుందని పేరాశ ఉండే వారికి కొదవేమీ లేదు.

ఎందుకంటే, కొన్ని 'ఆత్మ'లకు అనుభవాలెక్కువ. అందుకు కారణం వారు తెలంగాణ పేరుచెప్పి అనుభవించిన సౌఖ్యాలు అంత తొందరగా మరిచిపోయేవి కావు. ముందు కాన్వాయ్‌లు, ఎర్ర బుగ్గ కార్లు విలాసవంతమైన నివాస సౌధాలు ఇన్నేళ్లు అనుభవించి ఒక్కసారే లేకుండా పోయిన తర్వాత ఆ బాధ ఎలా ఉంటుందో అనుభవించిన వారికే తెలుస్తుంది. గిరీశం "ఆత్మానందమైతేనే తత్వం బోధపడుతుంద"న్నదందుకేగా. బాకీ వసూలు చేసుకోడానికొచ్చిన బంట్రోతు ముందు చెవిటి వానిగా నటించి, ఆ తర్వాత జంధ్యప్పోస పట్టుకుని ప్రమాణం చేసి అతడ్ని నమ్మించాకే ఆలోచించి 'మన వాళ్లు' "ఓల్డ్ కష్టమ్స్ అన్నిటికీ ఏదో ఒక ప్రయోజనం ఏర్పరిచార"నే తత్వం బోధపడింది. కాబట్టి ఇవన్నీ ఎవరికి వారు అనుభవంలోకి తెచ్చుకోవాల్సిన అంశాలు. బీఆర్ఎస్‌లో అయితే అధినాయకుడ్నీ, మహా అయితే త్రిమూర్తులను, స్త్రీ ద్వేష దోషం అంటకూడదనుకుంటే చతుర్ముఖ పారాయణం (పేకాట కాదు) చేయడం, కాంగ్రెస్ అయితే అష్టాదశ దేవతామూర్తులను కీర్తించడం షరామామూలే! ఒక్క బీజేపీనే దీనికి మినహాయింపు. వాజ్‌పేయిలు, అద్వానీలు, ఇంకా వెనక్కెళ్లి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ లాంటి వారి బొమ్మలేసుకోవాల్సిన అవసరం అస్సలు లేదు. డీఆర్‌డీఓ సర్క్యులర్‌ను, యూజీసీ సర్క్యులర్‌ను అమలు చేస్తే చాలు. ఆ ఒకే ఒక్కడి బొమ్మ పోస్టర్‌పైనైన, మనసులోనైనా ముద్రించుకుంటే సదరు వ్యక్తి జన్మ చరితార్థమైనట్టే!

కొన్నింటిని బండలనుకుని విసిరివేయద్దు. విరగకొట్టొద్దు. ఆ బండల్లో ఆత్మలుంటాయి. అంతరాత్మలూ ఉంటాయి. ఒక జిల్లాలో అన్ని సీట్లూ గెలిపించుకున్న ఒక ఎక్స్ గులాబీ మంత్రి మీడియాతో చతురోక్తులాడుతూ 'పురజనుల' కోరిక మేరకు తాను మళ్లీ 'మంత్రావతారం' ఎత్తచ్చని ఆశ వెలిబుచ్చాడు. పైగా భగవాదేశం కూడా ఆ విధంగానే ఉందని కూడా చెప్పుకొచ్చాడు. దీనికి రెండర్థాలున్నాయని మీడియాలో చర్చ నడిచింది. ఒకటి, రాజాసింగ్ శాపం! నాల్రోజుల్లో ఆ ప్రభుత్వం కూలిపోతే బీజేపీ, మరికొందరు 'జిలానీ'లు సాయం చేస్తే మళ్లీ బీఆర్ఎస్ కత్తికే భాష్యం కట్టించేసేస్తే 'నువ్వా, నేనా?' అనే గొడవ లేకుండా భరతుడు పాదుకలతో రాజ్యం చేసినట్టు చేయవచ్చు. అపుడు తనకు మంత్రి పదవి దొరకవచ్చు అనే ఆశ కావచ్చు. రెండవది మనందరికీ తెల్సిన మరో పద్ధతిలోనూ ఈయన ప్రమాణ స్వీకారం జరుగచ్చు.



'ఆస్మాసిస్' అనేది ఒక సైన్స్ ప్రక్రియ. మొక్కల వేళ్లలోకి నీరు ఎలా ప్రవేశిస్తుందో జరిగిన పరిశోధనలో తేలిన అంశమేమంటే చిక్కటి ద్రావకంలోకి పల్చటి ద్రావకం ప్రవహిస్తుందని నిరూపితమయిన ప్రయోగం. దాన్ని రాజకీయాలకు వర్తింపజేస్తే అధికారం 'చిక్కటి' ద్రావకం. ఇతర పార్టీల్లో నుండి దీన్లోకి ప్రవహించేలా చేయడం సులభం. గతంలో జరిగిందిదే. కరుడుగట్టిన మతవాదియైన ఓ బీజేపీ ఎమ్మెల్యేకు, ఆయన పార్టీకి సైన్స్ తెలియకపోవడం వల్ల 'రివర్స్ ఆస్మాసిస్' గురించి కలలు కంటున్నారు. ఈశాన్య భారతమంత బలహీనంగా తెలంగాణ లేదని, ఉండదనే విషయం ఆయనకెవరైనా సమ్జాయించిజెప్పాలి. కింద నుండి చీల్చడం సాధ్యమయ్యే పనికాదని మిగిలిన ఈ ఒక్క 'ఆర్'కి తెల్సెదెలా?



ప్రభుత్వం మారినా.. ఆగని అక్రమం

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో జోరుగా ఇసుక రవాణా
- ఇసుక అక్రమ రవాణాలో అధికారుల పాత్ర ఎంత..?

ప్రతి నెలా జిల్లా నుంచి రూ.180కోట్ల ఇసుక తరలింపు

నవతెలంగాణ - సిరిసిల్ల

రాష్ట్రంలో రాజధానికి ఇసుక కావాలంటే ప్రధానంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి వెళ్లాల్సిందే. ప్రతిరోజూ వందల కొద్ది లారీల్లో వే బిల్లు పేరు చెప్పి గత ప్రభుత్వంలో ఇసుక రవాణా అక్రమంగా నిరాటంకంగా సాగేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇసుక అక్రమ రవాణా ఆగిపోతుందని చర్చ జరిగింది. కానీ ఏమాత్రం ఆగలేదు.

అంటే ఏ ప్రభుత్వం ఉన్నా అక్రమార్కులు ప్రభుత్వాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అక్రమ వ్యాపారం జరుపుతారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ వ్యాపారానికి ఎలా సహకరించారో ఈ ప్రభుత్వంలోనూ అధికారులు అలాగే సహకరిస్తున్నారన్న ఆరోపణలొస్తున్నాయి.

ఇసుక రవాణాలో ప్రజాప్రతినిధి తండ్రి..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ ప్రజా ప్రతినిధి తండ్రి ఇసుక అక్రమార్కుడిగా వెలుగుతున్నారు. ఆయన ప్రతిరోజూ పదుల సంఖ్యలో లారీల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని తెలిసింది. ఆయనతోపాటు కరీంనగర్ ప్రాంతానికి చెందిన ఓ పోలీస్ అధికారి భాగస్వామ్యం కూడా ఇసుక అక్రమ రవాణాలో ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆయన అనేక అక్రమాలు చేసినా గత ప్రభుత్వం ఉత్తమ పోలీస్ అధికారిగా గుర్తించడం గమనార్హం. ప్రస్తుతం ఆయన వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. ఇక ప్రజాప్రతినిధి తండ్రి జిల్లాలో చెప్పిందే వేదం.. లేదంటే కుమారుడి నుంచి ఫోన్ వస్తుంది.

ఇదంతా ఎందుకన్నట్టు అధికారులు కూడా ఆయనకు అనుకూలంగా పని చేస్తున్నట్టు సమాచారం. సరే ఇదంతా గత ప్రభుత్వం లో జరి గింది. అనుకుంటే ఈ ప్రభుత్వంలో కూడా ఆయన అక్రమ రవాణాకు హద్దే లేకుండా పోయింది. దీనికి అధికారులు కూడా సహకరిస్తున్నట్టు తెలిసింది.

భూగర్భ జలాలపై ప్రభావం..

ఇసుకను ఇష్టారాజ్యంగా తరలించడంతో వాగుల్లో నీటి నిలువ సామర్థ్యం తగ్గుతోంది. భూగర్భ జలాలు అడుగంటి తాగు సాగు నీటి లభ్యతకు కష్టాలు తప్పడం లేదు. పలువురి రైతుల బోర్లు ఎండిపోగా ట్యాంకర్లతో నీటిని తరలించి పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో భూగర్భ జలాలు గతంలో కంటే చాలా లోతుకు వెళ్లడంతో నీటి లభ్యత తక్కువ అయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను నిరోధించి భూగర్భ జలాలను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక లారీ ఆపితే ఫోన్లు..

ఇసుక అక్రమ రవాణా ఎందుకు ఆపడం లేదని ఓ అధికారితో మాట్లాడగా ఆయన మనసులో మాట చెప్పారు. "ఇసుక లారీని ఆపితే.. వెంటనే నాయకుల నుంచి ఫోన్లు.. ఒకవేళ తప్పనిసరి కేసులు నమోదు చేస్తే బెదిరింపులు.. హెచ్చరికలు.." అంటూ ఆ అధికారి తన బాధను వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా నివారణకు శాఖల మధ్య కూడా సమన్వయం లేదనేది స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాలోని పలుచోట్ల మానేరు వాగు నుంచి నిత్యం నాణ్యమైన ఇసుకను సిద్దిపేటతోపాటు హైదరాబాద్, కామారెడ్డికి లారీల్లో అక్రమ రవాణా చేస్తున్నట్టు సమాచారం. ప్రతిరోజూ జిల్లాలో రూ.60లక్షల విలువగల ఇసుక రవాణా జరుగుతోంది. అంటే నెలకు రూ.180కోట్ల విలువ గల ఇసుక రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి తరలిపోతున్నా అధికారులు కిక్కురుమనడం లేదు.

సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలి

- పారదర్శకత, జవాబుదారీతనం అవసరం : రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో



సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలని, భూ సెటిల్‌మెంట్లకు పాల్పడితే చర్యలు తప్పవని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని సూచించారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలతోపాటు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో సీపీ ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. డ్రగ్స్ సరఫరా, వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామన్నారు. డ్రగ్స్ నివారణకు కావాల్సిన అన్ని చర్యలూ తీసుకుంటామని, యువత మత్తు పదార్థాల భారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డ్రగ్స్ సరఫరా, వినియోగం మీద నిఘా పెంచాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలో ప్రజలు ధైర్యంగా ఉండేవిధంగా పోలీసుల పనితీరుండాలన్నారు. క్షేత్రస్థాయిలో నేరాలను అరికట్టాలన్నారు. నిందితులను పట్టుకోవడంలో, నేరపరిశోధనలో సాంకేతిక ఆధారాలతోపాటు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు, కరుడుగట్టిన నేరస్తులతోపాటు పాత నేరస్తుల కదలికల మీద ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. తిరిగి నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోజువారీ పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలపాటు స్టేషన్ పరిధిలో ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ, వారితో మమేకం కావాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సమర్థవంతంగా పని చేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, సైబర్ క్రైమ్ డీసీపీ అనురాధ, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, మల్కాజ్‌గిరి డీసీపీ గిరిజానకి, రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీబాల, డీసీపీ (అడ్మిన్) ఇందిర, అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస రెడ్డితోపాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టుకు క్రాప్ హాలిడే ప్రకటన

- వేల ఎకరాలు బీడు పడే ప్రమాదం
- జూన్‌లో వర్షాలు వచ్చే వరకు ఇదే పరిస్థితి!

నవతెలంగాణ-వైరా

నాగార్జున సాగర్ ఆయకట్టుకు క్రాఫ్ హాలిడే ప్రకటించటంతో సాగర్ రెండో జోన్‌లోని కొణిజర్ల, వైరా మండలాల్లో వేలాది ఎకరాలు బీడుగా మారనున్నాయి. జూన్ నెలలో ఆశాజనకమైన వర్షాలు కురిసే వరకు అదే పరిస్థితి ఉండనుంది. వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో 20 వేల ఎకరాల వరికి ఈ ఏడాది రైతు సంఘాల పోరాటాలు, ఆందోళనల ఫలితంగా, అదీ ఎన్నికల నెలలో నీటి సమస్య రావటం, అధికార పార్టీపై ఒత్తిడి పెరగటంతో పంటల రక్షణకు నీరు విడుదల చేశారు. వైరా ప్రాజెక్ట్‌పై మిషన్ భగీరథ ప్రాజెక్ట్ నిర్మించి తాగు నీటి ప్రాజెక్ట్‌గా మార్చారు. 20 వేల ఎకరాల వరి, సుమారు మరో 10 వేల ఎకరాల మెట్ట భూముల్లో ఆరుతడి పంటలకు నీరు అందిస్తున్న ప్రాజెక్ట్ నేడు పూర్తిగా జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల చేతుల్లోకి వెళ్లింది. మిషన్ భగీరథ ఉన్నందున 14 అడుగుల నీటి మట్టంపై భాగంలో ఉన్న నీటినే సాగుకు విడుదల చేయాలని జీఓ చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్ పరిధిలో రెండో పంటగా వరి, మొక్క జొన్న సాగు చేయొద్దని పరోక్షంగా హెచ్చరించారు.

వైరా మండలంలోనే అష్టగుర్తి, గొల్లెన పాడు, వల్లాపురం, గొల్లపూడి, రెబ్బవరం, తాటిపూడి, సోమవరము గ్రామాలలో కొంత భాగం సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు చేస్తున్నారు. ఈ గ్రామాలలో సుమారు 2,200 ఎకరాలు సాగు చేసేవారు. ఈ సంవత్సరం సాగర్ నుంచి నీరు విడుదల కానందున ప్రత్యామ్నాయ నీటి వనరుతో పంటలు పండించారు. అందువల్ల వ్యయం బాగా పెరిగిపోయింది. ఖరీఫ్‌లో 1,100 ఎకరాలలో వరి, 975 ఎకరాలలో పత్తి సాగు చేశారు. యాసంగిలో సాగర్ నీరు వచ్చే అవకాశం ఉంటే పై గ్రామాలలో 1,450 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసేవారు. సాగర్ నీటి ఆధారంగా వ్యవసాయం చేస్తున్న కొణిజర్ల మండలంలో వేల ఎకరాలలో పంటలు సాగు చేసే అవకాశం లేదు. సాగర్ నుంచి నీరు వస్తే 16వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసేవారు. సాగర్‌లో నీరు లేనందున సొంత బోరు బావులు ఉన్న రైతులు 6 వేల ఎకరాలలోనే మొక్కజొన్న సాగు చేయనున్నట్లు తెలుస్తోంది. సాగర్ నీరుంటే వరి పంట కూడా 8 వేల ఎకరాల్లో సాగయ్యేది. ప్రత్యామ్నాయ నీటి వనరులున్న వారు ప్రస్తుత యాసంగిలో వెయ్యి ఎకరాలలో నాట్లు వేసేందుకు నార్లు సిద్దం చేసుకుంటున్నారు.

రిమ్స్ జూడాల ఆందోళన తాత్కాలిక విరమణ

- మూడ్రోజుల పాటు కొనసాగిన నిరసన
- సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ లిఖితపూర్వక హామీ కొనసాగుతున్న కమిటీల విచారణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ మెడికోలు మూడ్రోజులు చేపట్టిన ఆందోళనను విరమించారు. బుధవారం అర్ధరాత్రి రిమ్స్ కళాశాలలోకి డైరెక్టర్ ఫ్యాన్స్ అంటూ కొందరు చొరబడి దాడి చేయడంతో కలకలం రేపింది. మెడికోలు విధులను బహిష్కరించి రిమ్స్ ఎదుట ఆందోళన చేపట్టి డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలంటూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కలెక్టర్ అక్కడికి వచ్చి మెడికోలతో మాట్లాడి విచారణకు కమిటీ ఏర్పాటు చేయడంతో ఆందోళన విరమించారు. శుక్ర, శనివారం సైతం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. డైరెక్టర్ స్పందించి సమస్యల పరిష్కారానికి మెడికోలతో చర్చలు జరిపి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం తమ డిమాండ్లను ఎంత సమయంలో పరిష్కరిస్తారో లిఖితపూర్వకంగా రాసి డైరెక్టర్ మెడికోలకు అందజేశారు.

ఆందోళన విరమిస్తున్నాం : జూడాల అధ్యక్షుడు

జూడాలతో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ చర్చలు జరిపి డిమాండ్ల పరిష్కారానికి టైం బాండ్ రాసివ్వడంతో నిరసన విరమిస్తున్నట్టు జూడాల అసోసియేషన్ రిమ్స్ అధ్యక్షుడు అరుణ్ తెలిపారు. మూడ్రోజుల కిందట రిమ్స్ కళాశాల ఆవరణలోకి కొందరు వ్యక్తులు వచ్చి దాడి చేయడంతో నిరసన కొనసాగిందని చెప్పారు.

ఈ దాడిపై మూడు కమిటీలు విచారణ చేపడుతున్నాయన్నారు. తమకు న్యాయం కావాలని శనివారం నుంచి అత్యవసర సేవలు కూడా బహిష్కరిస్తామని ప్రకటించడంతో డైరెక్టర్ తమను సంప్రదించి గిరిజన ప్రాంత ప్రజలకు వైద్యసేవలో ఇబ్బందులు కలగొద్దని చెప్పినట్టు వివరించారు. తమ సమస్యలు చెప్పాలని డైరెక్టర్ సూచించడంతో 15 డిమండ్లను రాతపూర్వకంగా ఇచ్చినట్టు చెప్పారు. వాటిని త్వరతగతిన పరిష్కరించేలా టైం బాండ్‌ను డైరెక్టర్ ఇచ్చారని, దీంతో తమ నిరసనను తాత్కాలింగా విరమిస్తున్నట్టు తెలిపారు. నిర్ణీత సమయంలోపు తమ సమస్యలను పరిష్కరించకపోతే మళ్లీ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అలాగే విచారణ కమిటీలో తమకు విరుద్ధంగా రిపోర్టు వచ్చినా మళ్లీ ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. దాడిలో గాయపడిన వారికి పూర్తి రక్షణ రిమ్స్‌తోపాటు బయట కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ క్రాంతి కుమార్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రిమ్స్‌కు రానివ్వకూడదని హెచ్చరించారు.

మెడికోల డిమాండ్ల పరిష్కారానికి కృషి : డైరెక్టర్

మెడికోల డిమాండ్ల పరిష్కారానికి పూర్తి చర్యలు తీసుకుంటామని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. రక్షణ కల్పించాలని, సీసీ కెమెరాలు, అదనపు ఫ్లోర్ తదితర వాటి గురించి ప్రస్తావించారన్నారు. తన పరిధిలో ఉన్న వాటిని సోమవారం వరకు పూర్తి చేస్తామని హామీనిచ్చారు. ఉన్నత స్థాయిలో ఉన్న వాటిని అధికారులు, ప్రభుత్వం, డీఎంఈ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

బ్రెయిన్ ట్యూమర్‌కు అత్యాధునిక చికిత్స

- బాధితులు భయపడాల్సిన అవసరం లేదు
- ప్రారంభ దశలోనే వైద్య చికిత్స అవసరం
- యశోద ఆస్పత్రి న్యూరో సర్జన్ కేఎస్ కిరణ్



నవతెలంగాణ-మెదక్

బ్రెయిన్ ట్యూమర్‌కు చేసేది అత్యంత అరుదైన శస్త్ర చికిత్స అని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్జరీలను విజయవంతంగా పూర్తి చేస్తున్నామని యశోద ఆస్పత్రి న్యూరో సర్జన్ కేఎస్ కిరణ్ చెప్పారు. శనివారం మెదక్ పట్టణంలోని పల్స్ ఆస్పత్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ జీవన శైలిలో పలు కారణాల వల్ల బ్రెయిన్ ట్యూమర్ రావడం వస్తుందన్నారు. అది వస్తే కాళ్ళు, చేతులు పడిపోతాయనే అపోహ, భయంతో సర్జరీ చేయించుకోకుండా చాలా మంది చివరి దశలో ఆస్పత్రికి వస్తున్నారన్నారు. బ్రెయిన్ ట్యూమర్ సర్జరీకి అత్యాధునిక టెక్నాలజీ వచ్చిందని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. మెదక్ పట్టణానికి చెందిన జర్నలిస్టు కామాటి కృష్ణ ఇటీవల స్పృహ కోల్పోయిన స్థితిలో స్థానిక ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని, అక్కడి నుంచి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి వచ్చారని వివరించారు. పరీక్షలు చేసి బ్రెయిన్‌లో కణితి ఉన్నట్టు గుర్తించామన్నారు. మెదడు రక్తనాళాల్లో మంచి, చెడు అనే రెండు రకాల ట్యూమర్లు ఉంటాయన్నారు. అన్ని రకాల పరీక్షలు చేసి ట్యూమర్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అక్కడ మాత్రమే కట్ చేసి సర్జరీ చేసినట్టు తెలిపారు. మైక్రోస్కోప్‌లో చూసుకొని రక్తనాళాల నుంచి ట్యూమర్‌ను తీసేశామన్నారు. ప్రస్తుతం కృష్ణ కోలుకొని సాధారణ జీవనం గడుపుతున్నారని తెలిపారు. శస్త్రచికిత్స బృందం కణితిని సున్నితంగా తొలగించడానికి అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ నర్వ్ మానిటరింగ్, న్యూరోనావిగేషన్ టెక్నాలజీలను ఉపయోగిస్తున్నట్టు చెప్పారు. న్యూరో మానిటరింగ్ సిస్టమ్ ద్వారా అన్ని భాగాలను పరిశీలించి సర్జరీ చేస్తారన్నారు. కీమో, రేడియేషన్ వంటివి అన్ని అప్‌గ్రేడ్ అయ్యాయని, సమస్య చిన్నగా ఉన్నప్పుడే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

డెంగ్యూతో యువతి మృతి



నవతెలంగాణ-గరిడేపల్లి

డెంగ్యూ జ్వరంతో యువతి ప్రాణం కోల్పోయింది. ఈ ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో శనివారం జరిగింది. కీతవారిగూడెం గ్రామానికి చెందిన కడప వినీత(29) ప్రయివేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేది. కొద్దినెలల కింద తల్లీతండ్రి చనిపోవడంతో సోదరుల ఇంటి దగ్గరే ఉంటోంది. ఆమెకు డెంగ్యూ జ్వరం వచ్చి సరైన చికిత్స అందక పరిస్థితి విషమించి శనివారం మృతిచెందినట్టు స్థానికులు తెలిపారు.

శాసనమండలి నిరవధిక వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలి సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఉభయసభలనుద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం ప్రసంగించిన విషయం తెలిసిందే. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం సభలో చర్చ జరిగింది. కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. స్వతంత్ర సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆ తీర్మానాన్ని బలపరిచారు. పలువురు సభ్యులు ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్‌లో సీఐటీయూ విజయకేతనం

- ఈ విజయం కార్మికులకే అంకితం : చుక్క రాములు

నవతెలంగాణ- జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్‌లో శనివారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో అధ్యక్షులుగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ఘన విజయం సాధించారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. నాలుగు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించిన లేబర్ కమిషన్ అధికారులు ఐదు గంటలకు ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 410 ఓట్లకుగాను 403 ఓట్లు పోలయ్యాయి. సీఐటీయూకు 227 ఓట్లు, టీఆర్ఎస్‌కేవీకి 151 ఓట్లు పోలయ్యాయి. 76 ఓట్ల మెజారిటీతో సీఐటీయూ విజయకేతనం ఎగురవేసింది. మొదటిసారి పోటీ చేసిన బీఎంఎస్‌కు 25 ఓట్లు మాత్రమే వచ్చాయి. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు 76 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

భారీ విజయోత్సవ ర్యాలీ



మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్‌లో సీఐటీయూ ఘన విజయం సాధించిన అనంతరం పరిశ్రమ గేటు నుంచి టెక్నీషియన్స్ కాలనీ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతర పోరాడుతున్న సీఐటీయూ విజయం తమ జీవితాల్లో కొత్త మలుపు తీసుకొస్తుందంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. సీఐటీయూ విజయం కార్మికుల విజయమన్నారు. ఈ విజయాన్ని వారికే అంకితం చేస్తున్నామని చెప్పారు. జిల్లాలోనే మెరుగైన వేతన ఒప్పందం చేసిన ఘనత సీఐటీయూకే దక్కుతుందన్నారు.

ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే ప్రతిఘటన తప్పదు

- మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలను ఆకాంక్షలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తే ప్రతిఘటన తప్పదని బీఆర్ఎస్ సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామనీ, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పినా ఇతరులపై నిందలేసి వాగ్దానాల అమలు నుంచి తప్పించుకున్నా అధికార పార్టీని తప్పకుండా నిలదీస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనపై నిందలేసి పబ్బం గడుపుకునే ప్రయత్నం గవర్నర్ ప్రసంగంలో ఉందన్నారు. పరనింద ఆత్మస్తుతి తప్ప పరిపక్వత లేదని చెప్పారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన ఉంటే 2018లో బీఆర్ఎస్‌ను ఓడిపోయేదని గుర్తు చేశారు. 2014లోనే తెలంగాణకు కేసీఆర్ నాయకత్వంలో స్వేచ్ఛావాయువులు వచ్చాయని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా అణచివేసిందన్నారు. 2009, డిసెంబర్ తొమ్మిది తర్వాత ఎవరి తాత్సారం వల్ల బలిదానాలో జరిగాయో చెప్పాలని డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన మంచి విషయాల్లో కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలనీ, పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని సూచించారు.



ప్రశ్న

మొన్నటికి మొన్న ప్రజాస్వామ్య వేదికయిన పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తినందుకు మహువా మొయిత్రాను, కనీసం ఆమె మాట్లాడటానికి అవకాశం కూడా ఇవ్వకుండా బహిష్కరించి బయటికి పంపారు. కానీ అదే సందర్భంలో లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ మాత్రం దర్జాగా సభలో కూర్చునే ఉన్నారు, అంతకుముందు, అదానీ అక్రమాల, ఆదాయాల గురించి అడుగుతున్నారనే రాహుల్‌గాంధీని బహిష్కరించారు. ఇప్పుడు తాము ఇష్టంగా కట్టించుకున్న పార్లమెంటు కొత్త భవనంలోకి, బీజేపీ ఎంపీ సహకారంతో సభలోకి వచ్చిన వారు పొగబాంబులతో భయాందోళన కలుగజేస్తే వివరణ ఇయ్యమన్నారు అంతే! ఎందుకిలా జరిగిందో బాధ్యులు మాట్లాడాలి అని అడిగారు తోటి పార్లమెంటు సభ్యులు. ఏం నేరం చేశారు? వారందరినీ దారుణంగా సభ నుంచి బహిష్కరించారు. నేరమేమంటే వారిని ప్రశ్నించటమే.


అడుగు, అడుగుతూనే ఉండు. వాళ్ల సమాధానం చెప్పినా, చెప్పకపోయినా అడగటం మానేయవద్దు. ఎందుకంటే అడగటంలోనే అడుగు ముందుకేయగలం. అడుగు అడుగు కొనసాగితేనే జీవన పయనం ముందుకుపోతుంది. అడగటాన్నే అడ్డుకుంటే అజ్ఞానాంధకారం అలుముకునే వుంటుంది. అప్పుడు నిలచివున్న నీటివోలె మురికి ముసురుకుంటుంది. పాకే నదిలాంటిదే మనిషి చైతన్యమైనా, జ్ఞానమైనా! ఎన్నిమార్లు చెప్పుకోలేదు, ప్రశ్ననే మనల్ని ఇంతదూరం తీసుకువచ్చిందని. ఇంత ప్రగతిని సాధించిందని. మళ్లీ మళ్లీ గుర్తు చేసుకోవటమంటే, మన బుద్ధి మందగించిందనే కదా!

ప్రశ్నోపనిషత్తు అనేది ఉపనిషత్తులలో నాలుగవది. వేదాల సారాన్ని ప్రశ్నల రూపంలోనే వేసి వివరించారు ఆనాడు. ఉపనిషత్తు కాలంలో ప్రశ్నకు అంతటి ప్రాధాన్యం వుంది. ఆ మధనంలోంచే వేదాంతం ఉద్భవించింది. ప్రశ్నంటే అడగటం ఉంటుంది. ప్రశ్నలో జిజ్ఞాసుంటుంది. అవేదన ఉంటుంది. ప్రశ్న సృజనాత్మకతను జాగృతం చేస్తుంది. విమర్శనా శక్తిని ప్రసాదిస్తుంది. జ్ఞానాన్ని జీవితానికి అన్వయిస్తూ ముందడుగు వేస్తుంది. చుట్టూ వున్న జీవకోటితో తన సంబంధాలను ప్రశ్నించుకున్న విధానం సమాజ ఆవిష్కరణకు మూలమయింది. ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరుకోవాలనే ఆరాటంలో వెలువడ్డ ప్రశ్న శాస్త్ర సాంకేతిక ప్రగతికి మార్గదర్శనం చేసింది. మానవ జీవితాన్ని రసమయం, సుఖమయం చేసినది ప్రశ్నయే! మానవున్ని ఉన్నత శిఖరాలకు అధిరోహింప చేసినదీ ప్రశ్నయే! ఈ ప్రశ్నలనే వేసి యక్షుడు, ధర్మరాజులో ధర్మం ఏపాటి ఉందో తెలుసుకున్నాడు. ప్రశ్నలకు సమాధానం చెప్పక అహంభావంతో వ్యవహరించిన భీమ, అర్జున, నకుల, సహదేవులు చలన రహితులై చతికిలపడ్డారు. భారతంలోని కథే కావచ్చు. కానీ ప్రశ్నను ఎదుర్కోవడంలో వ్యక్తిత్వాలు, న్యాయం, ధర్మం కూడా బయటపడతాయని అర్థమవుతుంది. యక్షుడు ధర్మరాజు కేసిన 72 ప్రశ్నలలో ఒక ప్రశ్న ఏమిటంటే, మానవుడు మానవత్వమును ఎట్లా పొందుతాడు? అనేది. దానికి ధర్మరాజు సమాధానం, అధ్యయనము వలన అని. అధ్యయనమంటే పరిశీలన, పరిశోధన. ఇవన్నీ ప్రశ్నలతోనే మొదలవుతాయి. కాబట్టి ప్రశ్న జవాబులలోనే ప్రగతి గమనం ఉంటుందనేది జగద్విధితమైన అంశం. మరి ప్రశ్నించడాన్ని అడగటాన్ని నిరోధించాలనుకోవటం ఎంత తిరోగమన విషయం. అడగటం, చెప్పటం, చర్చలతో ఒక సమన్వయాన్ని సాధించటమే ప్రజాస్వామ్యపు నిజమైన రూపమూ సారము. తద్విరుద్ధ ఆచరణ అంతా అప్రజాస్వామికమే. ఇది నియంతల మెదళ్లలో గూడు కట్టుకున్న చీకటి కోణం. అందుకనే నియంతలైన రాజులు ప్రశ్నలను అణచివేస్తూనే వున్నారు. రాముని కాలంలో ప్రశ్నను లేవనెత్తిన శంభూకున్ని గొంతు నులిమేశారు కదా! శాస్త్రవేత్త బ్రూనోను నిలువునా తగలేసిన సంఘటన చూశాం. భగత్సింగు ప్రశ్నలకు సమాధాన మివ్వలేని బ్రిటీష్ పాలకులు ఆయన్ను నిలువునా ఉరితీశారు. ప్రశ్నలడిగినందుకే గౌరీలంకేష్ ను అంతమొందించారు. కొత్త చట్టాలు మాకు కష్టాలు తెస్తాయి, తీసెయ్యమని అడిగితే రైతులపై ఎంత నిర్బంధాన్ని ప్రయోగించారు!

మరీ ఇప్పటి పాలకులకు అడగటమంటేనే కంపరమెత్తుకొస్తున్నది. ఎందుకంటే సరైన సమాధానం చెప్పలేని స్థితి ఒకటయితే, రెండోది సమాధానం చెప్పటమే అవమానంగా భావిస్తున్నారు. మొన్నటికి మొన్న ప్రజాస్వామ్య వేదికయిన పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తినందుకు మహువా మొయిత్రాను, కనీసం ఆమె మాట్లాడటానికి అవకాశం కూడా ఇవ్వకుండా బహిష్కరించి బయటికి పంపారు. కానీ అదే సందర్భంలో లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ మాత్రం దర్జాగా సభలో కూర్చునే ఉన్నారు, అంతకుముందు, అదానీ అక్రమాల, ఆదాయాల గురించి అడుగుతున్నారనే రాహుల్‌గాంధీని బహిష్కరించారు. ఇప్పుడు తాము ఇష్టంగా కట్టించుకున్న పార్లమెంటు కొత్త భవనంలోకి, బీజేపీ ఎంపీ సహకారంతో సభలోకి వచ్చిన వారు పొగబాంబులతో భయాందోళన కలుగజేస్తే వివరణ ఇయ్యమన్నారు అంతే! ఎందుకిలా జరిగిందో బాధ్యులు మాట్లాడాలి అని అడిగారు తోటి పార్ల మెంటు సభ్యులు. ఏం నేరం చేశారు? వారందరినీ దారుణంగా సభనుంచి బహిష్కరించారు. నేరమేమంటే వారిని ప్రశ్నించటమే. ప్రశ్నకు వణికిపోయే బలహీనులు వీళ్లు. అందుకే అడిగే వారినే లేకుండా చేస్తున్నారు. ఇలా ప్రశ్నను, ప్రశ్నించే వారిని హతమార్చిన వారెందరో కాలగర్భంలో కనుమరుగైపోయారు. కానీ ప్రశ్న, అడగటం సజీవంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఉంటాయి కూడా!

సంపాదకీయం

తీవ్ర మతతత్వం దిశలో మోడీ సర్కార్



తెలకపల్లి రవి

పంచతంత్రమంటూ మీడియా నామకరణం చేసిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ మార్కు రాజకీయ వ్యూహాలు మరింత తీవ్రమవడం యాదృచ్ఛికం కాదు. గెలిచిన మూడు రాష్ట్రాల్లోనూ బీసీ, ఎస్టీ, బ్రాహ్మణ ముఖ్యమంత్రులను ఎంపిక చేసి తన తరహా సామాజిక తంత్రం అమలు ఒక వైపు, మూల సిద్ధాంతమైన మౌలిక హిందూత్వ రాజకీయాలు మరో వైపు జోడు వ్యూహాలుగా పరిగెత్తించాలని మోడీ అమిత్ షా నడ్డా త్రయం హడావుడి పెంచింది. వాస్తవానికి శాసనసభ ఎన్నికల పోరాటంలోనే హిందూత్వ అస్త్రాన్ని గరిష్ఠంగా ఉపయోగించడం దేశప్రజలు గమనించారు. అదే సమయంలో ఆశించిన మేరకు ఆ రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థిగా వున్న కాంగ్రెస్ ఆశించిన మేరకు విశాల లౌకిక వేదిక ఏర్పాటు చేయలేకపోవడం బీజేపీ వ్యూహాలకు తోడైంది. ఆఖరుకు తప్పక గెలుస్తామన్న ఛత్తీస్‌గఢ్ కూడా కాంగ్రెస్ చేజార్చుకుంది. అయితే ఈ విజయాల ప్రభావాన్ని ఆ రాష్ట్రాలకే పరిమితం చేయడం పొరబాటవుతుంది. దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినా బీజేపీ మూలపీఠాల్లాంటి కీలకమైన పెద్ద రాష్ట్రాలను కాపాడుకోవడం మోడీ బృందానికి కొమ్ములు తెచ్చింది. ఈ స్వల్పకాలంలో వరుసగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఈ బృందం ఎంత పకడ్బందీగా రాజకీయం నడిపేది తెలుస్తుంది. ఎన్నికల ప్రచారంలోనే బీజేపీ నేతలు అయోధ్యకు ఉచిత బస్సులు వేయించడం, ఉచిత దర్శనం వాగ్దానం చేశారు. ఇప్పుడు ఆలయ సంప్రోక్షణ సందడి సాగుతున్నది. ఆలయాన్ని గురించి నిరంతర వార్తలు నిండిపోతున్నాయి. వచ్చిన విరాళాలలో రూ.3 వందల కోట్లు మిగిలాయంటూ హిందూత్వ కూటమి వనరుల సమృద్ధిని చెప్పకనే చెబుతున్నారు. మరో వైపున ఇదే సమయంలో కాశ్మీర్‌లో ఆక్రమిత కాశ్మీర్ విముక్తి గురించి లోక్‌సభలో చర్చ తెచ్చి నాటి పుల్వామా, సర్జికల్ స్ట్రయిక్స్ తరహా వాతావరణానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

కాశ్మీర్ తీర్పు, నెహ్రూపై దాడి

2019 లోక్‌సభ ఎన్నికల తరుణంలో అయోధ్య తీర్పు వచ్చి నట్టుగా 2024 ఎన్నికల తరుణంలోనే సుప్రీం కోర్టులో కాశ్మీర్ 370 రద్దు తీర్పు రావడం కూడా వారికి బాగా కలసి వచ్చినట్టు చెప్పాలి. స్వయంగా దేశ ప్రధాని ఆ తీర్పు వచ్చిన రోజునే దేశంలోని అన్ని భాషల పత్రికల్లోనూ దాన్ని స్వాగతిస్తూ వ్యాసం రాయడమే దీనికి నిదర్శనం. చారిత్రాత్మకమైనదేదో జరిగినట్టు సాధించినట్టు చూపించడమే ఆ వ్యాసం లక్ష్యం. మీడియా వాడకం ఏ స్థాయిలో వుందో దీన్ని బట్టి విదితమవుతుంది. నిజానికి కాశ్మీర్‌పై తీర్పు రాష్ట్రాల హక్కులపై గొడ్డలి పెట్టులాంటిది. ఇప్పుడు ఏ రాష్ట్రాన్నయినా కేంద్రపాలితం చేసేందుకు, విడగొట్టేందుకు కేంద్రానికి ఏకపక్ష అధికారం సంక్రమించినట్టే. ఇప్పటి వరకూ కనీసం ఆ రాష్ట్ర శాసనసభకు తెలియపర్చాలన్న నిబంధనైనా వుండేది. భవిష్యత్తులో ఆ శాసనసభను రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టిన సమయంలోనే రాష్ట్రాల విభజన ప్రతిపత్తి మార్పు చేయొచ్చన్నమాట. సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధమైన ఈ తీర్పు బీజేపీ కోరుకునే కేంద్రీకృత ఆధిపత్యానికి చాలా అవసరం. కాశ్మీర్‌పై సభలో ఆమోదించిన శాసనం సుప్రీంలో వచ్చిన తీర్పు కలగలిపి తామేదో దేశం కోసం గొప్ప విజయం సాధించినట్టు చెప్పుకోవడం తదుపరి వ్యూహంగా వుండబోతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ఛానళ్లలోనూ ఆవిధమైన చర్చ మొదలైంది కూడా. ఎవరైనా ఇందుకు భిన్నంగా ఆ తీర్పు లోతుపాతులు, కాశ్మీర్ చరిత్ర పూర్వపరాలు చెప్పబోతే వెంటనే వారు దేశద్రోహులు తదితర ముద్రలు సిద్ధం చేయబడ్డాయి. తన వ్యాసంతో మోడీ స్వయంగా అందుకు రంగం సిద్ధం చేశారు. తీర్పు రావడానికి ముందే పార్లమెంటులో నెహ్రూ కాశ్మీర్‌కు ద్రోహం చేశాడని అమిత్ షా పెద్ద ప్రచారం ఎత్తుకున్నారు. వాస్తవానికి దేశ విభజన సమయంలో కాశ్మీర్ మన వైపునే వుండేలా చేయడంలో నెహ్రూ నుంచి షేక్ అబ్దుల్లా వరకూ ఎంత రాజనీతిని ప్రదర్శించారో దానంతటినీ తప్పుగా చిత్రించేందుకు చాలా పెద్ద ప్రయత్నం జరుగుతున్నది. మీడియా సోషల్‌మీడియాలో ఇందుకోసం టన్నుల కొద్ది విషం కుమ్మరిస్తున్నారు.

ఆలయాల రాజకీయం

హిందీ రాష్ట్రాల ఫలితాల తర్వాత మౌలిక హిందూత్వ ఎజెండా వేగం పెంచుతారని పరిశీలకులు సరిగానే వూహించారు. ఇందుకు కాశ్మీర్ తీర్పుపై హడావుడి ఒకటైతే మందిరాల రాజకీయం మరొకటి. అయోధ్యకు యాత్రీకుల తరలింపు దాని గురించి స్థానికంగా ప్రచారం రకరకాల రూపాల్లో భాగస్వాములను చేయడం జరుగుతున్నది. అందుకు దానమిచ్చిన దాతల వివరాలు చాలా ప్రముఖంగా ప్రచారమవుతున్నాయి. ఫలానా వారికి అక్కడ పూజల్లో స్థానం లభించిందనీ, ఫలానా వారికి ఆహ్వానం వచ్చిందనీ ఏవేవో కథలు చలామణి అవుతున్నాయి. అయోధ్య కార్యక్రమంలో స్వయంగా ప్రధాని మోడీ పాల్గొనడంలో బహుముఖ రాజకీయముంది. ఈ లోగా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆ ప్రాంతాలన్నిటా బుల్‌డోజర్ న్యాయమంటూ రాజకీయ వ్యతిరేకులపై విరుచుకుపడుతూ విపరీత ప్రచారం పొందుతున్నారు. అయోధ్యకు తోడు కాశీ మధుర కూడా సుప్రీం కోర్టును చేరాయి. వారణాసిలో గ్యాన్‌వ్యాపీ మసీదులో తవ్వకాలకు వివిధ రూపాల్లో అనుమతినిచ్చిన న్యాయ వ్యవస్థ ఇప్పుడు మదురలో కృష్ణ జన్మస్థానం పేరిట ఈద్గా మసీదు లోనూ తవ్వకాలకు అనుమతినిచ్చింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పుడు మసీదును కృష్ణ జన్మభూమి శిథిలాల మీద కట్టారా లేదా అని తేల్చేందుకు ఈ తవ్వకాలు దారితీస్తాయంటున్నారు. హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్తే సాంకేతిక



రాజకీయంగా చొరబడలేని దక్షిణాదిలో మతం కార్డు మరింత ఎక్కువగా ఉపయోగించడం ఒక ఎత్తుగడ. తెలంగాణలో ఓట్లు సీట్లు పెరగడం ఒక ముందంజగా చెప్పుకుంటున్న బీజేపీ త్వరలోనే మరోసారి కేంద్రీకరించబోతున్నది. తెలంగాణ బీఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత అయోధ్య రామమందిరంపై భక్తి ట్వీట్ పెట్టడం, కాంగ్రెస్ నాయకులు కొందరు తామూ రామమందిరానికి విరాళాలిచ్చామని గొప్పగా ప్రచారం చేసుకోవడం కూడా రాజకీయ ప్రయోజనాల కోసమేనా అన్న సందేహాలున్నాయి.

కారణాలతో స్టే ఇవ్వడానికి నిరాకరించింది. వారణాసి విషయంలో గతంలోనే వివాదం పరాకాష్ఠకు చేరింది. ఆరెస్సెస్, బీజేపీలు ముందుకు తెచ్చిన మూడు ప్రార్థనా మందిరాల వివాదాలు మోడీ పాలనా కాలంలోనే మాట్లాడుకున్నట్టు ఒకే విధమైన ముగింపునకు దారి తీయడంలో ఆశ్చర్యం లేదు. ప్రత్యక్షంగా చేయలేనిది పరోక్షంగానూ చేయరాదన్నది న్యాయసూత్రాల్లో ముఖ్యమైంది. అయితే ఈ సూత్రాన్ని తలకిందులు చేయడంలో ఈ సర్కారు ఆరితేరింది. అందుకే తన వ్యూహాన్ని అటూఇటూ తిప్పి అమలు చేస్తుంది. అందుకు అన్ని వ్యవస్థలను దుర్వినియోగ పరుస్తుంది. దానికి మతం నమ్మకం ముద్రవేస్తుంది. కేరళలోని శబరిమలైలో గతంలో మహిళలను అనుమతించే విషయమై దుమారం లేవనెత్తేందుకు దుస్తంత్రాలు పన్ని విఫలమైన పరివార్ ఇప్పుడు మరో విధంగా

నిజానికి కాశ్మీర్‌పై తీర్పు రాష్ట్రాల హక్కులపై గొడ్డలి పెట్టులాంటిది. ఇప్పుడు ఏ రాష్ట్రాన్నయినా కేంద్రపాలితం చేసేందుకు, విడగొట్టేందుకు కేంద్రానికి ఏకపక్ష అధికారం సంక్రమించినట్టే. ఇప్పటి వరకూ కనీసం ఆ రాష్ట్ర శాసనసభకు తెలియపర్చాలన్న నిబంధనైనా వుండేది. భవిష్యత్తులో ఆ శాసనసభను రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టిన సమయంలోనే రాష్ట్రాల విభజన ప్రతిపత్తి మార్పు చేయొచ్చన్నమాట. సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధమైన ఈ తీర్పు బీజేపీ కోరుకునే కేంద్రీకృత ఆధిపత్యానికి చాలా అవసరం. కాశ్మీర్‌పై సభలో ఆమోదించిన శాసనం సుప్రీంలో వచ్చిన తీర్పు కలగలిపి తామేదో దేశం కోసం గొప్ప విజయం సాధించినట్టు చెప్పుకోవడం తదుపరి వ్యూహంగా వుండబోతుంది.

వివాదం రగిలించేందుకు తంటాలు పడుతున్నది. భక్తుల సదుపాయాల లోపమంటూ పినరాయి విజయన్ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నది. హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మి ఆలయ రాజకీయాలు ఏపీలో టీటీడీపై లేనిపోని వివాదాలు అన్నీ ఈ మత వ్యూహాలలో భాగంగానే చూడవలసి వుంటుంది. తమిళనాడులో సనాతనధర్మం వివాదం ఒకటైతే పూజారుల నియామకం, మంత్రుల వ్యాఖ్యానాలు ఏదో ఒక సాకుతో మతపరమైన ఉద్రిక్తత పెంచడం పరిపాటిగా మారింది. రాజకీయంగా చొరబడలేని దక్షిణా దిలో మతం కార్డు మరింత ఎక్కువగా ఉపయోగించడం ఒక ఎత్తు గడ. తెలంగాణలో ఓట్లు సీట్లు పెరగడం ఒక ముందంజగా చెప్పుకుంటున్న బీజేపీ త్వరలోనే మరోసారి కేంద్రీకరించబోతున్నది. తెలంగాణ బీఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత అయోధ్య రామమందిరంపై భక్తి ట్వీట్ పెట్టడం, కాంగ్రెస్ నాయకులు కొందరు తామూ రామ మందిరానికి విరాళాలిచ్చామని గొప్పగా ప్రచారం చేసుకోవడం కూడా రాజకీయ ప్రయోజనాల కోసమేనా అన్న సందేహాలున్నాయి.

పార్లమెంటుపైనే దాడి

సరిగ్గా ఇలాటి తరుణంలోనే పార్లమెంటులో ఆగంతకుల ప్రవేశం, పొగ వదలడం దేశాన్ని కలవరపరిచింది. మాట్లాడితే దేశ భద్రత రక్షణ అనే బీజేపీ అగ్రనేతలు ఈ విషయమై నిగూఢ నిశ్శబ్దం పాటిస్తున్నారు. ప్రధాని స్పందించలేదు. హోంమంత్రి సభలో సమగ్ర ప్రకటన చేయలేదు. ఆగంతకుడు సాగర్‌శర్మ మైసూరు బీజేపీ ఎంపి ప్రతాప సింహ సిఫార్సుపైనే వారు లోపలకి వచ్చారని వివరాలు వెల్లడైనా అధికార పార్టీ అందుకు బాధ్యత తీసుకోలేదు. సాగర్ శర్మ ప్రతి కదలికనూ తాను పర్యవేక్షణలో వుంచానని చెప్పిన ఆ ఎంపీ అసలెలా ఎందుకు అనుమతినిచ్చారు? వారిని భద్రతా సిబ్బంది ఎందుకు ఆపలేకపోయారు? ఆ సమయంలోనే బయట కూడా అలజడి ఎందుకు అనుమతించారు? వీటిలో వేటికీ జవాబు లేదు. వారు నియంతృత్వం నశించాలని నినాదమిచ్చారని, నిరుద్యోగంపై నిరసన తెలిపారని కథనాలు వస్తున్నాయి. అవన్నీ ఒకటైతే అసలు వారికి అంత తేలిగ్గా అవకాశం ఎలా వచ్చింది? దీన్ని పారదర్శకంగా తేల్చకుండా ఇప్పుడు వారు కాంగ్రెస్, కమ్యూనిస్టు కూటమికి చెందిన వారని ఇప్పుడు పాట ఎత్తుకున్నారు.వారిని పంపింది బీజేపీ ఎంపీ అయితే ఇతర పార్టీలను నిందించడం ఎలా కుదురుతుంది? ఏది ఎలా వున్నా రక్షణ కల్పించాల్సింది ప్రభుత్వం, భద్రతా విభాగం కదా? అత్యున్నతమైన పార్లమెంటులో ఇంత వైపరీత్యం జరిగితే బాధ్యత తీసుకుని ప్రకటన చేయని హోంమంత్రి టీవీ చర్చల్లో మాత్రం ప్రతిపక్షాలపై నిందలు గుప్పించారు. దీన్ని తీవ్ర ఉల్లంఘనగా తీసుకోవలసిన స్పీకర్ ఓం బిర్లా అంతా నేనే చేయిస్తానని నెత్తిన వేసుకుంటున్నారు. ఇవన్నీ కూడా బీజేపీ బృహత్ వ్యూహంలో భాగాలుగా కనిపిస్తే చేయగ లిగింది లేదు. రైతు ఉద్యమ సమయంలోనూ ఒక పంజాబీ నటుడు ఎర్రకోటపై ఏదో చేశాడని గగ్గోలు పెట్టారు. మరి తనను ఎందుకు అనుమతించారనేదానిపై జవాబు లేదు.ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు కూడా కాస్త ముందుగా ఫిబ్రవరిలోనే జరిపించాలనుకోవడం, దాని కన్నా ముందే ఎన్నికల సంఘం నియామక సూత్రాలను కూడా రాజ్యాంగ సవరణ చేయడం అన్నీ రాజకీయ ఉద్దేశాలతో జరిగినవే. ప్రజా సంఘాలనూ, ప్రతిపక్షాలనూ దేశభద్రతకు ముప్పుగా చూపించడం, లౌకిక శక్తులపై మతపరమైన దుష్ప్రచారం చేయడం సంఘ పరివార్ వ్యూహంలో కీలకాంశాలుగా వున్నాయి. వారిని ఎదుర్కొనే మహాశక్తిగా తనను తాను చూపించుకోవడానికి పన్నిన పన్నాగాల్లో భాగాలుగా ఇవన్నీ కనిపిస్తే ఆశ్చర్యపోవలసింది లేదు. ఎన్నికల నాటికి ఇవి మరింత ముదరడం ఖాయం. అవకాశవాదంతో ఈ తరహా మత వ్యూహాలకు వంతపాడే పార్టీలకు మేలు కన్నా కీడే జరుగుతుంది. కాకపోతే ఈ క్రమంలో దేశ లౌకిక సంప్రదాయాలు మత సామరస్యం పునాదులు దెబ్బతినకుండా చూడటం పెద్ద సవాలు.

ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు కూడా కాస్త ముందుగా ఫిబ్రవరిలోనే జరిపించాలనుకోవడం, దానికన్నా ముందే ఎన్నికల సంఘం నియమాక సూత్రాలను కూడా రాజ్యాంగ సవరణ చేయడం అన్నీ రాజకీయ ఉద్దేశాలతో జరిగినవే. ప్రజా సంఘాలనూ, ప్రతిపక్షాలనూ దేశభద్రతకు ముప్పుగా చూపించడం,లౌకిక శక్తులపై మతపరమైన దుష్ప్రచారం చేయడం సంఘ పరివార్ వ్యూహంలో కీలకాంశాలుగా వున్నాయి. వారిని ఎదుర్కొనే మహాశక్తిగా తనను తాను చూపించుకోవడానికి పన్నిన పన్నాగాల్లో భాగాలుగా ఇవన్నీ కనిపిస్తే ఆశ్చర్యపోవలసింది లేదు. ఎన్నికల నాటికి ఇవి మరింత ముదరడం ఖాయం. అవకాశవాదంతో ఈ తరహా మత వ్యూహాలకు వంతపాడే పార్టీలకు మేలు కన్నా కీడే జరుగుతుంది. కాకపోతే ఈ క్రమంలో దేశ లౌకిక సంప్రదాయాలు మత సామరస్యం పునాదులు దెబ్బతినకుండా చూడటం పెద్ద సవాలు.

రాజులు పోయి...







జంధ్యాల రఘుబాబు
9849753298

రాజులు, రాజ్యాలు వస్తూ పోతూ ఉంటేనే ప్రజల బాగోగులు తెలిసేది, బాగు పడేది. పాత సీసాలో కొత్త సారా అన్నట్టు అదే రాజులు అటూఇటూ వస్తూపోతూ తమకు పాచి పట్టకుండా చూసుకుంటారేమో అనిపిస్తుంది. ప్రవాహం ఉంటేనే నీళ్లలో పాచిపట్టకుండా ఉండేది. అందుకే నాటకీయ పరిణామాల్లో అనిపించేటట్టు గోడ మీది పిల్లుల్లా మాత్యులు అమాత్యులై పోతుంటారు ఒక్క ఉదుటన. ఇంకొందరేమో మేము ఇంతమంది ముఖ్యమంత్రుల దగ్గర పనిచేశామని తమ మెడలో తామే సర్టిఫికేట్లు వేసుకొని వ్యాపారం చేస్తుంటారు. అదే దానిపై ఎన్ని పార్టీలు మారిందీ ఉండనే ఉండదు. అది గోప్యంగా ఉంచుతారు ఈ 'గోపి'లు.

ఒక్కోసారి ప్రజాస్వామ్యాన్ని చూస్తే అమితమైన ఆకర్షణ వేస్తుంది. ఎప్పటికైనా ప్రజలే రాజులని, వాళ్లే పాలకులనీ ఇంకా ఏవేవో ఊహలు గుసగుసలాడతాయి మన మనసులో. అవన్నీ నిజం కాకపోవచ్చు కాని ఎంతోకొంత నిజం లేకపోనూ లేదందులో. అయితే ఈ ప్రజాస్వామ్యమనే ప్లాస్టిక్కు పండుపై మనకు ఏవైనా అనుమానాలు, ఆశలు ఉంటే డా.అంబేద్కర్ మహాశయుడు చెప్పిన మాటలు వినాలి. ఎడారిలో ఎండమావులు కనిపిస్తే దాహంగా ఉన్నవాళ్లకు నిజంగా అవి నీళ్లలాగే కనిపించి అక్కడిదాకా నడిచే శక్తి వస్తుంది. సరిగ్గా సేమ్ టు సేమ్ ప్రజాస్వామ్యంపై అవే ఫీలింగులు కలుగుతాయి. అవే ఫలితాలు వస్తూ పోతుంటాయి కొన్ని భ్రమలు కల్పిస్తూ. నిరంకుశ పాలన అని, ఇంకోటనీ ఎంతసేపూ నాయకులను నాయకులే తిడుతుంటారు. ఓడినవారిలో ఒక్కరూ ప్రజల్ని ఒక్క పరుషమైన మాటా అనరు. అలాగే గెలిచినోళ్లు ప్రజల్ని, ప్రజాస్వామ్యాన్ని ఒకటే పొగిడేస్తుంటారు, మాటలకు అస్సలు తడుము కోకుండా. గెలిచినపుడు ఉండే పవరది. ఓడినప్పుడు ఉండే ఫియరది.

ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అయ్యాయని పాత డైలాగులే వాడతారు కొందరు. బోట్లు ఆడీ కార్లు, ఆడీకార్లు బోట్లు అయ్యాయని చెప్పుకోవాలిప్పుడు. ఆడీ కారు రోడ్డు మీద చూడడానికే కాని మారుతి ఎనిమిది వందలో లేదా ఇంకో మామూలు కారులోనో పోవడం చూస్తుంటాము. మాటలకు హద్దులుండవు, ఊహలకూ అంతే. మేము వాటిని నిజం చేశామని చెప్పే ప్రబుద్ధులు ఎక్కువే. ఏమైతేనేం ఇక్కడి మా గెలుపు దేశానికే మార్గదర్శనం చేస్తుందని గెలిచిన చోట్ల చెప్పే మాటలు ఓడిన చోట ఉండవు. అదే రాజకీయ శాస్త్రం, రాజనీతి శాస్త్రం చెప్పేది. అసలు ఇలాంటపుడు చాణక్యుడేమి చెప్పాడబ్బా అని వెదుకుతారు కూడా. ఇక భగవద్గీత పుట్టినవాడు మరణించక తప్పదు అంటుంది కాబట్టి గెలిచినవాడు ఓడక తప్పదు అని కొద్దిగా తమకు అనుకూలంగా మార్చుకొని తృప్తి పడే అవకాశం కూడా ఉంది. ఓడినవాడు ఓడానని గెలుస్తుంటే, గెలిచిన వాడు ఎందుకు గెలిచానని ఏడుస్తాడట యుద్ధాల విషయంలో.

ఐస్‌క్రీము ఫ్యామిలీ ప్యాకు తినవలసి నోళ్లు ఒక చిన్న కప్పుతో, ఒక చిన్న కేకుతో ఇక చాల్లే అనుకునే అవకాశమూ ఉంది ఈ ఎన్నికల్లో. రాష్ట్రాల్లో వచ్చినవెన్ని, పోగుట్టుకున్నవెన్ని అన్న విషయం తెలుసుకోవాలి. మిత్రుల్ని కలుపుకొని, తమ శక్తి తెలుసుకొని, అవతలివారి బలహీనతల్ని వాడు కోవలసింది పోయి చిన్నచిన్న విజయాలతో పొంగి పోయేవారిని చూస్తే జాలేస్తుంది. పెద్దయ్యాక ఏమవుతావురా అంటే సైకిల్ షాపు పెడతా అన్న తమాషా డైలాగులు గుర్తొస్తాయి ఒక్కొక్కసారి. నాయకు డన్నవాడికి కొద్దిగా త్యాగం కూడా తెలిసుండాలని అనిపిస్తుంది. దేశాన్ని మొత్తం పాలించే విధంగా ప్రణాళిక వేయవలసింది పోయి చిన్న చిన్న విజయాలకు ఎవరి భుజం వాళ్లు సెహభాష్ అని కొట్టుకొని మురిసిపోతే అవతలివాడికే లాభం. దీర్ఘకాలిక శత్రువులు ఎవరు, స్వల్పకాలిక శత్రువులెవరు అని తెలుసుకోవాలి. సొంతంగా మెదళ్లు పనిచేయకపోతే ఇప్పుడు కృత్రిమ తెలివి అని ఒకటి బాగా పని చేస్తోంది కాబట్టి వాటిని వాడుకోవచ్చు. అప్పుడు నిజంగా ఉండే తెలివి సైతం సహకరించవచ్చు. అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే, జేబులు ఖాళీలాయనే అని బాధపడకుండా అనుభవం వచ్చిందని సంతోషించాలి. ఇప్పుడు అంత కన్న మార్గం లేదు జీవించడానికి. మార్కెట్లో ఉన్న వ్యక్తిత్వ వికాస పుస్తకాలన్నీ తిరగెయ్యాలిప్పుడు. అలాగే కాళ్లకు పని పెట్టాలి మిగిలిన రాష్ట్రాల్లో. ఊరకే భారత్ జోడో అంటే సరిపోదు, మిత్రోంకో జోడో అని పెద్దన్న వేషం కట్టాలిప్పుడు. దేశం కోసం త్యాగాలు చేశామని చెప్పడం కరెక్టే కాని దేశం బాగుపడాలంటే రానున్న అధికారంలోనూ త్యాగం చేసి కొంత మిత్రులకివ్వాలి. అదే నిజమైన త్యాగం.

నేను దేశాన్నంతటినీ కులాలకు, మతాలకు అతీతంగా ఏకతాటిపై నడుపుతానంటే మంచిదే కాని దానికి సహకరించే వాళ్లను దగ్గరికి తీసుకోవాలి, వ్యతిరేకంగా ఉన్న శక్తుల్ని బలహీనం చేసి నీవు బాధ్యతాయుతమైన స్థానంలో ఉంటావా లేక రాజులు వస్తుంటారు పోతుంటారు అని చేతులెత్తేసి తత్వాలు చెప్పుకుంటావా అన్నది నీవే తేల్చుకోవాలి. ప్రజలందరినీ ఒక తాటిమీదకు తెచ్చేనే రాజవుతాడు. విడగొడుతూ రాజైనోడు ఎక్కువరోజులు ఉండకూడదు మరి.

ఐస్‌క్రీము ఫ్యామిలీ ప్యాకు తినవలసినోళ్లు ఒక చిన్న కప్పుతో, ఒక చిన్న కేకుతో ఇక చాల్లే అనుకునే అవకాశమూ ఉంది ఈ ఎన్నికల్లో. రాష్ట్రాల్లో వచ్చినవెన్ని, పోగుట్టుకున్నవెన్ని అన్న విషయం తెలుసుకోవాలి. మిత్రుల్ని కలుపుకొని, తమ శక్తి తెలుసుకొని, అవతలివారి బలహీనతల్ని వాడుకోవలసింది పోయి చిన్న చిన్న విజయాలతో పొంగిపోయేవారిని చూస్తే జాలేస్తుంది. పెద్దగయ్యాక ఏమవుతావురా అంటే సైకిల్ షాపు పెడతా అన్న తమాషా డైలాగులు గుర్తొస్తాయి ఒక్కొక్కసారి. నాయకుడన్నవాడికి కొద్దిగా త్యాగం కూడా తెలిసుండాలని అనిపిస్తుంది. దేశాన్ని మొత్తం పాలించే విధంగా ప్రణాళిక వేయవలసింది పోయి చిన్న చిన్న విజయాలకు ఎవరి భుజం వాళ్లు సెహభాష్ అని కొట్టుకొని మురిసిపోతే అవతలివాడికే లాభం.

భగత్‌సింగ్ బతికే ఉన్నాడు



కె.శాంతారావు
9959745723

శిష్యుడు : గురువుగారూ గురువుగారూ. భగత్ సింగ్ ఇంకా బతికే ఉన్నాడు.

గురువు : అవునవును. బుధవారంనాడు పార్లమెంటు భవనంలో పొగబాంబులు విసిరిన ఘటనలు భగత్ సింగ్ ఘటనలనే జ్ఞప్తికి తెస్తున్నాయి.

శి : ఒక్కసారిగా పార్లమెంటు లోపలే కాదు. పార్లమెంటు వెలుపల కూడా దేశం యావత్తూ ఉలికి పడింది. ఆ యువతకు ఎంత ధైర్యం?

గు : నిజమే, లోక్‌సభలో జీరో అవర్ నడుస్తుండగా ఇద్దరు యువకులు ఈ కలకలం సృష్టించారు. అదే సమయంలో సభ వెలుపల మరో ఇద్దరు యువకులు ఇదే పనికి పాల్పడ్డారు. భారీ భద్రతా వైఫల్యానికి ఇది నిలువెత్తు నిదర్శనం అని మీడియా కోడై కూస్తున్నది.

శి : కూయదూమరి, కొత్త పార్లమెంటు భవనం సెంట్రల్‌విస్టా ప్రధాని మోడీ నేతృత్వంలో పకడ్బందీగా నిర్మాణమై నడుస్తున్నట్టు ప్రభుత్వం గొప్పలకు పోతుందిగా..

గు : శిష్యా నీ కెందుకంత అక్కసు?

శి : లేకపోతే ఏంటండి గురువుగారూ! ఉగ్రవాదులను నిర్మూలించడానికి సరిహద్దులు సైతం దాటుతామని ప్రగల్భాలు పలికేవారు మరి మన సొంత పార్లమెంటు భద్రత గురించి పట్టించుకోవద్దా? వారు నిజం బాంబులు వేయలేదు కాబట్టి సరిపోయింది. లేకుంటే ఎందరి ప్రముఖుల ప్రాణాలు హరీ! అయిపోయేవో కదండీ.

గు : అందుకే నీకూ నాకూ భగత్‌సింగ్ గుర్తుకు వస్తున్నాడు. భగత్ సింగ్ కూడా అంతే. బ్రిటీష్ సామ్రాజ్యవాద నిరంకుశ విధానాలపై పెల్లుబుకుతున్న భారత ప్రజల ఆగ్రహజ్వాల ప్రపంచానికి తెలియాలంటే పార్లమెంటులో పొగబాంబు వేయడమే సరైన మార్గం అని భావించాడు. చెవిటివానికి శంఖం విన్పించేలా చేయడమే బాంబు లక్ష్యం తప్ప ప్రాణాలు హరించడం ఎంతమాత్రం కాదని విస్పష్టంగా ప్రకటించాడు భగత్‌సింగ్.

శి : నిజం చెప్పారు గురువుగారు ఇప్పుడు ఈ యువత కూడా అలానే అంటున్నారు. సోషల్ మీడియాలో పరిచయమైన ఈ ఆరుగురు భగత్ సింగ్ ఫ్యాన్ పేజీలో చేరారట. లలిత్ ఝా, సాగర్ శర్మ, మనో రంజన్ ఈ ముగ్గురు ఏడాది క్రితమే మైసూరులో సమావేశం అయ్యారట. ఇంకో ముగ్గురు నీలం, షిండే, అమూల్ మొత్తం ఆరుగురు. భిన్న ప్రాంతాలవారు. ఈ పథకాన్ని అమలుపరచారని వార్త లొచ్చాయి. ఎంత తెగింపండీ గురువుగారూ. వారికసలు ప్రాణభయం లేదనుకుంటా. పట్టుబడిన వారందరూ ఒకేలా సమాధానం చెబుతున్నారు. గత వర్షాకాల సమావేశాల్లోనే ఇందుకోసం రెక్కీ కూడా నిర్వహించారట. చూసారా గురువుగారూ ఎంత పకడ్బందీ ప్లానో, సినిమాల్లో కూడా చూడలేదు.

గు : ఏమిటీ నీ ఉత్సాహం?

శి : తమపై భగత్‌సింగ్ ప్రభావం ఉన్నదనీ, మణిపూర్‌లో హింసాకాండ, దేశంలోని నిరుద్యోగం, రైతుల సమస్యలను ప్రజలకు తెలియడం కోసమే తామీ పనిచేసామని వారే స్వయంగా పోలీసులకు చెప్పారండీ. అంతేకాదు. ప్రభుత్వానికి ఓ సంకేతాన్ని పంపాలన్న లక్ష్యంతోనే ఈ సాహసానికి ఒడిగట్టామని కూడా తెలిపారట. పాపం ఇప్పుడీ ఆరుగురిపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం - ఉపాతో సహ పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి నిర్బంధించారు.

గు : ఒక ప్రక్క పార్లమెంటు భద్రత డొల్ల అంటున్నావు. మరో ప్రక్క ఈ యువతను వెనుకేసు కొస్తున్నావు.

శి : రెండూ నిజమే కదండీ గురువుగారూ.

గు : నిజమే, భగత్ సింగ్ గురించి మనం మాట్లాడుకునేటప్పుడు కేవలం సాహసం గురించి మాట్లాడుకుంటే సరిపోదు. ఆ విప్లవ వీరుడు అనుసరించిన సైద్ధాంతిక భూమిక గురించి కూడా తెలుసుకోవాలి.

శి : కాస్త వివరించండి.

గు : 'విప్లవం ప్రపంచ నియమం, మానవాళి ప్రగతికి అది ఆధారం. అయితే అందుకు రక్తపాతం అనివార్యం కాదు. వ్యక్తిగత హింసకు అందులో చోటులేదు. ఆర్థికంగా రాజకీయంగా ఈ వ్యవస్థను మార్చుకోవాలనే ప్రజల మనోబలమే విప్లవానికి నిజమైన బలం. మనిషిని మనిషి దోచుకునే పద్ధతిని అంతం చేయడమే విప్లవ లక్ష్యం. విప్లవం వర్ధిల్లాలి. ఇంక్విలాబ్ జిందాబాద్' - ఇవి నా మాటలు కావు. సాక్షాత్తు భగత్‌సింగ్ పలికినవి. కేవలం 23 ఏళ్ల చిరుప్రాయంలోనే ఈ విధంగా చెప్పగలిగాడు.

శి : అందుకే యువశక్తి కి నవశక్తికి సంకేతం భగత్ సింగ్.

గు : అంతేకాదు దేశానికి ప్రజలకు సేవ చేయడంలో ఇతరులకు హాని కల్గించడం కంటే మా జీవితాన్ని మేమే అంతం చేసుకుంటాం. మేము సామ్రాజ్యవాదుల తొత్తు సైనికులం కాము. వారికి నిర్దయగా హత్యలు చేయడం నేర్పుతారు. మేం జీవితాన్ని ప్రేమిస్తాం గౌరవిస్తాం. దానిని రక్షించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తాం. అనికూడా భగత్‌సింగ్ చెబుతాడు.

శి : ఎంతటి పరిణితి కలిగిన మాటలు గురువు గారు. అద్భుతం. అందుకే మన మదిలో జన హృదిలో కలకాలం నిలిచే ఉంటాడు. భగత్‌సింగ్ నిత్యం బతికే ఉంటాడు.



ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించండి..

మంత్రి సీతక్కకు వ్యవసాయ కార్మిక సంఘం వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఉపాధి హామీ కూలీలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారనీ, వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి నాగయ్య, ఆర్ వెంకట్రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే కూలీలకు మంచినీళ్ళు అందించే బాధ్యత పంచాయితీలకు అప్పగించటం అభినందనీయమని తెలిపారు. ఉపాధి హామీకి కేంద్రం తన బడ్జెట్‌లో కోత పెడుతున్నదని తెలిపారు. పని ప్రదేశంలో ఆన్‌లైన్ హాజరు, రెండు సార్లు ఫోటో క్యాప్చర్, ఆధార్ ప్రాతిపదికన కూలి డబ్బులు చెల్లించటమనే చర్యలు అన్యాయమని పేర్కొన్నారు. సకాలంలో కూలి డబ్బులు రావటం లేదనీ,అవి పెండింగ్‌లో ఉంటున్నాయని తెలిపారు. కొత్త జాబు కార్డులు ఇవ్వకపోగా, ఉన్నవాటిని తొలగిస్తున్నారని వివరించారు. భూమిలేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిందనీ, దాని అమలుకు ముందు కార్డులు లేని వ్యవసాయ కూలీలందరికీ కొత్త జాబుకార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలు ఉపాధి హామీ చట్ట స్ఫూర్తికి భంగం కలిగిస్తున్నాయని వివరించారు. చట్టం రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేయాలని విజ్ఞప్తి చేశారు.



మెదక్ ఎంపీ రేస్‌లో ఆశావాహులు

బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ రావడంతో తీవ్ర పోటీ

- మెదక్‌లో తప్ప ఆరు నియోజకవర్గాల్లో కారుదే గెలుపు
- చిలుముల మదన్‌రెడ్డి, వంగ ప్రవీణ్‌రెడ్డి, గాలి అనిల్‌కుమార్, పట్నం మాణిక్యం,వంటేరు
- ఎవరికి వారే తీవ్ర ప్రయత్నాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచినందున ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను బీఆర్ఎస్ ఆరు చోట్ల విజయం సాధించింది. మెదక్ అసెంబ్లీ సీటు మాత్రమే కోల్పోయింది. గెలిచిన బీఆర్ఎస్ ఆరుగురు ఎమ్మెల్యేలకు కలిపి 2 లక్షల ఓట్ల మెజార్టీ రావడంతో ఎంపీ టికెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సైతం మెదక్ పార్లమెంట్ పరిధిలోనే ఎమ్మెల్యేలుగా గెలిచినందున బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు ఎక్కువ అవకాశాలున్నాయనే అంచనాల్లో ఆశావాహులున్నారు.

2004 నుంచి వరుస విజయాలు

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలతో కూడిన మెదక్ ఎంపీ స్థానాన్ని తిరిగి దక్కించుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలతో ఉంది. బీఆర్ఎస్ వరుసగా గెలుస్తూ వస్తుంది. 2004 అలె నరేంద్ర, 2009లో విజయశాంతి, 2014 సాధారణ ఎన్నికల్లో కె.చంద్రశేఖర్‌రావు గెలిచారు. కేసీఆర్ ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో 2014 ఉప ఎన్నికతో పాటు 2019 జనరల్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. వరుసగా ఐదు ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నందున వచ్చే ఎన్నికల్లోనూ సత్తా చాటాలని బీఆర్ఎస్ అధిష్టానం చూస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున వచ్చే ఎన్నికల్లోనూ మెదక్ ఎంపీ స్థానాన్ని తిరిగి దక్కించుకోవాలంటే గెలుపు గుర్రాన్నే బరిలోకి దించాలని చూస్తున్నారు. అందు కోసం ప్రజా బలంతో ఆర్థిక పరిపుష్టి ఉన్న దీటైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

పలువురు ఆశావాహులు

మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సీటును త్యాగం చేశారు. సునీతాలక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చినందున మదన్‌రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఇస్తామని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు హామీ ఇచ్చారని, ఆ ఒప్పందం ప్రకారం మదన్‌రెడ్డి సునీతారెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మదన్‌రెడ్డికే ఎంపీ టికెట్ ఇస్తారా..? లేక వయో భారంతో ఉన్నందున రాజ్యసభకు పంపి పార్లమెంట్ ఎన్నికల్లో మరొకర్ని పోటీ చేయిస్తారా..? అనే చర్చ నడుస్తుంది. సిద్దిపేట అర్బన్ ఎంపీపీ వంగ సబిత భర్త వంగ ప్రవీణ్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో తెరవెనకాల ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దడంతో పాటు ఆర్థిక పరిపుష్టి కల్గిన ప్రవీణ్‌రెడ్డి ఎంపీ టికెట్ పరిశీలనలో ఉన్నారు. హరీశ్‌రావుకు నమ్మకమైన వ్యక్తి కావడంతో పాటు ప్రవీణ్‌రెడ్డి బావ జైచంద్రారెడ్డి సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీఓగా పనిచేసి ప్రస్తుతం తూప్రాన్ ఆర్డీఓగా ఉన్నారు. అదే విధంగా గాలి అనిల్‌కుమార్ కూడా ఎంపీ టికెట్ కోసం పోటీ పడుతున్నారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. పార్టీ అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన రెండో స్థానంలో నిలిచారు. దాంతో వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని బీఆర్ఎస్ టికెట్ రేసులో ఉన్నారు. సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన పట్నం మాణిక్యం అవకాశం దక్కలేదు. మెదక్ ఎంపీ టికెట్ అడుగుతున్నారు.

వంటేరు ప్రతాపరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ టికెట్ అడిగారు. ఆయన అంతకు ముందు కాంగ్రెస్ నుంచి కేసీఆర్‌పైనే పోటీ చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో ఆయనకు అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ తిరిగి పోటీ చేయడంతో వంటేరు ప్రతాపరెడ్డి నొచ్చుకున్నారు. ఆ సందర్భంలోనే వంటేరు ప్రతాపరెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్టు ఆయనే ప్రకటించారు. సీఎం హెూదాలో కేసీఆర్ పోటీ చేసినందున ఆయన గెలుపు కోసం వంటేరు కష్టపడి పనిచేశారు. దీంతో ఆ కృతజ్ఞతతో తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని వంటేరు కోరుతున్నారు. మెదక్ డీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మెదక్ టికెట్ ఆశించారు. ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరారు. తిరుపతిరెడ్డికి కూడా ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

మెదక్ పార్లమెంట్ పరిధిలో 2 లక్షల మెజార్టీ

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థుల కంటే రెండు లక్షలు అదనంగా ఉన్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు గెలుపొందారు. సిద్దిపేటలో హరీశ్‌రావుకు 8,23,08 ఓట్ల మెజార్టీ వచ్చింది. దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి 53,513 ఓట్ల మెజార్టీ, గజ్వేల్‌లో కేసీఆర్‌కు 45,031 ఓట్ల మెజార్టీ, నర్సాపూర్‌లో సునీతాలక్ష్మారెడ్డికి 8855 ఓట్ల మెజార్టీ, సంగారెడ్డిలో చింత ప్రభాకర్‌కు 8217 ఓట్ల మెజార్టీ, పటాన్‌చెరులో గూడెం మహిపాల్‌రెడ్డికి 7091 ఓట్ల మెజార్టీ వచ్చింది. మెదక్ నియోజకవర్గంలో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఓడిపోయింది. ఆ స్థానంలో కాంగ్రెస్ నుంచి మైనంపల్లి రోహిత్‌రావు 10,157 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఆరు నియోజకవర్గాల్లో గెలిచిన ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు 2,05,015 ఓట్ల మెజార్టీ ఉంది. మెదక్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేకు వచ్చిన మెజార్టీ పోను బీఆర్ఎస్‌కు 1,94,858 ఓట్ల మెజార్టీ ఉంది.

అందుకే పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే జోరును కొనసాగించి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలనే వ్యూహంతో ముందుకెళ్తున్నారు.

ఆరేకాదు..412 సంగతేంటి?

- హామీలు అమలు చేయకపోతే ఊరుకోం
- కేంద్రం సహకరించకుంటే చేయరా? : ఎ.మహేశ్వర్‌రెడ్డి
- బీజేపీకి సిగ్గుండాలే : మంత్రి పొన్నం ప్రభాకర్
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కోసం ఏకగ్రీవ తీర్మానం చేద్దాం : కడియం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల చుట్టే తిప్పుతున్నదనీ, మిగతా 412 హామీల సంగతేంటి? అని బీజేపీ సభ్యులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. హామీలను నెర వేర్చేందుకు నిధుల్ని ఏవిధంగా సమకూర్చుకుంటారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే తీర్మానంపై ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో చెప్పిన 418 హామీలకు చట్టబద్ధత ఎప్పుడు కల్పిస్తారని అడిగారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజాసమస్యలను పరిష్క రించే వేదికగా ఉండాలిగానీ పబ్లిసిటీ వేదికగా మార్చొద్దని సూచించారు. రోజూ ప్రజాదర్బార్ నిర్వహిస్తామని చెప్పి..ఇప్పుడు వారానికి రెండు రోజులే అని చెప్పడం ఎంతవరకు సబబని అడిగారు. "ప్రగతిభవన్‌ను ఆస్పత్రిగా మారుస్తామం. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను తయారు చేసే విధంగా స్టడీసర్కిల్ మారుస్తాం" అన్న హామీని సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పక్కన బెట్టారని ప్రశ్నించారు. చివరకు దాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంగా మార్చారని విమర్శించారు. మెడికల్ కాలేజీలకు కేంద్రం నిధులిచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తే స్వాగతిస్తామన్నారు. అయితే, ఆ అప్పులను సాకుగా చూపెట్టి ఇచ్చిన అలవిగాని హామీల నుంచి తప్పించుకోవాలని చూస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి అదృష్టవంతుడనీ, ఒకచోట ఓడిపోయినా సీఎం అయ్యారని చెప్పారు. ఆయన దూకుడును తగ్గించి అనుభవజ్ఞులైన మంత్రుల సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సుష్మాస్వరాజ్ పేరును గవర్నర్ ప్రసంగంలో చేర్చకపోవడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో వివరాలు పొందుపరిస్తే బాగుండేదన్నారు.



పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా దక్కించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అయితే, జాతీయ హోదా ఇవ్వకపోతే ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకు పోరా? అలాంటప్పుడు హామీ ఎందుకిచ్చారు? అని ప్రశ్నించారు. చేపలు పట్టి ఇవ్వడం కాదు..పట్టుకోవడాన్ని ప్రజలకు నేర్పాలని కాంగ్రెస్ హామీలనుద్దేశించి వ్యాఖ్యానించారు.

తెలంగాణను అడుగడుగునా అవమానించింది బీజేపోళ్లే : పొన్నం

మహేశ్వర్‌రెడ్డి ప్రసంగం మధ్యలో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకున్నారు. 'బీజేపీవాళ్లకు సిగ్గుండాలే. తెలంగాణను వాళ్లు ఎప్పుడూ అవమానిస్తూనే ఉన్నారు. "తల్లిని చంపి బిడ్డను వేరుచేశారు" అని పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ తెలంగాణను అవమానించింది వాస్తవం కాదా? మిమ్ముల్ని కలుపుకుని 54 మందిమి ఉన్నామని కేటీఆర్ అంటున్నారు. ఇవేం బెదిరింపులు?' అంటూ సీరియస్ అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఉద్యోగాల భర్తీ, పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాల అందజేత, 200 యూనిట్లలోపు వాడుకునే వారికి ఉచిత కరెంటు, తదితర హామీల అమలు కోసం అన్ని పార్టీల సహాయ సహకారాలు తీసుకుని ముందుకెళ్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా ఉందన్నారు. మహేశ్వర్‌రెడ్డి ప్రసంగంలో జోక్యం చేసుకున్న బీఆర్ఎస్ సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలనే డిమాండ్‌తో సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపుదామని ప్రతిపాదించారు.



సలార్ రిలీజ్ సందడి షురూ..


ప్రభాస్ నటించిన పాన్ ఇండియా ఫిల్మ్ 'సలార్- సీజ్ ఫైర్' విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాలలో గ్రౌండ్ బ్రేకింగ్ కలెక్షన్లు సాధించడానికి సిద్ధంగా ఉంది.

ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ 'బాహుబలి'ని అందించిన ఎస్ఎస్ రాజమౌళి 'సలార్' ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫోటోను షేర్ చేస్తూ, 'ప్రైడ్ ఆఫ్ ఇండియన్ సినిమా. ఏఎస్ఎస్ రాజమౌళి నైజంలో ఇండియన్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్ సలార్ ఫస్ట్ టిక్కెట్‌ను టీమ్, నిర్మాత నవీన్ యెర్నేని నుండి కొనుగోలు చేశారు. మైత్రి మూవీస్ ద్వారా నైజాం విడుదల. బుకింగ్‌లు భారీ వేడుకలతో అతి త్వరలో గ్రాండ్‌గా ఓపెన్ అవుతాయి' అని తెలిపారు.

మేకర్స్ షేర్ చేసిన ఫోటోలో రాజమౌళితో పాటు ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రశాంత్ నీల్, మైత్రీ నవీన్ యెర్నేని, హోంబలే ఫిలిమ్స్ అధినేత విజయ్ కిరంగదూర్ ఉన్నారు. హైదరాబాద్ ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య 70 ఎంఎం 7 ఎ.ఎంషో కోసం రాజమౌళి టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ నైజాం అంతటా రికార్డ్ స్థాయి సెంటర్లలో సలార్ రిలీజ్ చేస్తున్నారు. శృతి హాసన్, జగపతి బాబు ఇతర ముఖ్య తారాగణంగా రూపొందిన ఈ చిత్రం ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఆ రెండూ పాన్ ఇండియా ప్రేక్షకుల్ని అలరించే చిత్రాలే..

వైవిధ్యమైన చిత్రాలతో వరుస బ్లాక్ బస్టర్ విజయాల్ని అందుకుంటూ పాన్ ఇండియా ఫేం సంపాదించుకున్నారు హీరో అడివి శేష్. 'హిట్ 2, మేజర్' లాంటి హిట్స్ తర్వాత ప్రస్తుతం ఆయన 'గూఢచారి2', అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రాలతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతున్నారు. నేడు (ఆదివారం) అడివి శేష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.



అడివి శేష్

- ఈ ఏడాది మొత్తం ప్రిపరేషన్‌లోనే గడిచింది. 'గూఢచారి 2'తో పాటు నేను, శ్రుతి హాసన్ కలిసి చేస్తున్న సినిమాకి రైటింగ్, ప్రిపరేషన్ ఇలా చాలా వర్క్ చేశాం. దీంతో ఈ ఏడాది ఒక్క సినిమా కూడా నాది రాలేదు. అయితే 'మేజర్, హిట్ 2' బ్యాక్ టు బ్యాక్ వచ్చినట్లు వచ్చే ఏడాది ఇప్పుడు చేస్తున్న రెండు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ రిలీజ్ అవుతాయి.
- 'మేజర్' సినిమా హిందీలో విడుదలైంది. అలాగే ఇప్పుడు చేస్తున్న సినిమాలు హిందీలో రాబోతున్నాయి. ఇకపై నా సినిమాలన్నీ హిందీలో ఖచ్చితంగా విడుదలవుతాయా లేదా అనేది సినిమాల సబ్జెక్ట్ బట్టి ఉంటుంది. జీ2 చాలా మ్యాసీవ్ ఫిల్మ్. ఐదు దేశాల్లో జరిగే కథ. ఆ స్కేల్ స్పాన్‌కి హిందీ ఆడియన్స్ ఖచ్చితంగా నచ్చుతుందని నమ్మకం ఉంది. శ్రుతి హాసన్‌తో చేస్తున్న సినిమా ప్రోపర్‌గా హిందీ, తెలుగు.. రెండు భాషల్లో సెపరేట్‌గా షూట్ చేస్తున్నాం. కల్చర్ ప్రకారం ప్రతి సీన్ ట్రీట్‌మెంట్ కూడా డిఫరెంట్‌గా ఉంటుంది. నటీనటీనటుల ఎంపికలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తెలుగు, హిందీ .. రెండు భాషలపై పట్టుఉన్న ఆర్టిస్టులను ఎంపిక చేశాం.
- శ్రుతి హాసన్‌తో చేస్తున్న సినిమా వెరీ ఇంటెన్స్ యాక్షన్ లవ్ స్టోరీ. హైలీ ఎమోషనల్ యాంగ్రీ ఫిలిమ్. చాలా న్యూ జోనర్ ఫిల్మ్. ఈ చిత్రంతో షానీల్ డియోని దర్శకుడిగా పరిచయం చేస్తున్నాం. 'క్షణం' షూటింగ్ జరుగుతున్నప్పుడు తను ఒక షార్ట్ ఫిల్మ్ చూపించాడు. అది ఆల్రెడీ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఎంపికైందని కూల్‌గా చెప్పాడు. తనలో అంత ప్రతిభ ఉందా అని సర్‌ప్రైజ్ అయ్యాం. తన లక్ష్యమే దర్శకత్వమని చెప్పాడు. అప్పటినుంచే తనని దర్శకుడి పరిచయం చేయాలని ఫిక్స్ అయ్యాం.
- ఒకప్పుడు బడ్జెట్ పరిమితులు ఉండేవి. ఇప్పుడు నా మార్కెట్ కూడా ఓపెన్ అయ్యింది (నవ్వుతూ). నాపై ఎంత బడ్జెట్ పెట్టడానికైనా నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. ఇదంతా ప్రేక్షకులు అభిమానం, ఆదరణ. వారి ప్రేమ వలనే సాధ్యపడింది. నటుడిగా ఇన్నేళ్ళ జర్నీ ఎక్కడివరకూ వచ్చిందనే దాని కంటే ఆ జర్నీని ఎంత ఆనందిస్తున్నా మనేది ముఖ్యం. ఇప్పటివరకు పరిగెత్తాను. కానీ ఇప్పుడు దేనిపై ఎక్కువ ఒత్తిడి తీసుకోకుండా ఈ ఫేజ్‌ని ఆస్వాదిస్తున్నాను.




తొలిసారి రవితేజ సరసన..

రవితేజ, డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోలో రానున్న తాజా చిత్రానికి సంబంధించి మేకర్స్ ఓ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించనుంది. ఈ చిత్రంతో ఆమె టాలీవుడ్‌లోకి అడుగు పెడుతోంది. మేకర్స్ రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో భాగ్యశ్రీ చాలా గ్లామరస్‌గా వుంది. హరీష్ శంకర్ హీరోయిన్స్‌ని అద్భుతంగా చూపిస్తారు. రవితేజ, భాగ్యశ్రీల క్లాస్, మాస్ కాంబినేషన్ ప్రేక్షకులను అలరించబోతుంది. రవితేజ, హరీష్ శంకర్ ముచ్చటగా మూడోసారి కలిసి చేస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో, ట్రేడ్‌లోనూ చాలా క్రేజ్ ఉంది. పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేయనున్నారు. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.



భాగ్యశ్రీ బోర్సే



హెబ్బా పటేల్, చైతన్యరావు

రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్

ఎస్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ (యుఎస్ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'.

తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత, దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా, కెకెఆర్, బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మించారు. బిగ్ బాస్ సెట్‌లో ప్రత్యేకమైన 'కింగ్' రూమ్‌లో ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హీరో నాగార్జున విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'దర్శకుడు బాల నాకు సుపరిచితుడు. అన్నపూర్ణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌కి డీన్‌గా వ్యవహరించి, హాలీవుడ్ సినీ నిర్మాణ పరిజ్ఞానాన్ని మా విద్యార్థులకు పంచారు. అలాగే మా విద్యార్థులకు, అధ్యాపకులకు ఈ చిత్రంలో అవకాశాలు ఇచ్చాడు. ఈ చిత్ర కథ వినోదాత్మకంగా ఉండటమే కాకుండా సమాజానికి చక్కని సందేశం కూడా ఇవ్వనుంది. కళ్యాణి మాలిక్ పాటలు అద్భుతంగా రొమాంటిక్‌గా వచ్చాయి' అని చెప్పారు. 'నేను లాస్ ఏంజెల్స్‌లో ఉంటూ ఎన్నో హాలీవుడ్ చిత్రాలకి పని చేశాను. కానీ తెలుగు సినిమా చేయాలి అనేది నా కల. అమల, నాగార్జున ప్రోత్సాహంతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేశాను. యూత్‌కి, ప్రేమికులకి మా చిత్రం అద్భుతంగా నచ్చుతుంది' అని దర్శకుడు బాల రాజశేఖరుని చెప్పారు.

ఆమె కళ్ళలో కోపాన్ని చూడండి



శ్రుతిహాసన్

అడివి శేష్ తన అప్ కమింగ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా సినిమా కోసం హీరోయిన్ శ్రుతి హాసన్‌తో జతకట్టనున్నారు.

హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, షానీల్ డియో దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ చిత్రం నుండి శృతి హాసన్ ఫస్ట్ గ్లింప్స్‌ని శనివారం విడుదల చేశారు. అలాగే ఈ సినిమా టైటిల్‌ను ఈనెల 18న అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు. అడివి శేష్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో శ్రుతి హాసన్ పోస్టర్‌ని పంచుకున్నారు. 'ఆమె కళ్లలో కోపాన్ని చూడండి! టైటిల్, ఫస్ట్ లుక్ ఈనెల 18న విడుదల. శ్రుతితో కలిసి పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. బ్యూటీఫుల్ హార్ట్. బ్యూటీఫుల్ సోల్. అద్భుతమైన కెమిస్ట్రీ కోసం ఎదురు చూస్తున్నాను' అని రాశారు.

న్యూ ఇయర్ కానుక..

సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'సర్కారు నౌకరి'. ఈ చిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.

ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి గంగనమోని శేఖర్ దర్శకుడు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్స్‌లో ఈ సినిమా ఘనంగా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

సోషల్ డ్రామా కథతో ఆద్యంతం ఆకట్టుకునేలా ఈ సినిమాను రూపొందించారు దర్శకుడు గంగనమోని శేఖర్. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఆర్కే టెలీ షో బ్యానర్ సిల్వర్ జుబ్లీ ఇయర్ సందర్భంగా ఈ సినిమా నిర్మాణం కావడం విశేషం. ఈ సినిమా రాఘవేంద్ర రావు శైలికి భిన్నంగా ఉంటూనే ఇప్పటి జనరేషన్ అభిరుచులకు తగ్గట్లు ఉంటుందని మేకర్స్ చెప్పారు.

ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్‌తో పాటు టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా కూడా థియేటర్స్‌లో ప్రేక్షకుల్ని ఇలాగే ఆకట్టుకుంటుందని మూవీ టీమ్ ఆశిస్తోంది.



ఆకాష్, భావన

తనికెళ్ల భరణి, రమ్య పొందూరి, సత్య సాయి శ్రీనివాస్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత : కె రాఘవేంద్ర రావు, సినిమాటోగ్రఫీ, రచన, దర్శకత్వం : గంగనమోని శేఖర్, సహనిర్మాత : పరుచూరి గోపాల కృష్ణ రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : కోవెలమూడి మాధవి, సంగీతం : శాండిల్య, నేపథ్య సంగీతం : సురేష్ బొబ్బిలి.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,510	▼	490
22 క్యారెట్లు	57,300	▼	450
కిలో వెండి	79,700	▼	800



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	100
రిటైల్ (లైవ్)	రూ.	122
స్కిన్‌తో	రూ.	177
స్కిన్‌లెస్	రూ.	201

కఠోర వాస్తవాలు వినిపిస్తా



ఓడినా.. ప్రజా తీర్పును గౌరవించరా?

- దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం
- పేపర్ లీకేజీలపై బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసనసభ నుంచి బీఆర్ఎస్ సభ్యులను బయటకు పంపించబోమనీ, ఇక్కడే కూర్చొబెట్టి కఠోర వాస్తవాలు వినిపిస్తామనీ, వారిలో పరివర్తన తెప్పిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదే వారికి శిక్ష అంటూ విన్నవించారు. ప్రజలు ఓడించినా వారిలో మార్పు రావడం లేదన్నారు. ప్రజల తీర్పును గౌరవించడం లేదని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వేరే వారికి బీఆర్ఎస్ అవకాశం ఇస్తుందని ఆశించామని చెప్పారు.ఆ పార్టీ నేతలు చాలా మంది మాజీ మంత్రులు ఉన్నా...ఉప ముఖ్యమంత్రి ఉన్నా...సభలో మాట్లాడే అవకాశం వారికి ఇవ్వడంలేదన్నారు. బీఆర్ఎస్ ప్రజాస్వామిక విలువలకు స్థానంలేదని విమర్శించారు. ప్రజాజీవితంలో అడుగుతాం ...కడుగుతాం అని శ్రీశ్రీ అన్నాడు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం ఎంతో కాలం ఉండబోదని హెచ్చరించారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. ప్రజలు నిఖార్సయిన తీర్పు ఇచ్చినా బీఆర్ఎస్ నేతల్లో మార్పు లేదని ఎద్దేవా చేశారు. ఇనుప కంచెలు బద్దలు కొట్టినం... ప్రజలు బాధలు చెప్పుకునేందుకు వేల సంఖ్యలో వస్తున్నారని గుర్తు చేశారు. దీన్ని బీఆర్ఎస్ భరించలేని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు.ప్రజల చెమట చుక్క వాసన చూడలేక ఆనాడు ప్రగతిభవన్‌కు ప్రవేశం కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి హోంమంత్రి మహమూద్ అలీని ప్రగతిభవన్‌కు అనుమతి లేదంటూ హోంగార్డు ఆపారనీ, మంత్రి ఈటల రాజేందర్‌ను పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించారనీ, దీంతో ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు. గజ్జెకట్టి, గొంగడేసి, తన గళంతో దేశంలోని వంద కోట్ల మందిని ప్రభావితం చేసిన ప్రజా యుద్ధనౌక గద్దరన్నను కూడా లోపలికి రానీయలేదన్నారు. గంటల తరబడి ఆయన్ను ఎర్రటి ఎండలో నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఆపరిస్థితులు ఉండవని వివరించారు.

అసెంబ్లీలోనూ నిరంకుశత్వమే

పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం శాసనసభలోనూ నిరంకుశంగా వ్యవహరించిందని రేవంత్ చెప్పారు. ప్రశ్నించిన వారిని ఈడ్చికెళ్లి బయట పడేశారని చెప్పారు. గవర్నర్ ప్రసంగం సమయంలో లేచి నిలబడిన నాటి సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్ సభ్యత్వాలను నిరంకుశంగా రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నిరసన తెలిపే హక్కును కాలారాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో అమరులైన వారి గురించి ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. వారి కుటుంబాలను పిలిచి బుక్కెడు బువ్వ పెట్టలేదని కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులపై కేసులు ఎందుకు ఎత్తేయలేదని ప్రశ్నించారు. త్యాగాలు చేసిన వారికి ఇచ్చే మర్యాదా ఇదేనా? అని ప్రశ్నించారు. కూతురు ఎంపీగా ఓడిపోతే మాత్రం కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చి పేగు బంధాన్ని నిరూపించుకున్నారని చెప్పారు. కండువా మార్చుకున్న వారికి మంత్రులు పదవులిచ్చి గౌరవించారని చెప్పారు.

కరోనా సమయం లో రెమిడి ఇంజక్షన్‌కు రూ. 2వేలు ఉంటే, రూ. 5వేలకు అమ్ముకుని రూ 450 కోట్లు సంపాదించిన వ్యాపార వేత్తకు రాజ్యసభ ఇచ్చారని విమర్శించారు. డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలోకి దూకిన నళినిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఉద్యమ కారులపై ఇప్పటికీ కేసులు ఎత్తివేయలేదని వివరించారు. కేసీఆర్, ఆ కుటుంబంపై కేసులెన్ని? నిరుద్యోగులు, ఉద్యమకారులపై కేసులెన్ని? అందులో తొలగించినవి ఎన్ని? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. చివరకు ధర్నా చౌక్‌ను కేసీఆర్ సర్కారు కూడా రద్దు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధర్నా చౌక్‌ను పునరుద్ధరించామని ప్రజలకు తెలిపారు. బీఆర్ఎస్ సభ్యులు కూడా కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత స్వేచ్ఛగా ఫోన్లు మాట్లాడగలుగుతున్నామని చెప్పారని వివరించారు.

ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పిస్తాం

ఆరుగ్యారంటీలే కాదు....ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యుని ఇస్తామని సీఎంచెప్పారు. ఆరు గ్యారంటీలకు శాసనసభలో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన వారు గమనించాలని కేటీఆర్‌నుద్దేశించి ఎద్దేవా చేశారు. వాటికి చట్టం చేసే సమయంలో బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ, సీపీఐతోపాటు బయట పక్షాల సలహాలు తీసుకుంటామన్నారు. ప్రతి రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ గ్యారంటీలను వల్లె వేయాలని కోరారు. గవర్నర్ ప్రసంగంపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. అది కాంగ్రెస్ మ్యానిఫెస్టోనే అని వివరణ ఇచ్చారు.గత ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా చేశాయని తెలిపారు.అది తమ ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ అని గుర్తు చేశారు.

రైతుల ఆదాయంపై అబద్ధాలే

తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతుల ఆదాయం పెరిగిందంటూ బీఆర్ఎస్ అబద్ధాలు చెబుతున్నదని రేవంత్ విమర్శించారు. ఒకే అంశాన్ని పదే పదే చెప్పడం ద్వారా అదే నిజమని నమ్మించే ప్రయత్నం చేశారని విమర్శించారు. రైతుల ఆదాయంలో మన రాష్ట్రం 25స్థానంలో ఉందన్నారు. మేఘాలయ రైతుల ఆదాయం కంటే మన రైతులు ఆదాయం తక్కువ ఉందన్నారు. ఎన్‌సీబీఆర్ లెక్కల ప్రకారం 8వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతు బీమా లక్షా 19081మంది క్లెయిమ్ అయిందన్నారు. దీనఇన బట్టి రైతులు ఎంత మంది మరణించారో అర్థం చేసుకోవచ్చనన్నారు. వీటిని ప్రభుత్వం దాచి పెట్టిందన్నారు. రైతులను బతికించేందుకు ప్రభుత్వం సహకరించాల్సిందిపోయి, చనిపోతేనే ఐదు లక్షలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పంట బీమా ఇచ్చి ఉంటే రైతుల ఆత్మహత్యలు జరిగేవి కావన్నారు. రైతు మరణాలకు గత ప్రభుత్వం వెల కట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు, చెరకు, మిరప, సోయాబిన్ వంటి పంటలను నిర్లక్ష్యం చేసిందన్నారు. వరి పండిస్తే ఉరే అంటూ నాటి సీఎం కేసీఆర్ రైతులను బెదిరించారని చెప్పారు. ఆయన ఫామ్‌హౌస్‌లోని 150 ఎకరాల్లో మాత్రం వరి పండించి మిల్లర్ల మెడపై కత్తి పెట్టి క్వింటా 4500లకు అమ్ముకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం, మిల్లర్లు, దళారులు కుమ్మక్కై రైతుల వద్లకు క్వింటా రూ 1400లకు మించి ఇవ్వలేదని విమర్శించారు. రైతులకో న్యాయం, కేసీఆర్‌కో న్యాయమా? అని ప్రశ్నించారు. ఇదేనా రైతు ప్రభుత్వం అని నిలదీశారు.

కాలువల ద్వారా నీరు అందింతే...

విద్యుత్ తలసరి వినియోగంలో మనం రాష్ట్రం మొదటి స్థానంలో లేదని, దీనిపై అన్ని అబద్ధాలు చెబుతున్నారని రేవంత్ విమర్శించారు. కాలువల ద్వారా పంటలకు నీరు పుష్కలంగా అందుతుందని ఇప్పటిదాకా బీఆర్ఎస్ నేతలు చెప్పారని తెలిపారు. కాలువల ద్వారా నీరు అందింతే, లక్షల కోట్లు ఖర్చు పెడితే 19 లక్షలు ఉన్న పంపుసెట్లు... 29 లక్షలకు పంపుసెంట్లు ఎందుకు పెరిగాయన్నారు. సమైక్య పాలనలో అన్యాయం జరిగితే జరిగి ఉండోచ్చు...కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎందుకు అన్యాయం జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. నారాయణ పేట్, కొడంగల్ ఏడారిగా ఎందుకు మారిందో చెప్పాలని డిమాండ్ చేశారు. దక్షిణ తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందని చెప్పారు. మహబూబ్‌నగర్ ఎంపీగా గెలిపించిన ప్రజలను కూడా కేసీఆర్ పట్టించుకోలేదన్నారు.

నిలువనీడలేని నిర్వాసితులనూ నిర్లక్ష్యమేనా?

వరదల్లో ముగినిపోయి నిరాశ్రయులైన ఆలంపూర్ ప్రజలకు ఇండ్లు కట్టిస్తామన్న మాట ఏమైందని రేవంత్ ప్రశ్నించారు. మిడ్‌మానేరు నిర్వాసితులు నేటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం కొట్లాడుతున్నారని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికీ ఆ నిరసనల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపీ సంతోష్‌కుమార్, ఆయన సోదరికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇండ్ల పట్టాలు పొందారని చెప్పారు .కానీ పేదలకు మాత్రం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇసుక లారీలతో తొక్కించి..కేసులు పెట్టి...హింసించి...

వందల లారీల ఇసుక రవాణాతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారమంటూ నేరెళ్ల బాధితులు అడిగితే వారిని రకరకాలుగా హింసించారని రేవంత్ తెలిపారు. లారీలో తొక్కించి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. ఈ దారుణాలు కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో జరిగాయన్నారు. బాధితులను పరామర్శించేందుకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని గుర్తు చేశారు. పదోవతరగతి, ఇంటర్ పేపర్ల లీకేజీతో విద్యార్థులు మరణిస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

డ్రగ్స్ నియంత్రణలో విఫలం

రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణలో బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని రేవంత్ చెప్పారు. ఆ మత్తులో మహిళలపై దారుణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో బాలికపై గంజాయి మత్తులో అత్యాచారానికి పాల్పడ్డారని, దానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. టిఎస్ నాబ్‌ను ఏర్పాటు చేసినా, అది పేపర్ మీదనే ఉందన్నారు. సీవీ ఆనంద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారనీ, 311 మంది సిబ్బందిని అడిగితే, 10శాతం కూడా ఇవ్వలేదన్నారు. బడ్జెట్ రూ 29 కోట్లు అడిగితే ఒక రూపాయి ఇవ్వలేదని వివరణిచ్చారు.

ఇందిరమ్మ రాజ్యమంటే...

ఇందిరమ్మ రాజ్యమంటే ఏంటని బీఆర్ఎస్ సభ్యులు పదేపదే అడుగుతున్నారనీ, 'ఇందిరమ్మ రాజ్యమంటే ... పేదలకు ఇండ్లు కట్టించడం, అసైన్డ్ భూములు, పోడు భూములు పట్టాలు ఇవ్వడం, ఫీజురీయింబర్స్‌మెంట్స్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించడం, ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించడం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ 2500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, రూ. 500లకే గ్యాస్‌సిలిండర్ ఇవ్వడం' అని రేవంత్ చెప్పారు.ఇంకా ఎన్నో ఉన్నాయని, వాటి సందర్భం వచ్చినప్పుడు చెబుతానన్నారు.

ఢిల్లీ నామినేటెడ్ సీఎం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రేవంత్‌రెడ్డి ప్రజలెన్నుకున్న సీఎం కాదనీ, ఢిల్లీ పెద్దలు నామినేట్ చేసిన ముఖ్యమంత్రి అని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కేటీఆర్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని విమర్శించారు. అందులో అసత్యాలు, అభూతకల్పనలు, సత్యదూరాలున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రసంగం వినడానికి తాను సిగ్గుపడుతున్నాననీ, ఇంతటి దారుణమైన ప్రసంగం అసెంబ్లీ చరిత్రలో ఎన్నడూ వినలేదని వ్యాఖ్యానించారు.

వెయ్యి ఎలుకల్ని పట్టి తిని పిల్లి తీర్థయాత్రకు పోయినట్టుగా 10 ఏండ్ల తమ పాలనపై అన్నీ నెట్టేశారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగాన్ని బట్టే వచ్చే ఐదేండ్లు కాంగ్రెస్ పాలన ఎలా ఉంటుందో తమకూ, ప్రజలకూ అర్థమైందన్నారు. పాలకపక్షంలో కూర్చునా..విపక్షంలో కూర్చునా తామేప్పుడూ ప్రజల పక్షమే అని చెప్పారు. తెలంగాణ ప్రజల తరవున గొంతు విప్పుతామన్నారు. తెలంగాణ ఏర్పడకముందు ప్రజాసమస్యలను ఏకరువు పెట్టారు. ఇందిరమ్మ రాజ్యం అంటే గంజికేంద్రాలు, ఎన్‌కౌంటర్లు, ఆకలి చావులా? అని ప్రశ్నించారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే పదవుల కోసం పెదాలు మూసుకున్నది అప్పటి కాంగ్రెస్ మంత్రులు కాదా? అని నిలదీశారు.

'తెలంగాణకు పైసా నిధులివ్వం ఏం చేసుకుంటారో చేసుకోండి' అని అంటే ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. మంత్రుల వ్యాఖ్యలపై స్పందిస్తూ 'మొదటిరోజే మంత్రులు ఉలికిపడితే ఎలా? భయం ఎందుకు? గవర్నర్ ప్రసంగం నిర్మాణాత్మకంగా ఉంటే గతం గురించి ఎందుకు మాట్లాడుతాం?' అని ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వానికి మూడు నెలల సమయం ఇద్దామని తమ నేత కేసీఆర్ సూచించారన్నారు. ఆ తర్వాత ఆ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అవుతుందని కూడా చెప్పారన్నారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు మధ్య 1.85 శాతమే ఓట్ల తేడా ఉందనీ, మిడిసిపాటు సరిగాదన్నారు. తమవైపు ప్రతిపక్షాలతో కలుపుకుని 54 మంది సభ్యులున్నారన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి కల్పించుకుని మాట్లాడుతూ..అచ్చోసిన ఆంబోతులా వ్యవహరించవద్దని సూచించారు. దీనిపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి నోట ఆ మాటలు రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నారైలు నాన్ రిలయబుల్ ఇండియన్స్ అని సీఎం అనటం సరిగాదన్నారు. ఎన్నారైల పట్ల సీఎంకు ఉన్న ప్రేమను ఎన్నారైలు గమనించాలని కోరారు. వందల కోట్ల మంది భారతీయులను కాదని బయటి దేశం వాళ్లను తీసుకొచ్చి అధ్యక్షులను చేసుకున్న దుస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నారైల గురించి మాట్లాడితే ఎట్ల? అని విమర్శించారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే గొప్పలు చెప్పుకోవడానికే వాడుకోవడం సరిగాదనీ, అన్నింటి గురించీ చర్చించాలని కేటీఆర్ అన్నారు. తాను ఒక్కడిని మాట్లాడుతుంటే ఐదుగురు మంత్రులు, సీఎం జోక్యం చేసుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ హయాంలో సాగు, తాగునీటికి దిక్కు లేదు. కరెంట్ అనేది అడ్రస్సే లేదు. నల్లగొండలో ఫ్లోరోసిస్‌తో లక్షన్నర మంది నడుములు వంగిపోతుంటే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా మాట్లాడలేదు. దేవరకొండలో పసిపిల్లల అమ్మకాలు, పాతబస్తీలో మైనార్టీ తీరని బాలికల వివాహాలు, మహబూబ్‌నగర్‌లో గంజి కేంద్రాలు, పాలమూరు నుంచే ప్రతి సంవత్సరం 14 లక్షల మంది వలసలు పోయే వారని' కేటీఆర్ గుర్తు చేశారు. పదేండ్ల గురించే చర్చించాలంటున్నారు..మరి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన గురించి తాము మాట్లాడొద్దా అని ప్రశ్నించారు.

విద్యుత్ రంగంపైనా గవర్నర్ ప్రసంగంలో చాలా అవాస్తవాలు మాట్లాడారన్నారు. వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఆస్తుల విలువలను దాచి అప్పులను మాత్రమే ఎత్తిచూపడం సరిగాదన్నారు. 2009 నుంచి 2013 మధ్యలో 8198 మంది రైతులు కరెంట్ షాకులతో చనిపోయారని తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో పాలమూరు నుంచి వలసలు ఆగిపోయాయనీ, 14 రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చి నాట్లు వేస్తున్నారని వివరించారు. నల్లగొండ జిల్లా ప్రజలకు ఫ్లోరోసిస్ నుంచి విముక్తి కల్పించింది కేసీఆరే అన్నారు.

కేంద్రం కూడా తెలంగాణను ఫ్లోరోసిస్ రహిత రాష్ట్రంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. నేతన్నల ఆత్మహత్యలతో ఉరిసిల్లగా పేరొందిన సిరిసిల్ల తమ ప్రభుత్వ హయాంలో సిరిశాలగా మారిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జాతీయ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం గెలుచుకున్నామన్నారు. బస్సులు ఫ్రీ, బంగారం ఫ్రీ, బండి ఫ్రీ అని కాంగ్రెసోళ్లు గెలిచారనీ, వాటిని నిలబెట్టుకోవాలని సూచించారు. పదేండ్లలో ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేసిన కాబట్టే దేశంలో తెలంగాణ అగ్రగామిగా ఎదిగిందని చెప్పారు. ఐటీఐఆర్ లేకున్నా.కేంద్రంలోని బీజేపీ మోకాలడ్డినా 2022-23 ఏడాదికి 2 లక్షల 41 వేల కోట్లకు ఐటీ ఎగుమతులకు చేరుకున్న తీరును వివరించారు. కాంగ్రెస్ ప్రకటించిన మెగాడీఎస్సీ, జాబ్‌క్యాలెండర్‌పై అతీగతీ లేదని విమర్శించారు.

మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ నుంచి తెచ్చిఇస్తారో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ 40 వేల ఉద్యోగాలు ఇస్తానన్న హామీని ఎలా నెరవేరుస్తాడని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలపై ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారనీ, వాటిని నెరవేర్చి మాకంటే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఫార్మారంగంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో ఎదుగుతున్న తరుణంలో ఫార్మాసిటీని కొనసాగించాలని సూచించారు.

ఎన్ఆర్ఐలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అర్థం కాదు : సీఎం రేవంత్‌రెడ్డి

ఎంత చెప్పినా ఎన్ఆర్ఐగా వచ్చి పదవిలోకి వచ్చిన వారికి ప్రజాస్వామ్య స్ఫూర్తి అర్థం కాదని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 51 శాతం వాళ్లే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని గుర్తెరుగాలని సూచించారు. ప్రభుత్వ విధానాలపై సహేతుకంగా విశ్లేషించాలనీ, సలహాలు, సూచనలు చేయాలని హితబోధ చేశారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే నిరసనలు, ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయాలిగానీ ఇలా మాట్లాడటం సరిగాదన్నారు. కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారన్నారు.

ఎమ్మెల్యే కాకముందే హరీశ్‌రావును మంత్రిని చేసిందీ కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. పోతిరెడ్డి పాడు విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే ఆ జిల్లా ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి నాయిని నర్సింహారెడ్డి సైలెంట్‌గా ఉంటే కృష్ణా జలాల కోసం కొట్లాడిందీ తమ పార్టీ నేత పీజేఆర్ అని గుర్తుచేశారు. చీమలు పెట్టిన పుట్టలో పాము దూరినట్టుగా మహేందర్‌రెడ్డి పార్టీని బలోపేతం చేస్తే ఎన్ఆర్ఐ మేనేజ్‌మెంట్ కోటాలో కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని విమర్శించారు. కేకే మహేందర్‌రెడ్డికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. 2014 నుంచి లోతుపాట్లపై గురించి చర్చిస్తామంటే తమకు అభ్యంతరం లేదన్నారు. పిల్లిశాపనార్థాలకు ఉట్టి తెగపడదన్నారు.

కేటీఆర్‌కు భట్టి చురకలు

కేటీఆర్ స్పీచ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జోక్యం చేసుకుంటూ..'ప్రభుత్వం మారింది. ప్రజలు అత్యంత విస్పష్టమై తీర్పు ఇచ్చారు. ఇంకా మారకపోతే ఎట్లా? ప్రజాస్వామ్యయుత సభను నడుపుకుందాం. ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇస్తే తీసుకుంటాం.

తొలిరోజే దాడితో ప్రారంభించారు. సమాధానం చెప్పే స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ వ్యవస్థను ధ్వంసం చేశారు. దానిపై రివ్యూ చేస్తున్నాం. లెక్కలు తీస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ ద్వారానే అందించే నీళ్లను తాగుతున్నారు. ' అంటూ చురకలంటించారు. సబ్జెక్టు మీదనే మాట్లాడాలనీ, గతంలోకి వెళ్లొద్దని శాసనసభవ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కేటీఆర్‌కు సూచించారు.

ఛీసీఐ

వ్యాపారుల పత్తి కొంటున్న సీసీఐ

రైతులు తెచ్చిన పత్తిని కొనాల్సిన సీసీఐ అధికారులు వ్యాపారుల పత్తిని కొనుగోలు చేస్తున్నారు. సాగు చేసిన రైతులు పండించిన పత్తిని తీసుకుని మార్కెట్‌కు వస్తున్నారు. వారి పేరిట సాగు వివరాలు ఆన్‌లైన్‌లో తక్కువ నమోదైందని నిరాకరిస్తున్నారు. దీంతో వ్యాపారులు కొంత మంది బినామీ రైతుల పేర్లు ముందే నమోదు చేయించుకున్నారు. క్వింటాల్ పత్తికి కనీస మద్దతు ధర రూ.7020 సీసీఐ కొంటుంది. బినామీ రైతుల పేరిట వ్యాపారులు లారీల కొద్దీ పత్తిని తెచ్చి సీసీఐకి అమ్ముతూ అదనపు ధర పొందుతున్నారు. ఇదే వ్యాపారులు రైతుల నుంచి క్వింటాల్‌కు రూ.6300కు కొనుగోలు చేస్తున్నారు. అదే పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చి అదనంగా వెయ్యి రూపాయల లాభం పొందుతున్నారు. వ్యాపారులు బినామీ రైతుల పేరిట పత్తిని తెచ్చి అమ్ముతుంటే మార్కెట్ అధికారులు, సీసీఐ అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. అందరూ కుమ్మక్కై రైతుల్ని దోపిడీ చేస్తున్నారు. హత్నూర, సదాశివపేట, అందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్, నర్సాపూర్, గజ్వేల్, చేర్యాల, తూప్రాన్, దుబ్బాక, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో పత్తి కొనుగోళ్లలో సీసీఐ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కాస్త ఛీసీఐగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాల్సిన సీసీఐ.. వ్యాపారులకు మద్దతు ధరిచ్చి కొంటోంది. పంటల సాగు సర్వే రిపోర్టులను అధికారులు ఇష్టారాజ్యంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల రైతులు తమ పత్తిని సీసీఐ కేంద్రాల్లో అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. వ్యవసాయ అధికారులు, సీసీఐ, వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతుల్ని నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆరు గాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వీలులేక అడ్డికిపావుసేరు తీరున అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి కంటే పత్తి పంట అధికంగా సాగవుతోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో సంగారెడ్డి జిల్లాలో 348946 ఎకరాల్లో, మెదక్ జిల్లాలో 50 వేల ఎకరాల్లో సిద్దిపేట జిల్లాలో 355000 ఎకరాల్లో పత్తి సాగైంది. మూడు జిల్లాల్లోనూ పత్తిని ఏరి అమ్ముకుంటున్నారు. వ్యవసాయ మార్కెట్లు, జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేస్తున్నారు. వర్షాలు సంమృద్ధిగా కురిసినందున పత్తి దిగుబడులు ఆశించిన మేరకు వచ్చాయని రైతులు చెబుతున్నారు. ఎకరాకు కనిష్టంగా 8 క్వింటాళ్ల గరిష్టంగా 11 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటు దిగుబడి సుమారుగా 60 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడులు మార్కెట్‌కు వస్తాయని మార్కెటింగ్ శాక అంచనా వేసింది.

పంట సాగు సర్వేలో తప్పిదాలు

ఖరీఫ్ సీజన్‌లో ఏఏ పంటలు ఎన్ని ఎకరాల్లో సాగవుతున్నాయనే వివరాల్ని సేకరించేందుకు వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయిలో సర్వే చేసింది. జిల్లా, మండల వ్యవసాయాధికారులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఒక్క రైతు పొలాలకు వెళ్లి ఏఏ రకం పంట.. ఎన్నిక ఎకరాల్లో సాగు చేశారనే వివరాల్ని సేకరించారు. ఫొటోలు తీశారు. సర్వే వివరాల్ని మండలాలు, గ్రామాల వారిగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా సర్వే వివరాల్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలోనే పెద్ద ట్విస్ట్ ఉంది. పత్తి పంట సాగు చేసిన రైతుల పేరిట వాస్తవ ఎకరాల్ని కాకుండా తక్కువ నమోదు చేశారు. ఎందుకంటే ఆ రైతులు సీసీఐ కేంద్రాలకు పత్తిని తెచ్చి అమ్ముకుంటే వ్యాపారుల నుంచి పత్తిని కొనుగోలు చేయడం వీలుకాదు. అందుకే సర్వే రిపోర్టును ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడే వాస్తవ రైతులు సాగు చేసింది తక్కువ చూపి సాగు చేయని వ్యాపారుల బినామీ రైతుల పేరిట ఎక్కువ సాగు అయినట్టు చూపారు. ఎందుకంటే వ్యవసాయ శాఖ సర్వే చేసిన నివేదికను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆ రిపోర్టును మార్కెటింగ్ శాఖకు ఇవ్వాలి. సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేసే సమయంలో మార్కెటింగ్ శాఖ అధికారులు.. ఆన్‌లైన్‌లో రైతుల పేరిట ఎన్ని ఎకరాలుంటే అందులో పండిన పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తారు. ఎకరాకు కనీసం 12 క్వింటాళ్ల వరకు సీసీఐ కొనుగోలు చేసే అవకాశముంది. అధికారుల తప్పుడు లెక్కల వల్ల నిజమైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహరావు, ఎఈఓ బృందం సర్వే చేసింది. ఆ గ్రామానికి చెందిన సంగారెడ్డిగారి మాణిక్‌రెడ్డి 4 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఆయన భార్య పేరిట ఉన్న 2 ఎకరాల్లోనూ పత్తి సాగు చేశారు. వీరిద్దరి రైతులు సాగు చేసిన పత్తి పైరును స్వయంగా జిల్లా వ్యవసాయ అధికారి సర్వే చేసి రాసుకున్నారు. తీరా పత్తిని తీసుకుని సదాశివపేట మార్కెట్‌కు పోతే.. వ్యవసాయ శాఖ వెబ్‌సైట్‌లో మాణిక్‌రెడ్డి పేరిట కేవలం ఐదు గుంటల భూమిలోనే పత్తి సాగు చేసినట్టు ఉంది. దీంతో పత్తిని సీసీఐ కొనుగోలు చేయడానికి నిరాకరించింది. దీంతో ఆ రైతు పత్తిని తిరిగి ఇంటికి తీసేకెళ్లాడు. రెండు వేలు ట్రాక్టర్ కిరాయి నష్టపోయాడు. ఇలానే చాలా మంది రైతుల సాగు వివరాల్ని తక్కువ నమోదు చేయడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేస్తున్నారు. మార్కెట్‌కు తెచ్చిన పత్తిని సాగు వివరాలు లేవని నిరాకరించడంతో అంత దూరం తీసుకెళ్లిన పత్తిని ఇంటికి తీసుకురాలేక అక్కడే తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. సీసీఐ కొనుగోలు కేంద్రాల పక్కనే గుజరాత్, మహారాష్ట్రకు చెందిన వ్యాపారులు, స్థానిక దళారులు కొనుగోలు కేంద్రాలు పెట్టారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.

పత్తికి మద్దతు ధర ఇవ్వాలి

రైతులు తెచ్చిన పత్తిని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి. సీసీఐ, పత్తిమిల్లు యజమానులు, వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతుల్ని దోపిడీ చేస్తున్నారు. రైతుల నుంచి వ్యాపారులు రూ.6300కే కొనుగోలు చేసి అదే పత్తిని సీసీఐకి మద్దతు ధరకు అమ్ముకుంటున్నారు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నా మార్కెటింగ్ అధికారులు, తప్పుడు తూకం వేస్తున్నా తూనికలు కొలతల అధికారులు తనిఖీలు చేయట్లేదు. పత్తి రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చి తెచ్చిన పత్తిని ఎలాంటి షరతుల్లేకుండా కొనాలి.

యాదవ్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

అదానీ చేతికి 'ఐఎఎన్ఎస్' న్యూస్ ఏజెన్సీ

- మెజారిటీ వాటా స్వాధీనం



న్యూఢిల్లీ: భారత మీడియా కార్పొరేట్ గుత్తాధిపత్యంలోకి వెళ్లిపోతో ంది. అంబానీ, అదానీలు పోటా పోటీ గా కొనుగోళ్లు చేస్తున్నాయి. అదానీ గ్రూపు మీడియా రంగంలో తాజాగా ఐఎఎన్ఎస్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ న్యూస్ ఏజెన్సీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేసి స్వాధీనం చేసుకుంది. ఇదే విషయాన్ని అదాని ఎంటర్‌ప్రైజెస్ శనివారం రెగ్యులేటరీ సంస్థలకు వెల్లడించింది. గతేడాది మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే క్వింటిలియన్ బిజినెస్ మీడియాను కొనుగోలు చేసి మీడియా రంగంలోకి ప్రవేశించిన అదాని.. ఇటీవల ఎన్‌డిటివిని ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఎన్‌డిటివిలోని 65 శాతం మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది. తాజాగా అదానీ గ్రూప్‌నకు చెందిన ఎఎంజి మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా 50.50 శాతం వాటాను కొనుగోలు చేసింది. కాగా.. ఎంత మొత్తానికి ఈ వాటాను స్వాధీనం చేసుకున్న విషయం వెల్లడించకపోవడం గమనార్హం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐఎఎన్ఎస్ ఆదాయం రూ.11.86 కోట్లుగా నమోదయ్యింది. తాజా ఒప్పందంతో ఇకపై ఐఎఎన్ఎస్ కార్యకలా పాలు, నిర్వహణ వ్యవహారాలను ఎఎంఎన్ఎల్ చూడనుంది. ఆ సంస్థలో కొత్త డైరెక్టర్లను నియమించనుంది. మరోవైపు డిస్నీ ఇండియాను స్వాధీనం చేసుకోవడానికి ముకేష్ అంబానికి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ వేగంగా కసరత్తు చేస్తోంది. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, డిస్నీ హాట్‌స్టార్ ఇండియా సంస్థల విలీనానికి సంబంధించి చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై ఇరు సంస్థలు ఓ అవగాహనకు రాగా.. వచ్చే ఏడాది జనవరి నాటికీ విలీన ప్రకటన వెలువడే అవకాశం ఉందని రిపోర్టులు వస్తోన్నాయి. ఒప్పందం ఖరారు అయితే డిస్నీలో రిలయన్స్ వాటా 51 శాతానికి చేరుకుంటుంది.

స్వేచ్ఛా వాయువులు పీల్చే తెలంగాణ కావాలి

- ఎవరు తప్పు చేసినా ఎత్తిచూపుతాం : సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

స్వేచ్ఛా వాయువులు పీల్చేలా 'స్వేచ్ఛ తెలంగాణ' కావాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. అందరికే మాట్లాడే స్వేచ్ఛను కల్పించాలని కోరారు. బంగారు పంజరం నుంచి బయట పడినట్టు ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. విల్‌పవర్, ప్లానింగ్, చిత్తశుద్ధి ఉంటేకాంగ్రెస్ హామీల అమలు సాధ్యమేనని తెలిపారు. అధికార, ప్రతిపక్షం ఎవరూ తప్పు చేసినా తాము ఎత్తిచూపుతామన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడబోమంటూ బీఆర్ఎస్ సభ్యులను హెచ్చరించారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో జరిగినది క్వాలిటీ చర్చ కాదన్నారు. బడ్జెట్, పద్దులపై ఒకే రోజులో చర్చను పూర్తి చేశారని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను పరిరక్షించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఆశా,అంగన్‌వాడీ, హమాలీలు, ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ నోటిఫికేషన్ నేపథ్యంలో కొత్తగా అర్హులైనవారికి కూడా అవకాశం కల్పించాలన్నారు. హమాలీలు, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులకు కూడా పెన్షన్ ఇచ్చే పద్ధతిని ఇచ్చేందుకు ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలనీ, పెన్షన్, కొత్త రేషన్ కార్డులను ప్రారంభించాలనీ, కౌలు రైతులను పరిగణలోకి తీసుకుని రైతు స్కీములను అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో ఐటీహబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీతారామ ప్రాజక్టు 18 ఏండ్లు అయినా పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. ఇప్పటి వరకు ఆగిన ప్రాజెక్టు దశలవారీగా పూర్తి చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే, ఇంకా ఏమీ అమలు కాకముందే ప్రజల్లో ఆనంద భావన కనిపిస్తోందని చెప్పారు. ఎప్పుడైనా, ఎక్కడైనా బంగారం, హంసతూలికల పాన్పులను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు మాత్రం స్వేచ్ఛనే కోరుకుంటారన్నారు. తలసరి ఆదాయంతోపాటు అనేక ర్యాంకింగ్ నంబర్ వన్ ఉన్న సౌభాగ్య తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఎందుకు వేతనాలు ఇవ్వలేక పోయారని బీఆర్ఎస్‌ను నిలదీశారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రశ్ననే ప్రగతికి మూలం : జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజలు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని, ప్రశ్ననే ప్రగతికి మూలం అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు అన్నారు. ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రాష్ట్రస్థాయి వర్క్‌షాప్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు కన్వీనర్ రాజ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో నవంబర్ 7 నుంచి ఫిబ్రవరి 28 వరకు సైన్స్ ఎగ్జిబిషన్‌లను జాతీయ శాస్త్రీయ దృక్పథంతో నిర్వహిస్తున్నారన్నారు. నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా పోస్టర్లు రిలీజ్ చేసి 60 సదస్సులు నిర్వహించారని తెలిపారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నేర్పిస్తారన్నారు. ప్రజలలో శాస్త్రీయ బలాన్ని పెంపొందించడం ప్రశ్నించే తతత్వాన్ని అలవాటు చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతి విషయాన్నీ బట్టీ పట్టడం కాకుండా పూర్తిగా అన్వేషించి అర్థం చేసుకోవాలని చెప్పారు. సైన్స్‌ను మార్కుల కోసం కాకుండా ప్రయోగాలతో నేర్చుకోగలిగితే సులభంగా అర్థమవుతుందన్నారు. నిత్యం జీవిత ఘటనలలోంచి సైన్స్ సూత్రాలను తెలుసుకోవడం విద్యార్థులు లక్ష్యంగా మార్చుకోవాలని సూచించారు. అందుకోసం జనవిజ్ఞాన వేదిక శిక్షణ అందిస్తుందన్నారు.

'ఇండియా' ఫుల్‌ఫామ్ ఏమిటి?

బీహార్‌లో ఉపాధ్యాయ నియామక పరీక్షలో ప్రశ్న

పాట్నా : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల నియామక పరీక్షలో ప్రశ్నపత్రం వివాదాన్ని రేకెత్తించింది. దేశంలోని ప్రతిపక్ష పార్టీల కూటమి 'ఇండియా' పూర్తి రూపం (ఫుల్ ఫామ్) ఏమిటి?అని ప్రశ్నించింది. బీపీఎస్సీ నిర్వహించిన టీచర్ల రిక్రూట్‌మెంట్ పరీక్ష రెండో దశ జనరల్ స్టడీస్ ప్రశ్నపత్రంలో ఈ ప్రశ్న ఎదురైంది. దీంతో ఈ ప్రశ్న ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా) పేరుతో బీజేపీ వ్యతిరేక పార్టీలు కలిసి ఈ ఏడాది జులైలో కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే.రాబోయే 2024 లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)ని ఓడించడమే ఈ 'ఇండియా' కూటమి ప్రాథమిక లక్ష్యం.

7,094 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి

- ఎంహెచ్ఎస్ఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 7,094 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు శనివారం మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్ బీ) ప్రకటన విడుదల చేసింది. 5,204 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్ జారీ చేసిన బోర్డు పరీక్షను కూడా నిర్వహించింది. ఫలితాలను వెల్లడించాల్సి ఉంది. గత ప్రభుత్వ హయంలోనే 1,890 పోస్టులను ఆర్థికశాఖ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 5,204తో కలిపి మొత్తం 7,094 పోస్టులను భర్తీ చేయనున్నారు.

'మ్యాన్‌హోల్ కవర్ మార్చాలి'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

మలక్‌పేట్ డివిజన్ పరిధిలోని డ్రైనేజీ మ్యాన్ హోల్ కవర్ మార్చాలని ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్ షఫీ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ కోటి నుండి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే రహదారిపై ప్రమాదాలు జరగకుండా చూడాలని, రోడ్డు సమాంతరం కవర్ చేయాలని అధికారులను కోరారు. మ్యాన్ హోల్ కవర్ లోపలికి దిగడంతో గత సంవత్సరం నుండి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులకు ప్రమాదాలు అయ్యే అవకాశం ఉందన్నారు. సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్పొరేటర్ వెంట స్థానిక నాయకులు, పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉప్పల ఫౌండేషన్



నవతెలంగాణ - నాగోల్

కుల మతాలకతీతంగా పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల్ ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. సిద్దిపేటకు చెందిన బుడిగే భవాని వివాహం కోసం ఆమె బంధువులు సహాయాన్ని కోరుతూ శనివారం నాగోలులోని ఉప్పల శ్రీనివాస గుప్తను ఆయన స్వగృహంలో కలిశారు. స్పందించిన శ్రీనివాస్ గుప్త వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నాడు. తర్వాత మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులతో పాటు 100 కిలోల బియ్యాన్ని కూడా అందించి, చేయూత నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు రజిత, పెళ్లికూతురు బుడిగ భవానీలు తదితరులు పాల్గొన్నారు.

నేటితరం యువతకు అందించే ఆస్తి ఆరోగ్యమే



- డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

నేటితరం యువతకు అందించే ఆస్తులు ఏవైనా ఉన్నాయంటే అది ఆరోగ్యమే అని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన మాస్టర్ చెఫ్ డే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు వారి తల్లిదండ్రుల సహాయంతో పౌష్టిక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తయారు చేసి అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమతుల్య ఆహారం తీసుకుంటే ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చు అని అన్నారు.

పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటే చిన్నారుల ఎదుగుదల, మానసిక వికాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు చిన్నప్పటినుండే పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం జడ్జిల పర్యవేక్షణలో చిన్నారుల పోటీని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, హెడ్ మిస్టరీస్ యోగేశ్వరి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినతి పత్రాలను పరిశీలిస్తున్న సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఈ ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వలు డివిజన్లలో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి పలువురు కాలనీవాసులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన నివాసంలో వినతి పత్రాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి..వారికి తగు సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఇంకా మిగిలిపోయిన పనులను దశలవారీగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అలాగే కొన్ని కాలనీల యందు కొన్ని సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజీ లైన్స్ సరిపోక డ్రైన్స్ నిండి రోడ్డు మీద ప్రవహిస్తున్నాయన్నారు. నూతన డ్రైన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో దాదాపు 90 శాతం మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. రాబోయే రోజుల్లో శివారు ప్రాంతాల్లో ఉన్న వారికి మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.



రోడ్లు, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తా..

నూతన సీసీ, బీటీ రోడ్లు ఎక్కడెక్కడ అవసరం ఉందో తెలుసుకొని, రోడ్లు వేస్తామన్నారు. అలాగే లో వోల్టేజ్ సమస్యలు గుర్తించి, నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ నందు ఆనంద్ నగర్ చౌరస్తా నుంచి ఇందు అరణ్య పోయే రహదారి చాలా ఇరుకుగా ఉందన్నారు. ఆ రోడ్డును వెడల్పు చేసి, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. సరూర్ నగర్ పోస్టాఫీస్ దగ్గర, అలాగే సరూర్ నగర్ గాంధీ బొమ్మ వద్ద, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద, కొత్తపేట ఒమిని హాస్పిటల్ దాటాక కొత్తపేట గ్రామానికి పోయే రహదారి వద్ద తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయన్నారు. త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని తెలిపారు.



శివాలయ పునర్నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

మండల పరిధిలోని గౌరెల్లి గ్రామంలో శివాలయ పునర్నిర్మాణానికి శనివారం సర్పంచ్ తుడుం మల్లేష్ రూ.1,01, 116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో గౌరెల్లి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. అభివృద్ధిలో భాగంగానే దేవాలయం అభివృద్ధికి తన వ్యక్తిగతంగా విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నిరుడు యాదగిరి, ఉపాధ్యక్షులు కొత్త అల్లాజీ, కుంట భాస్కర్, మన్నయ్య తుడుం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వైన్స్‌ను తరలించాలని ధర్నా



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వైన్స్ షాప్‌ను వెంటనే ఇక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేస్తూ ఆయా కాలనీల్లోని మహిళలు శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న తమ కాలనీలలో వైన్స్‌ను ఏర్పాటు చేయడం వలన మహిళలకు రక్షణ కరువవుతుందని, దీంతో పాటు పోకిరీల ఆగడాలు కూడా పెరిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ బస్ స్టాప్‌కు అతి సమీపం లో వైన్స్ దుకాణం ఉండటంతో రాత్రివేళలో బస్ స్టాప్‌కు చేరుకోవాలన్నా ఇబ్బందికరంగానే ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, తమ కాలనీలో ఏర్పాటు చేసిన వైన్స్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని జైపూర్ కాలనీ మహిళలు డిమాండ్ చేశారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి



- బయో ఇటెక్ సంస్థ ఉపాధ్యక్షుడు మచ్చ చంద్రశేఖర్



నవతెలంగాణ - మీర్ పేట్

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని బయో ఇటెక్ సంస్థ ఉపాధ్యక్షుడు మచ్చ చంద్రశేఖర్ అన్నారు. బాలాపూర్ చౌరస్తాలోని శ్లోక ది స్కూల్‌లో సంపూర్ణ జ్ఞాన్ పేరుతో సైన్స్ ఫెయిర్(విజ్ఞాన ప్రదర్శన)ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, మనిషి శరీర భాగాల పని తీరు తదితర అంశాలపై ప్రదర్శనలను తయారు చేశారు. ఈ ప్రదర్శనలను చంద్రశేఖర్ పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులచే ఇలాంటి ప్రదర్శనలు చేయించి, ప్రోత్సహిస్తే.. భవిష్యత్‌లో శాస్త్రవేత్తలు అవుతారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనలను గమనిస్తూ, సృజనాత్మకతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ దీప, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ సందర్భంగా
సమీక్షా సమావేశం



నవతెలంగాణ - చైతన్యపురి

రంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామరావు శనివారం రంగారెడ్డి జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీస్ ఉన్నతాధికారులు, న్యాయవాదులతో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని కోర్టులలో ఉన్న పెండింగ్ కేసుల గురించి వాకబు చేశారు. అలాగే సాధ్యమైనంత ఎక్కువ కేసులు ఈ లోక్ అదాలత్‌లో డిస్పోసల్ చేయాలి అని అన్ని కోర్టు జడ్జిలకు, పోలీస్‌లకు సూచన చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్, జనరల్ సెక్రెటరీ మాధవ రెడ్డి, న్యాయవాదులు సత్యనారాయణ, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

'పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి'

- ఘనంగా ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి విద్యార్థులు పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి ప్రొ.కే.వీ.ఆర్.కే.సుబ్రమణ్యం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్‌లోని ప్రముఖ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ ఎంవీఎస్ఆర్ కళాశాల స్థాపించి 42 వసంతాలు పూర్తికావడం, ప్రతి ఏడాది డిసెంబర్ మూడవ శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకుంటామన్నారు. తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ డా. కనకదుర్గ మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా ఎంవీఎస్ఆర్ పూర్వ విద్యార్థులు వివిధ కంపెనీలలో, వివిధ హోదాలలో, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్నారని కొనియాడారు. కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ ప్రొ.యస్వీయస్ మూర్తీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకొని కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారని హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్లేస్మెంట్స్ అండ్ అడ్మిషన్స్ ప్రొ.ప్రసన్నకుమార్, వివిధ డిపార్ట్మెంట్‌లకు చెందిన హెచ్‌ఓడీలు, ప్రొ.సూర్యనారాయణ, ప్రొ. కామేశ్వరరావు, ప్రొ.గోపాలక్రిష్ణ , ప్రొ.శ్రీనివాస్ శర్మ ప్రొ.డీవియం చారి, ప్రొ. పమశ్శివాయ, కళాశాల పూర్వ ఆచార్యులు ప్రొ.అచ్యుతరావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రొ. కేవీఆర్కే సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ప్రొ.బొడ్డుపల్లి జానయ్య, వైస్ ప్రెసిడెంట్ ప్రొ. యస్వీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.కోట్ల నిధులతో అభివృద్ధి చేశాం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

కోట్లాది రూపాయల నిధులతో అనేక సంక్షేమ పథకాలు అమలు, బడంగ్‌పేట్‌ను ఎంతో అభివృద్ధి చేశామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 24, 25వ డివిజన్లలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలిత కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వాహనదారులకు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో రామిడి సురకర్ణ రెడ్డి, రామిడి వీరకర్ణా రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పూజలో మేయర్ పారిజాత..

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడ గ్రామంలోని చిప్ప వెంకటేశం గార్డెన్స్‌లో శనివారం అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి.. కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌లతో కలిసి అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గట్టు బాలకృష్ణ, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలి



- కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నాదర్‌గుల్ గ్రామంలోని 27వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం విద్యుత్ శాఖ ఇంజాపుర్ ఏడీకి విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 27వ డివిజన్ పరిధిలో ఇంటి నిర్మాణాలు పెరిగాయన్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరగడం వలన లో ఓల్టేజ్ తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావునా అదనంగా 100 కే.వి. ట్రాన్స్ పార్మర్లను మంజూరు చేసి ఏర్పాటు చేయాలని కోరారు.

'స్వయం ఉపాధితో యువత రాణించాలి'



నవతెలంగాణ - సంతోష్ నగర్

స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని యువత రాణించాలని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. మలక్‌పేట్ నియోజకవర్గం చాదర్‌ఘాట్ పరిధిలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ఎండి మిర్జా బిల్డర్స్ అండ్ డెవలపర్స్ కార్యాలయాన్ని నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సోహిల్ మీర్జా, మతీన్ ఖాన్, సల్మాన్ ఖాన్, మహమ్మద్ నయీం, షేక్ ఇబ్రహీంలు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి, ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వారు ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, సభ్యులు పాల్గొన్నారు.

'విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ- సంతోష్ నగర్

యువత బంగారు భవిష్యత్, సమాజాభివృద్ధి విద్యతోనే సాధ్యం అని మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పి శ్రీనివాసరావు, సెక్రెటరీ ఎం. కృష్ణ కుమార్ అన్నారు. మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో (ఎంఈసిఎస్) 2023 పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోశాధికారి జె.సుధాకర్, ఎంఈసీఎస్ ప్రిన్సిపాల్ డా.డి.హనుమంతరావుతో కలిసి డాక్టర్ కె.పి శ్రీనివాసరావు, సెక్రెటరీ ఎం.కృష్ణ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూర్వ విద్యార్థుల మీట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం విభిన్న జీవిత రంగాలలో అద్భుతమైన విజయాలు సాధించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. మ్యూజిక్ క్లబ్ ఆఫ్ నిర్వహించిన సంగీత కచేరీతో ఈవెంట్ ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మెన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గాభవాని నగర్‌లో శనివారం విజయ దుర్గా దేవి ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ సామ రంగారెడ్డి, వైస్ చైర్మన్ రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి, ట్రెజరర్ యాదగిరి రెడ్డిలను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారాలతో ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లట్టుపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకట్, నిషి కాంత్ రెడ్డి, విటలేష్, తిరుమల్ రెడ్డి, బద్రి రావు, సురేందర్, శ్రీనివాస్ గౌడ్, కుమార్, శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నర్సిరెడ్డి, శేషి, లక్ష్మారెడ్డి, యాదగిరి రెడ్డి, యశ్వంత్, రత్నమాచారి, మురళీధర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘుమా రెడ్డి, దామోదర రెడ్డి, కృష్ణయ్య, శంకర్, కృష్ణ, సుధాకర్, అనిల్, విజయలక్ష్మి, వెంకటరెడ్డి, రాజేంద్ర యాదవ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | డిసెంబర్ 17, 2023 | www.navatelangana.com

ఎల్లారెడ్డి గూడలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి శనివారం ఎల్లారెడ్డి గూడ గ్రామంలోని వివిధ బస్తీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మిషన్ భగీరథ, సీసీ రోడ్లు, శ్మశాన వాటిక, ఇతర సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వారి వెంట గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నియోజకవర్గ మైనార్టీ క్రిస్టియన్ కో -ఆర్డినేటర్‌గా చంద్రయ్య



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గ మైనార్టీ క్రిస్టియన్ కోఆర్డినేటర్‌గా మం డలంలోని కోట్‌మర్పల్లి గ్రామానికి చెందిన ఏ చంద్రయ్య (అలియాస్ ఏలి యా) నియమితులయ్యారు. శనివారం శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని చంద్రయ్య అందుకున్నారు. స్పీకర్‌గా నియమితులైన ప్రసాద్ కుమార్‌ను కోట్‌మర్పల్లి కాంగ్రెస్ నాయకులు శా లువా పూలమాలతో సత్కరించారు. వికారాబాద్ నియోజకవర్గం మైనార్టీ క్రిస్టియన్ కోఆర్డినేటర్‌గా నియమితులైన చంద్రయ్య స్పీకర్‌కు సహకరిం చిన నాయ కులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకు లు రాములు యాదవ్, రాష్ట్ర ఉపకులాల అధ్యక్షులు అనంత్ రామ్, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్య దర్శి మ హేందర్, జలీల్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు నగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సీసెల్ అధ్యక్షులు పత్రి కుమార్ శనివారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతక్కకు పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. వారివెంట కిరణ్, శ్రీనివాస్‌గౌడ్, మధు, నవీన్, తదితరులున్నారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో

అధిక దిగుబడులు సాధించాలి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్
- పిచికారీ డ్రోన్ పనితీరు పరిశీలన



నవతెలంగాణ-శామీర్‌పేట

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, మేలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించి ఆర్థిక పరిపుష్టి పొందాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ రైతులకు సూచించారు. శనివారం శామీర్ పేట మండలం బొమ్మరాసిపేటలో శనివారం వ్యవసాయ పొలాల వద్ద ఎరువు మందుల పిచికారి డ్రోన్‌ను ఫ్యాక్ట్ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ హాజరై పిచికారీ డ్రోను పనితీరును పరిశీలించారు. పిచికారీ డ్రోను పనితీరును ఫ్యాక్ట్ కంపెనీ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఫ్యాక్ట్ కంపెనీ వారు డ్రోను పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఏఓ వెంకట్రాంరెడ్డి, ఏఓలు రమేష్, ఆసీయాబేగం, హెచ్ఓ రేణుక, ఏఈఓ రవి, రైతులు రవికిరణ్ రెడ్డి, శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల అవినాష్‌రెడ్డి తెలం గాణ శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఎన్నుకున్న సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పూలబోకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడు తూ.. సీఎం రేవంత్ రెడ్డి, ప్రసాద్ కుమార్ ను స్పీకర్‌గా ఎన్నుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, బలవంత్‌రెడ్డి, సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆహ్లాదాన్ని పంచేలా పార్కును సుందరీకరణ



- జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

పచ్చని చెట్లతో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా పార్కును సుందరంగా తీర్చిదిద్దుతున్నామని మేయర్ మేకల కావ్య అన్నారు. హెచ్ఎండీఏ ప్రత్యేక నిధులు రూ.40లక్షలతో చెన్నాపురంలోని పట్టణ ప్రకృతివనంలో పార్కు సుందరీకరణ పనుల ఏర్పాట్లను శనివారం మున్సిపల్ కమిషనర్ రామలింగంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. కార్పొరేషన్ ప్రజలు సేదాతీరేందుకు పార్కును అత్యద్భుతంగా మార్చుతున్నామని తెలిపారు. జవహర్‌నగర్ దశాబ్దాల కల శాశ్వతంగా నెరవేరబోతుందని అన్నారు. పార్కు సుందరీకరణ పనుల్లో అలసత్వం ప్రదర్శించరాదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మాధవచారి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సందీప్, శానిటరీ సూపర్‌వైజర్ కృష్ణప్ప, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఈఈ వరుణ్ కుమార్‌పై

దాడిని ఖండించిన ఇంజినీర్స్ సంఘాలు

- రాష్ట్ర వ్యాప్తంగా సర్కిల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గద్వాల జిల్లా మానపాడు శివారులోని ఆర్టీఎస్ మెయిన్ కాల్వ వద్ద నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వరుణ్ కుమార్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఈఈ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.చక్రధర్, ఇరిగేషన్ గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె శ్రీధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ఇంజినీర్‌పై దాడిని ఖండిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా-భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఆర్టీఎస్ మెయిన్ కాల్వపై-మానపాడుకు చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మోటారు వాడుతూ సర్వీస్ రోడ్డును తవ్వి రాళ్లు అడ్డంపెట్టి రాకపోకలకు అంతరాయం కలిగించగా.. సదరు వ్యక్తిని ఇంజినీర్ వరుణ్‌కుమార్ విధి నిర్వహణలో భాగంగా ప్రశ్నిస్తే ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చినట్టు తెలిపారు. తాను అధికారినని చెప్పినా వినకుండా దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. స్థానిక నాయకుల సహకారంతో దాడికి పాల్పడినట్టు తమకు తెలిసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులను అరెస్ట్ చేసేంత వరకు దశల వారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ ఘటపై సీఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అన్నను చంపిన తమ్ముడు

- ఆస్తి విషయంలో గొడవ
- రావులపల్లిలో ఘటన



నవతెలంగాణ-కొడంగల్

ఆస్తి విషయంలో అన్నను తమ్ముడు చంపిన ఘటన మండల పరిధిలోని రావులపల్లిలో చోటుచేసుకుంది. సీఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం రావులపల్లి గ్రామానికి చెందిన మాల భీమప్పకు ఇద్దరు కొడుకులు. మాల రాములు, మాల హనుమంతు. వీరిద్దరూ ఆస్తి విషయంలో నిత్యం గొడవపడే వారు. తల్లి లక్ష్మమ్మతో ఆస్తి ఇప్పించాలని తల్లితో పెద్దకొడుకు హనుమంతు అడగాడు. ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో పక్కనే ఉన్న చిన్న కొడుకు మాల రాములు తన దగ్గర ఉన్న కట్టెతో హనుమంతును బలంగా కొట్టాడు. హనుమంతు ఉన్నచోటనే కుప్ప కూలిపోయాడు. వెంటనే హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి కుటుంబీకులు తరలించారు. చికిత్స పొందుతూ గురువా రం మృతి చెందాడని సీఐ రాములు తెలిపారు. హనుమంతు భార్య సావి త్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారని నిందితున్ని అరెస్టు చేసి కోర్టు లో హాజరుపరచినట్టు సీఐ రాములు తెలిపారు.

హిల్ ఆఫ్ హెూప్ సొసైటీ సహకారంతో

నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదలను ఆదుకోవడంతోనే మధురానుబంధం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని హిల్ ఆఫ్ హెూప్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని 28వ డివిజన్ మధర్ థెరిస్సా కాలనీలో డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో హిల్ ఆఫ్ హెూప్ సొసైటీ సహకారంతో 50 మందికి నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శివరాణి, క్రాంతికిషోర్, పార్వతీ, మీనా, శ్రవంతి, మంజూల, కాలనీవాసులు పాల్గొన్నారు.

జీడిమెట్లలో భారీగా గంజాయి పట్టివేత

- పట్టుబడిన 400 కిలోల గంజాయి బాక్సుల విలువ రూ. కోటి పై చిలుకు
- డీసీఎం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీసీపీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అక్రమంగా గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టు బాలానగర్ ఎస్ఓటి, జీడిమెట్ల పోలీసులు రట్టు చేశారు..ఈ మేరకు షాపూర్ నగర్‌లోని బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ.టి. శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బబ్లు ఖరే (23), గోవింద్ పటేదార్ (42) ఇద్దరు లారీ డ్రైవర్లు. వీరు గత కొన్నేళ్లుగా గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని వివిధ రాష్ట్రాలతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన పట్టణ ప్రాంతాలలో సరఫరా చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి ప్రాంతం నుంచి సుమారు 400 కిలోల గంజాయి బాక్సుల బస్తాలు డీసీఎం (ఎం.హెచ్.09 3599)లో నర్సరీ మొక్కలను వాటిపై పెట్టి మహారాష్ట్రకు తరలిస్తున్నారు. వీటి విలువ సుమారు కోటి రూపాయలపైనే ఉంటుందని తెలిపారు. పక్కా సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటి సీఐ రాహుల్ దేవ్, జీడిమెట్ల సీఐ పవన్ కుమార్‌లు, పోలీసుల బృందాలు ఏర్పాటు చేసి సంయుక్త ఆధ్వర్యంలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. 400 కిలోల గంజాయి బాక్సుల లోడుతోవున్న డీసీఎం లారీ తోపాటు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఓటి సీఐ రాహుల్ దేవ్, జీడిమెట్ల సీఐ పవన్ కుమార్‌లను పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సైబరాబాద్ సీపీ దృష్టికి తీసుకువెళ్లి రివార్డులు అందే విధంగా చేస్తామన్నారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. మరో ఇద్దరు నిందితులను బబ్లు, అరవింద్ లను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని డీసీపీ వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ సీఐ రాహుల్ దేవ్, జీడిమెట్ల సీఐ పవన్ కుమార్, ఎస్ఓటీ లాండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ సప్లై, యూజీడీ పనులు పారంభం



- పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు మధు కాలనీలో వికారాబాద్ మున్సి పల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ వాటర్ సప్లై, యూజీడీ అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ ఫైమీద బేగం, నాయకులు హసీబ్, దీపు, పద్మారావు, యాదగిరి, జంగయ్య, ఎక్బాల్, డీఈ తబితా, ఏఈ రాయుడు, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడండి



- తిరుమలాపూర్ గ్రామస్తులు
- రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-పూడూర్

మండలం తిరుమలపూర్ గ్రామంలో కాలభైరవ దేవాలయానికి గిరి జనులు పొలాలకు వెళ్లే ప్రభుత్వ భూమిని హైదరాబాద్ చెందిన కమ్రాన్ మీర్జా అనే వ్యక్తి ఆక్రమించి కబ్జా చేశారని ఆ భూమిని కబ్జా కోరాల నుండి విడిపించాలని శనివారం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గిరిజన రైతు లు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా రైతులు పొలాలకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకునే వీలు లేకుండా నగ రానికి బడా నాయకులు అక్రమంగా భూమిని ఆక్రమించారని రైతులు తెలిపారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయానికి రోడ్డు లేకుండ ఆక్ర మిం చారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిని విడిపించాలని గ్రామస్తులు కోరారు.

దేవి పవిత్ర గెల్డెన్ డైమండ్స్ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సినీనటి కాజల్ అగర్వాల్ శుక్రవారం కూకట్‌పల్లిలో సందడి చేశారు. కూకట్‌పల్లిలోని పీఎస్ఆర్ ఫస్ట్ ఫ్లోర్‌లో దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమాండ్స్ షోరూంను సినీనటి కాజల్ అగర్వాల్ ప్రారంభించారు. ప్రతి శుభాకార్యానికి రకరకాల బంగారు ఆభరణాలు వజ్రభారణాలు కోసం ఎక్కువ షాప్స్ తిరిగే అవసరం లేకుండా చూడగానే ఆకట్టుకునే కలెక్షన్స్‌న్ మహిళలు కోసం దేవి పవిత్ర షోరూం ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చూడగానే ఆకట్టుకునే కలెక్షన్స్‌న్ మహిళలు కోసం ఏర్పాటు చేసిన దేవి పవిత్ర గోల్డెన్ డైమండ్స్ షోరూం బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. షోరూంలో ఉన్న బ్రెయిడల్ కలెక్షన్స్ చాలా అద్భుతంగా ఉన్నాయని వెల్లడించారు. డైమండ్ సెట్ తాను ధరించి చూశాను చాలా బాగుందన్నారు. తాను తప్పక దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో డైమాండ్స్ కొనుగోలు చేస్తానని వెల్లడించారు. హైదరాబాద్‌లోని మహిళలు తప్పక విచ్చేసి డైమండ్ కలెక్షన్‌లు వీక్షించి కొనుగోలు చేయాలని కోరారు. షోరూం నిర్వహకులు మాట్లాడుతూ విజయవాడలో ఉన్న తమ మొదటి షోరూంకు చాలా మంచి స్పందన వచ్చిందని, ఇప్పుడు కూకట్‌పల్లిలో షో రూంకి సైతం మంచి స్పందన వస్తుందని తెలిపారు. తమ కస్టమర్లకు ఎప్పటికప్పుడు నూతన మోడల్స్, నాణ్యత, మన్నికతో బంగారు, వజ్ర ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. వివాహాది శుభకార్యాల కోసం బంగారు వజ్రాభరణాలు కొనుగోలు చేసే వారికి సమయం కలిసి వచ్చేలా ప్రత్యేక బ్రైడల్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తమ వద్ద రాజసం ఉట్టిపడే విక్టోరియన్ కలెక్షన్స్‌తో పాటు పోల్కి డైమండ్స్, నగిషీ, కుందన బ్రైడల్ జ్యూయలరీ అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని శుభాకార్యాలను దృష్టిలో ఉంచుకుని సరికొత్త వెరైటీ డిజైన్లతో ఆభరణాలను రూపొందించి అందుబాటులో ఉంచినట్టు వివరించారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి సరఫరా



- నిందితుల అరెస్టు
- రూ.12లక్షల విలువగల 42కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను జిల్లా ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.12లక్షల విలువగల 42కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు బీహార్‌కు చెందిన అమ్రిత కుమారి, ఢిల్లీకి చెందిన మంజు శర్మలు విశాఖపట్నం నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఆ తర్వాత చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో విక్రయిస్తున్నారు. మరికొంత మందికి ఫోన్ ద్వారా ఆర్డర్లు తీసుకుని సరఫరా చేస్తున్నారు. చర్లపల్లి ఇండస్ట్రీయల్ ఏరియాలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దీంతో గంజాయి సరఫరా చేస్తున్నట్టు తేలింది.

వివేకానంద టాలెంట్ టెస్ట్ విజయవంతం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ పరిధిలో నిర్వహించిన స్వామి వివేకానంద టాలెంట్ టెస్ట్‌లో 2 వేల మంది విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేశారని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బి శ్రీనివాస్ అన్నారు. శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌ను ఆయన పరిశీలించారు. ఆయ న మాట్లాడుతూ..శ్రీరామకృష్ణ మిషనరీ స్థాపించి 125 సంవత్సరాల పుర స్కరించుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ టెస్ట్‌లో విద్యార్థినీ విద్యా ర్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | డిసెంబర్ 17, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని శనివారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిదెండ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడతామన్నారు.

గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలర్స్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో గల పీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలర్స్ షాప్‌ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగరావు, కొత్త రామారావు, రాము, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, పరమేశ్వర్ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు హైదరాబాద్‌తో పాటు హుజూర్ నగర్, నల్లగొండ, కోదాడ, తుమ్మలపల్లి, మహబూబాద్, ఖమ్మం, భద్రాచలం, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత భారీగా తరలి రావడంతో యూనివర్సిటీ ఆవరణలో పూర్తిగా యువతతో నిండిపోయింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎస్‌ఐటీ బిల్డింగ్ ఆవరణంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ నేడు అనేక కంపెనీలు యువతకు ఉద్యోగ అవకాశం ఇవ్వడం కోసం ఒకే వేదికగా ముందుకు రావడం చాల సంతోషం అన్నారు. పలు ఐటీ కంపెనిలు అయిన టెక్ మహేందర్ కాగ్నిట్, పేరు గల ఐటీ కంపెనీలు, అలాగే ఫార్మ కంపెనీలు డాక్టర్ రెడ్డిస్, అరేబిందో, హేటిరో లాంటివి, అలాగే బ్యాంకు రంగానికి చెందిన ముత్తుట్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీ బ్యాంక్ పలు అనేక రంగాల్లో వారికి అవసరం ఉన్న చిన్న పెద్ద ఉద్యోగస్తులను నియామకం చేసుకోవడం కోసం అనేక శ్రమచేసి సుభద్ర గొప్ప అవకాశం యువతకు కలిగించారని వారికి అభినందనలు తెలిపారు. జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి యువతకు ఇదే మంచి అవకాశం ఒకే దగ్గర అనేక కంపెనీలు వారి వారి ఉద్యోగస్తు లను నియామకం చేసుకోడంతో యువతకు ఆయా కంపెనీల చుట్టూ తిరిగే పని ఖర్చు తప్పుతుందన్నారు. జాబ్ మేళా డైరెక్టర్ డా. తారా కళ్యాణి,డా సురేష్ కుమార్ పలు కంపెనీలకు చెందిన సీఈఓలు పాల్గొన్నారు. దాదాపు 65 వేల మంది యువత జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఇందులో దాదాపుగా 10 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావచ్చు అని డైరెక్టర్ అని పీఆర్ఒడాపీ. ప్రసన్న తెలియచేశారు.

ఐఏఆర్ఈ కళాశాలలో ఫ్యాకల్టీ వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ వృత్తి నైపుణ్యా శిక్షణ తరగతులు వారం రోజులపాటు ఆన్ ఇంటెలిజెంట్ డేటా అనాలిసిస్ రెకమండేషన్ సిస్టమ్" పై ఏఐసీటీఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో డేటా సైన్స్ విభాగం నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్‌వి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుకూలంగా అధ్యాపకులు (ఫ్యాకల్టీ) అత్యాధునిక పరిజ్ఞానం, సాంకేతిక పెంపుదల, అధునాతన వ్యవస్థల పట్ల అధ్యాపకులను నైపుణ్యాంతో విద్యార్థుల భావితరాలకు నాంది పలికేలా రూపుదిద్దేందుకు అధ్యాపకులు తమ జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి తరగతులు నిర్వహిస్తాం అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ముందు తరాలకు ఉపయోగపడే సాంకేతికత, అధునాతన సిస్టమ్స్ వినియోగదారు ఇష్టాలను సంస్థలకు సహాయపడే విజ్ఞానాన్ని అందించేందుకు అల్ టూల్స్ అధ్యాపకుల మేధస్సును మెరుగుపరుస్తుందన్నారు. ఫ్యాకల్టీకి శిక్షణ ఇచ్చే వారిలో అన్ని రంగాలకు చెందిన రిసోర్స్ పర్సన్లు, పరిశ్రమలు ఇతర ప్రసిద్ధ సంస్థలకు చెందినవారు ఉన్నారన్నారు. వారం రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఆల్‌పై అత్యంత ప్రసిద్ధ పుస్తకాలను రచించిన డా. పి రాధా కృష్ణ, ప్రొఫెసర్, నీట్ వరంగల్. డా.ఎం. శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నీట్ వరంగల్. డా.సచి నందన్ మొహంతి, ప్రొఫెసర్, విట్ అమరావతి. డా.సాగర్ ధనరాజ్ పాండే, అసిస్టెంట్ ప్రొఫెసర్- విట్ ఏపీ. డా.ఎస్‌సి హెచ్ ఎస్ ఎన్ అయ్యంగార్ ప్రొఫెసర్ ఐటీ. శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ. డా. డి వి రమణ డేటా సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ విస్సెన్ ఇన్ఫోటెక్. ఎంఆర్. జాయ్ ముస్తఫీ ఫౌండర్ చైర్మెన్, మస్ట్ రీసెర్చ్ ల్యాబ్స్ డా.ఎం రాజశేఖర్, ప్రొఫెసర్ విఎన్ఆర్ విజేఐటి.పాల్గొని వారి అమూల్యమైన సందేశాలను అందించి ఫ్యాకల్టీకి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎల్‌వి నరసింహ ప్రసాద్, డేటా సైన్స్ విభాగాధిపతి డా.జి. సుచరితారెడ్డి కళాశాల ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువు సుందరీకరణకు శంకుస్థాపన



- ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సంరక్షణ,అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 2 కోట్ల 74 లక్షల నిధులతో, చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులలో భాగంగా, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో కలిసి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రయినేజీ వ్యవస్థ మల్లింపు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. డ్రయినేజీ వ్యవస్థ మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనులకు వేగం పెంచాలని, పనులు నాణ్యత ప్రమాణాలతో చేపెట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియచేసారు. పరిసర కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువుల భూగర్భ డ్రయినేజీ మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనుల గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమలు పెరగడం వలన స్థానికులకు అనారోగ్యనికి గురవుతున్నారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెరువులో తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామన్నారు. చెరువులను సుందరీకరించి కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయిలో సంరక్షిస్తామని తెలిపారు. చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు, కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్‌లో వైద్య శిబిరం



- కరస్పాండెంట్ బండారు సాయికుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (నేషనల్ సర్వీస్ స్కీం) మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం ఆధ్వర్యంలో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లోని ఠాగూర్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని పాఠశాల కరస్పాండెంట్ బండారు సాయికుమార్, డైరెక్టర్ బండారు నేహాలు ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులతోపాటు,వారి తల్లిదండ్రులు,పాఠశాల అధ్యాపక బృందం సుమారు 5 వందల మందికి పైగా అనుభవజ్ఞులైన దంత వైద్య నిపుణులు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బండారు సాయికుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్.పరప్ప, డాక్టర్.యమున, డాక్టర్.పూజిత, డాక్టర్.షారోన్ ఎలిజిబెత్, డాక్టర్. సాజా హాసన్ రేబాక, ప్రముఖ సంఘ సేవకులు ఇక్కుర్తి నారాయణరావు, ఉపాధ్యాయులు చైతన్య పాల్గొన్నారు.

ఈ నెల 20న శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సు



- ఆరు రోజుల పాటు 12 పుణ్య క్షేత్రాలు
- పల్లే మదన్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజ్వల్ టూర్స్ ఆండ్ ట్రావెల్స్ వారి అధ్వర్యంలో, శబరిమల స్పెషల్ బస్సు యాత్ర ఈ నెల 20 వ తేదీన ఉదయం 11 గంటలకు, కూకట్‌పల్లి చిత్తారమ్మ టెంపుల్ నుంచి ఆరు రోజుల పాటు, అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం శబరిమలతో పాటుగా, 12 ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల సందర్శనం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజ్వల్ టూర్స్ ఆండ్ ట్రావెల్స్ నిర్వాహకులు పల్లె మదన్ గోపాల్ రెడ్డి, దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములతో పాటు, సివిల్ స్వాములకు సైతం అందుబాటులో ఉంటుందని, లగ్జరీ బస్సులో ప్రత్యేకమైన తగ్గింపు చార్జీలతో, ఒక పూట బిక్ష (భోజనం) ఒక పూట అల్పాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. లగ్జరీ బస్సు ప్రత్యేక ఆఫర్ చార్జీలు రూ. 9 వేలు, సిట్టింగ్ ఛార్జీలు రూ. 6 వెల నుంచి రూ.12 వేల, స్లీపర్ ఛార్జ్ రూ.9 వేలకు అయ్యప్ప స్వామి భక్తులకు, సివిల్ స్వాములకు తగ్గింపు. శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానంతో పాటు, ఆలంపూర్ జోగులాంబ, జగజ్జనని, కాణిపాకం, పలని, గురువాయర్, చోటానిక్కర్, వైక్యం, ఎరుమేలి, పంబ, కన్యాకుమారి, రామేశ్వరం, శ్రీరంగం, జంబుకేశ్వరం, అరుణాచలం, మొదలగు ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనంతో భక్తుల మనస్సులు ఆధ్యాత్మికతతో పులకించేల శబరిమల యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ ఆరు రోజుల యాత్రలో భాగంగా ఒక పూట బిక్ష, ఒక పూట అల్పాహారం భక్తులకు అందించడం జరుగుతుంది. కావున ఈ నెల 20 వ తేదీన బయలు దేరే శబరి యాత్రలో భక్తులు భాగస్వామ్యులు కావాలని కోరారు.

ప్రపంచ కరాటే పోటీలలో రజత పతకం సాధించిన ఐఏఆర్ఈ విద్యార్థి



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నటువంటి బదావత్ గణేష్ ఇటీవల కజకిస్తాన్‌లో నవంబర్ 23 నుంచి 26 వరకు జరిగిన ప్రపంచ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో రజత పథకం సాధించగా యాజమాన్య అతని ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో కరస్పాండెంట్ సిహెచ్. సత్తిరెడ్డి, కళాశాల ట్రెజరర్ బి .రాజేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎల్ వి.నరసింహ ప్రసాద్ గణేష్‌నీ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని ప్రోత్సహించారు. చదువుకుంటూ అంతర్జాతీయ కరాటే పోటీలకు సన్నద్ధమవుతుండగా తనని ప్రోత్సహిస్తూ కరాటే పోటీలకు అయ్యే ఖర్చును తమ కళాశాల యాజమాన్యం ఆర్థికంగా సహాయం అందించిందనీ తమ కళాశాల చేసిన మేలును ఎప్పటికీ మర్చిపోలేనని యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీకి శుభాకాంక్షలు



- టీఎస్ఈఈయూ నేతలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల సీఎండీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీని శనివారం విద్యుత్ సౌధలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్-327 (ఐఎన్‌టీయూసీ) నేతలు కలిశారు. ఈ సందర్భంగా టీఎస్‌ఈఈయూ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ట్రాన్స్‌కో సెక్రటరీ రమేష్, సీనియర్ ఐఎన్‌టీయూసీ నాయకులు సాదం రామకృష్ణరావు, టీఎస్ జెన్‌కో ప్రెసిడెంట్ పి.మాధవ రావు, ఆర్‌పీ రాజ్ కుమార్, సాంబమూర్తి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో యధేచ్ఛగా భూ ఆక్రమణలు



- మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో, యధేచ్ఛగా కొనసాగుతున్నటువంటి భూ ఆక్రమణలకు, కాంగ్రెస్ పార్టీకి గానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ, ఎటువంటి సంబంధం లేదని రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్ తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో వెల్లడించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారు.. భూ ఆక్రమణలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వం ఎలాంటి ఆశ ఆకాంక్షలతో పనిచేస్తుందో దానికి అనుగుణంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఈ హైదరాబాదు నగరం చుట్టూ ముట్టు కూడా అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో, సంకల్పంతో ప్రభుత్వం యొక్క శాఖలైనటువంటి సునామీ,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, దిల్ అనే సంస్థకు, చిన్న, పెద్ద పరిశ్రమల కొరకు స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, పేద ప్రజలకు రెండు మూడు లక్షలకు అమ్ముకున్నారు. భూ కబ్జాదారుల ఆగడాలను అధికారులు అరికట్టలేకపోయారన్నారు. చిన్న దొంగగా ఉన్నప్పుడు చర్యలు చేపట్టకపోతే గజదొంగగా మారుతాడని అన్నారు. ఇటువంటి కబ్జాదారులపై పిడి యాక్ట్ ప్రయోగించాలన్నారు. కబ్జా స్థలాలనుకుంటున్న అమాయక ప్రజలు, భూ కబ్జాదారుల చేతులలో పడి ధనాన్ని పోగొట్టుకుంటున్నారన్నారు. పేద ప్రజలు నష్టపోకుండా భూకోబ్జాదారుల నుంచి డబ్బులు వసూలు చేసి అమాయక ప్రజలకు ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. హరితహారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు 80,000 మొక్కలను నాటారు. భూ ఆక్రమణదారులు పెరిగినటువంటి చెట్లను నరికివేసి షెడ్యూలను నిర్మించి వ్యాపారం చేస్తున్నారు. సుందరీకరణ కొరకు, పాదాచారుల కోసం జీహెచ్ఎంసీ కోట్ల రూపాయలతో ఫుట్ పాత్‌లను నిర్మిస్తే, వాటిని కూడా ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. అధికారులకు కండ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సామాన్యునికి ఒక న్యాయం, సంపన్నునికి ఒక న్యాయం ఉండకూడదన్నారు. అందరికీ ఒకే న్యాయం జరగాలన్నారు. ఫుట్ పాత్ ఆక్రములను వెంటనే తొలగించాలన్నారు. భవిష్యత్తులో ప్రజాఅవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతోంది. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ జరిపి ఆక్రమ నిర్మాణాలు, కబ్జాదారులపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు.

నేటి నుంచి 'వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు'



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ పట్టణ పరిధిలోని దేవుని అల్వాల్‌లోని ప్రసిద్ధి గాంచిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు నేటి ప్రారంభం కానున్నాయని ఆలయ వంశపారంపర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్, కార్య నిర్వహణాధికారి మఠం వీరేశం తెలిపారు. నేటి నుంచి ఈ నెల 26 వ తేది మంగళవారం వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 410 సంవత్సరముల అతి పురాతనమైన దేవాలయం, దక్షిణ తిరుపతిగా పిలువబడే దేవస్థానంలో వెలసిన బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అతి పురాతన మైన ఈ ఆలయంలో స్వామి వారికి ప్రతి నిత్యం పూజ, నైవేద్య సేవా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. స్వామి వారు భక్తులు కోరిన కోర్కెలను తీరుస్తుండటంతో భక్తులకు కొంగు బంగారమైంది. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించి, ఆయన కృపకు పాత్రులు కావాలని ఆలయ వంశపారంపర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్, కార్య నిర్వహణాధికారి మఠం వీరేశంలు కోరారు.

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు



- భాగ్యరధి కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి
- విద్యార్థుల కేరింతల నడుమ ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఆస్వాదిస్తారని భాగ్యరధి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యస్.వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి హెచ్‌ఎంటి రోడ్డు, ఐడీపీఎల్ సమీపంలోని భాగ్యరధి కళాశాల "ఫ్రెషర్స్ పార్టీ" (డే) వేడుకలు గాంధీ నగర్‌లోని ఎన్.ఆర్. ప్యాలెస్‌లో విద్యార్థుల కేరింతల నడుమ ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ల బృందం జి.రమేష్ బాబు, నల్ల జయశంకర్ గౌడ్, సిహెచ్.గోవిందరెడ్డి, రామకృష్ణ, అధ్యాపకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే అనుకున్న గమ్యాన్ని అవలీలగా చేరుతారన్నారు. విద్యతోపాటు, క్రీడలు, శాస్త్ర, సాంకేతిక, రంగాలలో రాణించి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు, తమ కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత హెూదాల్లో కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సర్వీసులు చేయడం గర్వకారణంగా ఉందన్నారు. తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. పలు రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధ్యాపక బృందంతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్‌లో చేపట్టినటువంటి సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, దేవి, డ్రయినేజీ సూపర్ వైజర్ నరేందర్ కాలనీ వాసులు కుమార స్వామి, ప్రభాకర్, శివరామ కృష్ణ, కృష్ణం రాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి పరామర్శ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



వినాయక్ నగర్‌కు చెందిన ఓరుగంటి.లక్ష్మీ నారాయణ తండ్రి శనివారం మృతి చెందారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మృతుడి నివాసానికి వెళ్లి భౌతిక ఖాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పలువురు ఉన్నారు.

హబ్సిగూడలో రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ రవీంద్రనగర్ కాలనీలో రోడ్డు పనులను శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, ఎఈ సాయి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ రాథోడ్, బీజేపీ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి సంజయ్ పటేల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో కిషన్‌రెడ్డి పూజలు



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్అంబర్‌పేట డివిజన్ పరిధిలో అయ్యప్పస్వామి ఆలయాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావులు సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గంధమాల ఆనంద్‌గౌడ్ తదితర నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం కాలినడక అవసరమే





● వాక్ ఫర్ హెల్త్ 5కే రన్

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రజల ఆరోగ్యంగా ఉండాలని వారి చైతన్యమే లక్ష్యంగా తమ సంస్థ ద్వారా 5కే రన్ చేపట్టామని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ఫౌండర్,అడ్వయిజరీ చైర్మన్ పైళ్ళ మల్లారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 6.30 గంటలకు టీటీఏ ఆధ్వర్యంలో 5కె రన్ (వాక్‌ఫర్‌హెల్త్‌ఫర్‌ఆల్) అనే నినాదంతో నెక్లెస్ రోడ్‌లోనిపీపుల్స్ ప్లాజాలోనిర్వహించిన ఈ 5కెరన్ కార్యక్రమాన్ని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5కెరన్‌లో యువత, విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనేక వర్గాల వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.టీటీఏ అధ్యక్షులు వంశీరెడ్డి, టీటీ ఏసేవా డేస్ కో ఆర్డినేటర్ సురేష్‌రెడ్డి, టీటీఏ పలక్ట్ ప్రెసిడెంట్ నవీన్‌రెడ్డి, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ దుప్పూరు ద్వారకానాథరెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాడేస్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా ఆయా ప్రాంతాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. ప్రవాసభారతీయుల సేవకార్యక్రమాలతో స్ఫూర్తిని పొంది ఇక్కడున్న దాతలు కూడా ముందుకొచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించగలిగితే తెలంగాణ ప్రభుత్వం తో పాటు సేవా సంస్థల కృషి అభినందనీయమవుతుందన్నారు. హైదరాబాదులో 5కె రన్ ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాదుతో పాటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని నింపగలిగితే మన సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సేవా డేస్ కో-ఆర్డినేటర్ దుర్గాప్రసాద్, ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్‌ప్రసాద్ కునారపు, ప్రధానకార్యదర్శి కవితారెడ్డి, పెరుక నరసింహ, అడ్వయిజర్ దూదిపాల జ్యోతిరెడ్డి, మల్లిపెద్ది నవీన్‌రెడ్డి, సంతోష్ గంటారంలబందం 5కెరన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించడం అద్భుతం



నవతెలంగాణ-బంజారా హిల్స్

చెస్‌ఎరా ఆధ్వర్యంలో అటాకింగ్ సీజన్ 13 ఆన్‌లైన్ చెస్ టోర్నమెంట్‌లో తమ అకాడమీ పిల్లలు ఛాంపియన్‌లుగా నిలవడం ఆనందంగా ఉందని, ప్రపంచ టాపర్స్‌గా తమ అకాడమీ పిల్లలు నిలిచినందుకు సంతోషిస్తున్నామని ఏకాగ్రా చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం తరపున పతకాలు సాధించి, చదరంగం ఆటలో తమ ప్రతిభతో దేశానికి ఖ్యాతి తీసుకువస్తారని కోచ్ చైతన్య అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ గాయత్రీహిల్స్‌లోని ఏకాగ్రా చెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ చిన్నారుల విజయాలను వెల్లడించారు. అండర్-13లో శాశ్వత్ జవార్ ప్రథమ స్థానం, శ్లోకా దండు అండర్-7 విభాగంలో తృతీయ స్థానం సాధించారన్నారు. తక్కువ శిక్షణ కాలంలోనే తమ సృజనాత్మకతతో విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. శాశ్వత్, శ్లోక మాట్లాడుతూ అకాడమీలో ఎన్నో మెళకువలు నేర్పించామని, మరింత శిక్షణతో దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేందుకు పోటీ పడతామన్నారు. మరికొందరు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు చైతన్య, శీతల్ తదితరులు పాల్గొన్నారు.

ఆవనూనెతో భారతీయ రుచులకు ప్రత్యేక స్థానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భారతీయ వంటకాలు, సాంప్రదాయ పద్ధతులలో ప్రధానమైన ఆవనూనె, సాంస్కృతిక పరంగా మాత్రమే కాదు ఆరోగ్య పరంగానూ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఈ వైవిధ్యమైన వంట నూనె భారతీయ సంస్కృతిలోని వివిధ అంశాలలో, మతపరమైన ఆచారాల నుండి ఔషధ అనువర్తనాల వరకు లోతుగా పాతుకుపోయిందని, అదే సమయంలో సాంప్రదాయ వంటల సృష్టికి విలక్షణమైన రుచిని అందిస్తుందన్నారు. దాని వైవిధ్యమైన పాత్ర సంప్రదాయాలు, నమ్మకాలు, ఆరోగ్య పరిగణనల గొప్ప నిఘంటువును ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఆవనూనెనుఆవాల మొక్క గింజల నుండి తయారు చేస్తారని, ప్రకాశవంతమైన పసుపు పువ్వులతో, ఈ సువాసనగల మూలికను ఉత్తర భారతదేశంలో రాజస్థాన్, పంజాబ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒరిస్సా, తూర్పు ఉత్తర ప్రదేశ్, సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లో సాగు చేస్తారు. క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ముల్లంగి, రాప్‌సీడ్ వంటి ఇతర కూరగాయలను కలిగి ఉన్న బ్రాసికేసి కుటుంబంలో ఇది ఒక భాగమన్నారు. ఆవాలు మసాలా, నూనె మూలంగా కూడా ఉపయోగించబడతాయన్నారు. ఆవనూనె దాని విలక్షణమైన శైలిలో ఘాటైన రుచిని కలిగి ఉంటుందని, ఇది కొన్ని రకాల వంట కాలకు ఆహ్లాదకరమైన రుచిని జోడిస్తుందన్నారు.ఆవనూనె తీసే ప్రక్రియ మలినాలను తొలగించడానికి విత్తనాలను పూర్తిగా శుభ్రపరచడంతో ప్రారంభమవుతుంది. శుభ్రం చేసిన తర్వాత, విత్తనాలను ముతక పేస్ట్‌గా చూర్ణం చేస్తారు. నూనెను తీయడానికి ఈ పేస్ట్ ను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తారు. ఇలా వెలికితీసిన నూనెను సేకరించి, ఏదైనా సాలిడ్ పార్టికల్స్ తొలగించడానికి ఫిల్టర్ చేస్తారన్నారు. 'ఆవాల నూనె భారతీయ సంప్రదాయాలలో లోతుగా అల్లిన సాంస్కృతిక ప్రాముఖ్యత, పాకశాస్త్ర వైవిధ్యత, సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుందని, వంటకాలలో దాని సువాసన ఉనికి , ఆచారాలు, ఔషధ పద్ధతుల్లో బహుముఖ పాత్రలు భారతీయ సంస్కృతిలో దాని శాశ్వత ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తాయన్నారు. వినియోగదారులకు ఫ్రీడమ్ కచ్చి ఘనీ మస్టర్డ్ ఆయిల్‌ను అందిస్తున్నామని, వారసత్వం, కలినరీ ప్రాధాన్యత రెండింటినీ అభినందిస్తున్నామని, దాని సంభావ్య ఆరోగ్య ప్రయోజనాల కోసం ఆలోచనాత్మక వినియోగం ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా ఫ్రీడం ఆయిల్ యాజమాన్యం తెలియజేశారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సురేష్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు బీఎస్ఎఫ్ మాదిగ వ్యవస్థాపకులు,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈనెల18, 19న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బొరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం ఓయూలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొరెల్లి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి సుదీర్ఘంగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి సంఘీభావంగా ప్రతి బహుజన కులాలు మద్దతు ప్రకటించాలని మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత బీజేపీ ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. మాదిగలు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే వరకు పోరాటం చేయాలని మాదిగ సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఓయూ నుండి న్యూ ఢిల్లీ,జంతర్ మంతర్‌కు వందలాదిగా విద్యార్థులు బయలుదేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామగల్ల సుందర్, బీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆలేటి బాలస్వామి, పాల్వాయి విజయ్, మాదుగుల శివ, బిఎస్ఎఫ్ ఓయు ఇంచార్జ్ కల్వకుర్తి శ్రీశైలం, శ్రీకాంత్, శేఖర్, గంట్ల శాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో కిషోర్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో డా. గాదరి కిశోర్ కుమార్ తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గదారి. కిషోర్ జన్మదిన వేడుకలు బీఆర్ ఎస్వీ నేత బాలెంల అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల అవరణలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెల్పుకొండ వెంకటేష్ బీఆర్.ఎస్ వి రాష్ట్ర కార్యదర్శిలు జంగయ్య,కాటం శివ, నాగారం ప్రశాంత్, నాగేందర్ ప్రవీణ్ చారి,నవీన్, శివ, నాగేందర్, పూజ,శృతి తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ నిర్మాణ నిర్బంధంలో 400 మంది విద్యార్థుల భవిష్యత్తు

● రామకృష్ణ కాలనీవాసుల దారి బంద్





నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ నిర్మాణ నిర్బంధంలో 400 మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగం చేయవద్దని ఖైరతాబాద్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి కోరారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని ఎర్రమంజిల్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నూతనంగా నిర్మిస్తున్న నిమ్స్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమైన సందర్భంగా బంజరా హిల్స్‌రోడ్ నెంబర్.1 జీవికే మహల్ బాలాపూర్ బస్తీ నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వస్తూ ఉంటారు. నిర్మాణ పనులు చేపడుతున్న నిమ్స్ యజమాన్యం రేకులు అడ్డుపెట్టి ప్రత్యేక గేట్లు ఏర్పాటు చేయడంతో పాటు రహదారుల తవివేయంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. నిమ్స్ ప్రధాన రహదారి పంజాగుట్ట రోడ్డు మార్గం నెక్స్ గెలేరియా (మెట్రో రైల్ ఎల్ఎన్టి)మాల్ రహదారి నుండి రామకృష్ణ బస్తీకి వచ్చే దారి అలాగే అటు నుండి బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖైరతాబాద్ రహదారికి వెళ్లే మార్గాన్ని సైతం ఇలాగే మూసివేసి రోడ్లను తవ్వేయడంతో స్థానికులు విద్యార్థులు ఉపాధ్యాయులు వాహన చోదకులు నిమ్స్ ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానిక కార్పొరేటర్ విజయరెడ్డికి విషయాన్ని చేరవేశారు. సమాచారం తెలుసుకున్న విజయ రెడ్డి ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలకు బంజారాహిల్స్ పోస్ట్ ఆఫీస్ అక్క వీధి నుండి పంచగుట్ట రహదారికి వెళ్లే మార్గం అలాగే ఖైరతాబాద్ రోడ్డుకు వెళ్లే మార్గాన్ని సుగుమాకు చేయాలని నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ నగిరి బీరప్పను ఆయన కార్యాలయంలో కలిసి కోరారు. దీనికి సానుకూల స్పందన లభించడంతో వారు ఇంజనీరింగ్ అధికారులు విద్యాశాఖ అధికారులు డాక్టర్ శ్యాముల్ రాజ్, శత రాథోడ్, రామ కృష్ణ, బాలాపూర్ బస్తీ వాసులతో ఆ ప్రాంతాన్ని అధికారులతో కలిసి తిరిగి ఏప్రాంతంలో రహదారులు ఏ సమయానికి ఎంతసేపువెళ్లడానికిమార్గన్నిఏర్పాటుచేయాలో వివరించారు.

బంజారాహిల్స్‌లో చాయ్‌ఫర్ క్యాన్సర్



నవతెలంగాణ-బంజారాహిల్స్


చాయ్ ఫర్ క్యాన్సర్ కాన్సెప్ట్‌తో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో ప్రత్యేకస్టాలను రోగులకు కోసం ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులతో పాటు స్వచ్ఛంద సేవకులు సామాజికవేత్తలు శనివారం ఓ వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని ఆసుపత్రి ఆవరణలో ఈ ప్రత్యేక షాలను రోగులకు వారి సహాయకులకు అందుబాటులోకి తీసుకువచినట్లు తెలియజేశారు.

18వ తేదీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్

యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సికింద్రాబాద్ ఎస్పీ రోడ్లోని వెస్లీ డిగ్రీ కళాశాలలో క్రిస్మస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది. శనివారం సికింద్రాబాద్‌లో కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి జేమ్స్ సిల్వెస్టర్, కోశాధికారి థామస్‌జాన్,స్టీవా గెలిలియోలు మాట్లాడుతూ గత 44 ఏళ్ల నుంచి ఈ క్రిస్మస్ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అలాగే ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా క్రైస్తవుల్లోని అన్ని సంఘాల ప్రముఖులను ఆహ్వానించి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున క్రైస్తవులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఆర్చ్ డయాసిస్ బిషప్, కార్డినల్ పూల ఆంథోనితో పాటు మాజీ ఐఏఎస్ అధికారులు జీడీ అరుణ, యేసుదాస్, మాజీ కో ఆప్షన్ మెంబర్ విద్యాశ్రవంతి, ప్రముఖులు ప్రభుదాస్, రెవరెండ్ పద్మారావు, బిషప్ డాక్టర్ ఎంఏ డేనియల్ పాల్గొంటారని తెలిపారు. అలాగే దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా 250 మందితో అద్భుతమైన క్యారల్స్ కార్యక్రమంతో పాటు వివిధ సంఘాల నుంచి వచ్చిన క్యారల్స్ బృందగానం అలరిస్తుందన్నారు. బైబిల్ క్విజ్, క్యారల్స్ క్విజ్ నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు.

'మహాలక్ష్మి' కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తాం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాలక్ష్మి పథకం కోసం ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాలకు అధికారుల టీంలను నియమించాలని సూచించారు. ల్యాండ్ బ్యాంక్ జాబితాలను సిద్ధం చేయాలని తహసీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులను త్వరగా పూర్తి చేయాలని, ల్యాండ్ బ్యాంక్, కోర్టు కేసులకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కోర్టు కేసు మేనేజేమెంట్ సిస్టంను అభివృద్ధి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎలినేషన్ ప్రతిపాదనలు తయారు చేయాలని, మీ సేవలో మిగిలివున్న పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఆసరా పింఛన్లకు ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేయాలని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌మధుసూదన్,డీఆర్వోవెంకటాచారి,సంబంధితఅధికారులు పాల్గొన్నారు.

జాతీయ పార్టీలతో ఓబీసీ చర్చలు సఫలం



నవతెలంగాణ-బంజారా హిల్స్

జాతీయ పార్టీలతో ఓబీసీపై చర్చలు సఫలమైనట్లు భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్ రావు తెలియజేశారు. శనివారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ఓబీసీ విభాగ చైర్మెన్, హర్యానా రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ తో భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వరావు, దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ పాశం యాదగిరి,ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ శివ నారాయణ,తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ యు.వి.సురేష్ యాదవ్‌లతో హర్యానా ఏఐసీసీ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ దృష్టికి పలు విషయాలను తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు. ప్రభుత్వ ఉద్యోగులు, పేద రైతు కూలీలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలతో విజయం సాధించడంతో పాటు రెండు రోజుల్లో రెండు హామీలను అమలు చేసినట్టే మిగతా వాటిని హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ యూనివర్సిటీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ప్రకారం 50 శాతం భర్తీ, దీనికోసం ప్రత్యేక చట్టం లేదా చట్టాన్ని సవరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యంలో నాన్ ఏసీ ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,కుల గణన, కుటుంబ సర్వే బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ల ద్వారా సమగ్ర కుటుంబ సర్వేఅందుకు అన్ని ప్రభుత్వ శాఖలు ఈ కమీషన్ల నియంత్రణలో పనిచేసేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. జనాభా గణన వివరాలను 15 రోజుల్లోగా కంప్యూటరీకరించాలని, స్థానిక ఎన్నికల్లో సామాజిక రిజర్వేషన్లపై పునరాలోచన సమీక్ష జనవరిలో జరిగే సర్పంచ్, జెడ్పీటీసీ,మండల,స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక తరగతుల రిజర్వేషన్లకు ఈ కుల గణనను ప్రాతిపదికగా తీసుకోవాలన్నారు. అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు నిష్పక్షపాతమైన పాలన అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నామినేటెడ్ పోస్టులపై కార్యకర్తలకు, నిస్వార్థ ఔత్సాహికులకు గృహ నిర్మాణం,ఆర్థిక సహాయం, పింఛను, గౌరవప్రదమైన పదవుల కేటాయింపు, నామినేటెడ్ పోస్టులు,వారి సేవలను సమాజ ప్రయోజనాల కోసం ఉపయోగించాలి.

బీసీ ఐఏఎస్, ఐపీఎస్‌లకు ప్రాధాన్యత పోస్టుల్లో అవకాశమివ్వాలి

● జాజుల లింగం గౌడ్



నవతెలంగాణ-ఓయూ

బలహీనవర్గాలకు చెందిన ఐఏఎస్‌లకు ప్రాధాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలని, ముఖ్యమంత్రి కార్యాలయంలో బీసీ ఐఏఎస్ నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ ఐఏఎస్‌లకు వారి సామర్థ్యానికి తగ్గట్టు పోస్ట్ ఇవ్వకుండా కేవలం కొన్ని వర్గాల వారికి కీలకమైన పోస్టుల్లో నియమించారని, అంతేగాకుండా ఇతరరాష్ట్రాలకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులను సైతం ప్రాధాన్యత గల పోస్టుల్లో, ముఖ్యమంత్రి పేషీలో అధికారులుగా నియమించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీసీ ఐఏఎస్‌లను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవమానించారన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీఐఏఎస్ లకు ప్రాధాన్యత గల పోస్ట్ లతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక బీసీ ఐఏఎస్ నియమించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్టు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను, అరెస్టు చేసి వారి వద్ద నుండి కేజీన్నర గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వైజాగ్ ప్రాంతం నుండి గంజాయి తీసుకువచ్చి హైదరాబాదులోని యూసఫ్‌గూడా, పులిమేర సూపర్ మార్కెట్ సమీపంలో శుక్రవారం రాత్రి సమయంలో ఎస్.రామతేజ, గోపికృష్ణ, చక్రవర్తి, కళ్యాణ్ అనే నలుగురు వ్యక్తులు రెండు సంచులలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందటంతో మధురానగర్ పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకుని , వారి వద్ద నుండి 1.600 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, వారిని అరెస్ట్‌చేసి, వారి తోపాటు ఇంకా ఎంతమంది వైజాగ్ నుండి హైదరాబాదుకు గంజాయి తీసుకొని వచ్చి అమ్ముతున్నారని విచారిస్తున్నట్లు మధుర నగర్ పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని ఒకరు మృతి..

- మరో ముగ్గురికి గాయాలు...

నవతెలంగాణ-హయత్ నగర్

కార్ అతి వేగంతో ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొడ్డు పల్లి మల్లేష్(50), శశి ప్రీతం రెడ్డి,పవన్,జన్నా రెడ్డి లు విజయవాడలో పెళ్లికి వెళ్లి వస్తూ చింతల కుంట వద్ద ఆగారు. అక్కడ ఓ కారు అతివేగంతో వచ్చి వారిని ఢీకొట్టడంతో మల్లేష్అక్కడికక్కడే దుర్మరణం చెందగా,శశి ప్రీతం రెడ్డి,పవన్,జన్నా రెడ్డి లకు తీవ్ర గాయాలయ్యాయి. ఏపీ 27బీ పీ 3333 నెంబర్ గల కార్ డ్రైవర్ అయిన నందన్ నల్గొండ జిల్లా నుంచి ఎల్‌బీ నగర్ కు కారులో వస్తున్న క్రమంలో అతి వేగాన్ని అదుపు చేయక పోవడం వల్ల ప్రమాద ఘటన చోటుచేసుకుంది.డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సులు అన్ని రద్దీగా ఉంటున్నాయి. ఈ క్రమంలో పలువురు ఫుట్‌బోర్డుపై ప్రయాణం చేస్తూ రిస్క్ కోరి తెచ్చుకుంటున్నారు.

విదేశాలలో సుగంధ ద్రవ్య ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఆస్కారం

- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగించుకోవాలి
- సుగంధ ద్రవ్య బోర్డ్ హైదరాబాద్ సహాయ సంచాలకులు జి. శివకుమార్
- ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వికారాబాద్ జిల్లా, సుగంధ ద్రవ్య బోర్డ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో సుగంధ ద్రవ్య సాగుపై అవగాహనా సదస్సు







నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

విదేశాలలో సుగంధ ద్రవ్య ఉత్పత్తులు అమ్ముకోవ డానికి ఆస్కారం ఉందని సుగంధ ద్రవ్య బోర్డ్ హైదరాబాద్ సహాయ సంచాలకులు జి. శివకుమార్ అన్నారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వికారాబాద్ జిల్లా, సుగంధ ద్రవ్య బోర్డ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో సుగంధ ద్రవ్య సాగుపై అవగాహనా సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ గు రించి, ఇక్కడ ఎఫ్‌పీఓలను విస్తరించాలని అన్నారు. వికారాబాద్ జిల్లా నుంచి పసుపు, ధనియాలు, పుదీనా, కొత్తిమీర పొడి, వాము, చింత ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఆస్కా రం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయి తీల గురించి చెప్పారు. అల్లం సేంద్రియ సాగు, ఐపీఎం కిట్స్, తాడిపత్రి పై జనరల్/ ఇతర కులాలకు 50శాతం, షెడ్యూల్డ్ కులాలు/తెగలకు 75శాతం రాయితీ ఉందని తెలిపారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి. చక్ర పాణి మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తి, దిగుబడి కంటే నాణ్యత ముఖ్యమని చెప్పారు. నాణ్యత ప్రమాణా లతో పండించిన సుగంధ ద్రవ్య పంటకు ఉత్పత్తులకు మన దేశంలో ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉన్నట్లు తెలిపా రు. అనంతగిరి పరిసర ప్రాంతాలలో పండించిన పసుపు లో ఎక్కువ సర్క్యూమిన్ శాతం ఉండటంవల్ల ఎగు మతికి మంచి డిమాండ్ ఉన్నట్టు చెప్పారు. సంగారెడ్డి జిల్లా పసు పు రైతు రాంరెడ్డి మాట్లాడుతూ నాణ్యత కోసం ఇక్కడ రైతులకు శిక్షణ, రాయితీలు అందజేయాలని తెలిపారు. రైతులను వేరే ప్రాంతలకు తీసుకుని వెళ్లి క్షేత్ర సందర్శన, మార్కెట్ గురించి ప్రత్యేక అవగాహనా కల్పించలని ఆయన తెలిపారు. రైతులు ఎగుమతులకు కావాల్సిన పద్ధతులు పా టించడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ మామిడి రైతు లు ఈ సదవకాశాన్నీ ఉపయోగించుకోవాలని కోరారు. మ న వికారాబాద్‌లోని నేలలు, వాతావరణం పంటల పెరు గుదలకు చాలా లాభదాయకం అని తెలిపారు. రైతు బంధు కోఆర్డినేటర్ రాజేందర్ మాట్లాడుతూ ఇలాంటి సమేవేశాన్ని జిల్లాలో ఏర్పాటు చేసి, రైతుల కోసం ఎక్సపోర్టర్స్‌ని పిలిచి వారికీ ఎక్స్‌పోర్ట్ విధానాలు తెలియ జేసి రైతులను మార్కెటింగ్‌లో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రైతులు కూడా కొత్త పద్ధతులు అలవాటు చేసుకో వాలని కోరారు. అభ్యుదయ రైతులు, పివి పల్లి తమ అనుభవాలను పంచుకున్నారు. రైతు దస్తయ్య, ఇతర రైతు లు వారి అభిప్రాయాలను పంచుకున్నారు ఈ కార్యక్ర మంలో వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి కుమారి, వ్యవసాయ అధికారి ప్రభకర్‌రెడ్డి , పరిగి క్లస్టర్ ఉద్యాన అధికారి వై.వైజయంతి కళ్యాణ్, ఉద్యాన అధికారులు యు.కమల, అబ్దుల్ గఫూర్, ఎం.అర్చన, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సిబంది పాల్గొన్నారు.

బాలసుబ్రహ్మణ్యం గానం అమరం



నవతెలంగాణ-కల్చరల్

భౌతికంగా బాల సుబ్రహ్మణ్యం లేక పోయినా ఆయన గానం అమరం చిరంజీవి అని ప్రముఖ గాయ కులు నివాళులు అర్పించారు. విఖ్యాత గాయకులు బాల సుబ్రహ్మణ్యం తొలి పాట పాడి 57 వసంతాలు గడచిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ సంగీత సంస్థ శ్రీ రామ సాంస్కృతిక సంస్థ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ఆయన అభిమాన గాయకులు స్వర నివాళులు అర్పించారు. సురేఖ, శశికళ, రామా చారి వినోద్ బాబు వంటి ప్రముఖ గాయకులతో పాటు వర్ధమాన గాయకులు సుజాత సంధ్య,చందన, మహతి,పవన్ ఉమాపతి,డాక్టర్ భరద్వాజ,శ్రీకాంత్,నవీన్, కార్తికేయ తదితరులు మధురమైన పాటలు పాడి శ్రోత లను రసానందం లో ముంచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో.లిటిల్ ముగిక్ అకాడెమీ స్థాపకుడు రామా చారి మాట్లాడుతూ బాల సుబ్రహ్మణ్యం ప్రతిభను గుర్తించి ఎంకరేజ్ చేసే వారన్నారు తన శిష్య బృందం లోని ప్రతిభ చూసి ఎన్నో కార్యక్రమాలకు సహకరించారని గుర్తు చేసుకున్నారు. సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ బాలు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సంస్థ స్థాపకుడు చంద్ర శేఖర్ గొర్తి మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం గాయకునిగానే కాక ఉత్తమ వ్యక్తిత్వం కల వారని తమ సంస్థ అయన కోసమే స్థాపించామని అన్నారు.వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు

మేకర్ ఫెయిర్ 2023

భారతదేశం అతిపెద్ద మేకర్ ఫెయిర్ మూడవ ఎడిషన్ శనివారం, ఆదివారం (డిసెంబర్ 16,17 తేదీలలో) ప్రోటోటైపింగ్ సెంటర్ అయిన టి-వర్క్స్‌లో నిర్వహించారు. 'మేకర్ ఫెయిర్ అనేది సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ ఇతర విభాగాల్లో జరుపుకునే సృజనాత్మక ఆవిష్కరణ.



















నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
హైదరాబాద్
ఆదివారం డిసెంబర్ 17, 2023 www.navatelangana.com

సీఎంను కలిసిన గ్రూప్-1 అధికారుల సంఘం



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ గ్రూప్ -1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి హన్మంత్ నాయక్, కార్యవర్గ సభ్యులు కాకమాను శశి శ్రీ తదితరులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



శాసనసభ స్పీకర్‌గా నియమితులైన గడ్డం ప్రసాద్‌ను శనివారం ఎమ్మెల్యే క్వార్టర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక సేవకులు ఆర్ ఏ వినోద్ కుమార్ తదితరులు నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నగరంలో జంక్షన్ల పనులను సత్వరమే పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్
- సంబంధిత అధికారులతో కలిసి పనుల పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో
నగరంలో ప్రధాన కూడళ్లలో చేపట్టిన జంక్షన్ల అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం ఖైరతాబాద్ జోన్ సోమాజిగూడ, పంజాగుట్ట, ఎన్.ఎఫ్.సి.ఎల్ వద్ద పురోగతిలో ఉన్న జంక్షన్ల పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో చేపట్టిన జంక్షన్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సోమాజిగూడ జంక్షన్ పనులు పూర్తయ్యాయని అన్నారు. ఎన్.ఎఫ్.సి.ఎల్ వద్ద చేపట్టే జంక్షన్ అభివృద్ధి పనులను ట్రాఫిక్ పోలీసుల సలహాలతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ఫ్లైఓవర్ కింద ఫుట్ పాత్, సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు. అనంతరం కేబీఆర్ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిరిగి పార్కులో కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి వాకర్స్‌తో అడిగి తెలుసుకున్నారు. వాకింగ్ ట్రాక్ పునఃనిర్మాణం, ప్లాంటేషన్, ల్యాండ్ స్కేపింగ్, టాయిలెట్స్ నిర్మాణాలతోపాటు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు పూల మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రె, అడిషనల్ కమిషనర్ యు.బి.డి కష్ణ, ఎస్.ఇ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్
గత బీఆర్ఎస్ పాలనలో దగాపడ్డ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భరోసా ఇచ్చారు.ఇటీవలే ఎమ్మెల్యేగా ఎన్నికైన, ట్రేడ్ యూనియన్ నాయకులు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సన్మాన సభ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సభకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసఫ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, కె.ఏసురత్నం, కార్యదర్శులు ఎం.నరసింహ, బి.వెంకటేశం, ఓరుగంటి యాదయ్య తదితరులు కూనంనేని సాంబశివరావుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియంత కేసీఆర్ పాలనలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల శ్రమను దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసంఘటిత కార్మికుల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కేసీఆర్ క్రూరమైన అణిచివేత పాలనను అంతం చేయడంలో కార్మికుల పాత్ర అభినందనీయమన్నారు. నియంతృత్వ పాలన అంతమై ప్రజాస్వామ్య పాలన రావడం శుభపరిణామన్నారు.రాష్ట్రంలో కార్మికుల హక్కులు కాలరాయబడ్డాయని, వారు అనేక సమస్యలను ఎదుర్కుంటున్నారని, సమస్యల పరిష్కారానికి ఉద్యమించవలసిన అవసరముందని, ఉద్యమిస్తేనే ప్రభుత్వం స్పందిస్తుందని, సామూహిక పోరాటాల ద్వారా కార్మికులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, అసంఘటిత కార్మికుల సమస్యలను శాసన సభలో లేవనెత్తి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు.

టీసీసీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

- డీఈవో రోహిణి



నవతెలంగాణ-సిటీబ్యూరో
టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) లోయర్, హయ్యర్ గ్రేడ్స్‌లో డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణీ ఆర్. రోహిణి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో చేసుకున్న అప్లికేషన్‌తో పాటు సంబంధిత సర్టిఫికెట్స్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని డీఈవో తెలిపారు. డ్రాయింగ్(లోయర్ గ్రేడ్) ఈ నెల 29వ తేదీ వరకు రూ.100 ఫీజు చెల్లించాలని సూచించారు. అలాగే డ్రాయింగ్ (హయ్యర్‌గ్రేడ్)కు రూ.150, టైలరింగ్, ఎంబ్రాయిడరీ(లోయర్ గ్రేడ్) రూ.150, టైలరింగ్, ఎంబ్రాయిడరీ (హయ్యర్‌గ్రేడ్) రూ.200 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే అపరాధ రుసుం రూ.50 అదనంగా జనవరి 5వ తేదీ వరకు, రూ.75 అపరాధ రుసుంతో జనవరి 12వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. లోయర్ గ్రేడ్ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, హయ్యర్ గ్రేడ్ పరీక్షకు లోయర్‌గ్రేడ్, ఈక్వలెంట్ పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని డీఈవో చెప్పారు. ఫిబ్రవరిలో ఎగ్జామ్ ఉండనుందని ఆమె తెలిపారు.

ఉద్యమకారుల డిమాండ్‌లను పరిష్కరించాలి



- తెలంగాణ ప్రజా సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు నీరా కిషోర్

నవతెలంగాణ-ముషీరాబాద్
తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రజా సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు నీరా కిషోర్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజా సమితి పార్టీ అధ్యక్షురాలు నీరా కిషోర్ హాజరై మాట్లాడుతూ. యావత్ తెలంగాణ ఉద్యమకారులకు అభినందనలు తెలియ జేశారు. పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమ గీతం పాడి అంతమొందించారాని తెలిపారు. తెలంగాణ ప్రజా సమితి పార్టీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి యావత్ తెలంగాణ ఉద్యమకారులు సహకారం అందిం చారని అందువల్లనే ప్రభుత్వం ఏర్పాటు చేయగలి గిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యమకారులకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో సోనియా గాంధీ ఉద్యమ కారుల కాలనీ ఏర్పాటుచేసి ప్రతీ ఒక ఉద్యమకారునికి 250 గజాల స్థలంలో ఇండ్లను కట్టివాలన్నారు. ఉద్యమకారులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లో డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. జనవరి సంక్రాంతి పండగ వరకు ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే రోడ్డుపైకి వచ్చి ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు. ఉద్యమకారులు ఎవరి వైపు ఉంటారో వారి వైపు గెలుపు ఉంటుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాస్వామి, జనరల్ సెక్రెటరీ సనావుల్లా ఖాన్, అశోక్, శ్రీహరి, లక్ష్మయ్య, సయ్యద్ రఫీ, రామ్ రెడ్డి, దేశ్ పాండే, సురేష్ బాలకిషన్ ,తదితరులు పాల్గొన్నారు

వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో
వాసవి గ్రూప్ ఛైర్మెన్ పుట్టినరోజు వేడుకను హృదయపూర్వకంగా జరుపుకుంటున్న సందర్భంగా శనివారం జెడ్పీహెచ్ఎస్ మాచాబోల్లారంలో వాసవి ఫౌండేషన్ వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం సమాజంలోని ప్రజల ఆరోగ్యం కోసం చేసిన ఒక ముఖ్యమైన చర్య. ఈ వైద్య శిబిరంలో ముగ్గురు ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని, వారి నైపుణ్యతను ప్రదర్శించారు. చెవి, ముక్కు, గొంతు వైద్యులు, నేత్ర వైద్యులు, దంత వైద్యులు కలిసి పాల్గొని, ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్య, డాక్టర్ యజ్ఞాన్‌ల కంటి పరీక్షలు, కంటి ఆరోగ్య పరిశీలన, దంత పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యల పరిష్కారం వంటి సేవలందించి, ప్రజల ఆరోగ్యం పట్ల ఎనలేని శ్రద్ధ వహించారు.

ఈ వేడుక కేవలం పుట్టినరోజు వేడుక కంటే ఎక్కువ, సమాజం అభివృద్ధికి తాము చేసే కృషికి నిదర్శనం అని వారు తెలిపారు. స్థానికులు ఈ విలువైన వైద్య సేవలను పొంది, వాసవి గ్రూప్ కేవలం ఇండ్లు కట్టడం మాత్రమే కాకుండా, సమాజం సమగ్ర ఆరోగ్యంపై దృష్టి పెట్టి, సంఘాన్ని నిర్మిస్తుందని మరోసారి నమ్మకం కలిగించిందని చెప్పారు. ఈ గుర్తుండిపోయే కార్యక్రమం మనం సేవ చేసే సమాజంలో శ్రద్ధ, ఐక్యత భావాన్ని పెంపొందించింది.

సకాలంలో ధ్రువీకరణ పత్రాలు మంజూరు

- నాంపల్లి మండల తహసిల్దార్ ప్రేమ్ కుమార్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్
నాంపల్లి రెవెన్యూ మండల పరిధిలో దరఖాస్తుదారులకు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో మంజూరు చేస్తున్నామని నాంపల్లి మండల తహసీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం నాంపల్లి మండల కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకున్న కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను సత్వరమే మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ధ్రువీకరణ పత్రాలు జాప్యం లేకుండా జారీ చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిం చకుండా ఆన్‌లైన్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, విచారణ జరిపిన అనంతరం అర్హులకు సత్వరమే ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సందర్భంగా పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల లబ్దిదారులకు చెక్కులను మంజూరు చేస్తామన్నారు.



తెలంగాణ విద్యార్థులకు మొదటి బహుమతి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్
ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ప్రాంతీయ రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలో తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ విద్యార్థులు జి సహస్ర, ఎన్ అక్షయలు మొదటి బహుమతి సాధించారు . ఏడి అప్పలనాయుడు, వరంగల్ డీపీఎం అధికారిని స్వప్న మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డైరెక్టర్ హైమావతి అభినందించారు.

బీసీ డిమాండ్లను అమలు చేయాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి

నవతెలంగాణ-ముషీరాబాద్
మ్యానిఫెస్టోలో పెట్టిన బి.సి డిమాండ్లను అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను తొందరగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతానికి పెంచాలని, విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 52శాతానికి, పెంచాలని జనాభా గణాల్లో కులగణన చేపట్టాలని, ప్రతీ కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని పునరు ద్ధరించి, ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతిం చాలని కోరారు. బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు బి.సి గురుకుల పాఠ శాలలు మంజూరు చేయాలన్నారు. పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్‌ను పెంచాలని, బీసీ గురుకుల పాఠశాలలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్నందున అదనంగా 119 బీసీ గురుకులాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కులాంతర వివాహాలు చేసుకునే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం రూ. 2 లక్షల 50 వేలకు పెంచాలని, బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు పెంచాలని కోరారు. ఈ ప్రతి నిధి బృందంలో గుజ్జ కృష్ణ, రాజేందర్, అనంతయ్య, నీల వెంకటేష్, భూపేష్ సాగర్, పి. సుధాకర్, వేముల రామ కృష్ణ, పద్వీ గౌడ్, నరసింహ గౌడ, గుజ్జ కృష్ణ యాదవ్, కృష్ణ మూర్తి, శివ కృష్ణ, శివ, మల్లేష్ తదితర బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసిన సీకే మూర్తి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన ర్సింహను సచివాలయంలో శుక్రవారం కాంగ్రెస్ గోషా మహల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు సీకే మూర్తి కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.



'యువతకు మ్యాజిక్‌లో శిక్షణ'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్
భారత్ శ్రీలంక దేశాల్లో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహితులైన యువతకు మ్యాజిక్‌లో శిక్షణ, ప్రదర్శనల నిర్వహణ ఇచ్చేందుకు శ్రీలంక మ్యాజిక్ సర్కిల్, హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ ఒప్పందం కుదుర్చుకున్నాయి.ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీలంక మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షులు రోహన్ శేఖర, హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షులు టి.విజయ్ కాంత్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్, శ్రీలంక దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా మెరుగుపడటానికి ఈ మ్యాజిక్ శిక్షణ కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. త్వరలో తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిస్తామని, అత్యంత ప్రతిభ కనబరిచిన యువతకు శ్రీలంక దేశంలో శిక్షణ అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం (టీటీఏ) అధ్యక్షులు వంశీరెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.ద్వారకానాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. సీసన్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ శనివారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించింది.ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డా.హరిచరణ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని దిడ్డి సుధాకర్ ప్రారంభించి మాటాడుతూ ఆప్ పాలిత రాష్ట్రాల్లో అన్ని వర్గాల ప్రజలకు విద్య, విద్యుత్, నీరుతో పాటు వైద్యం ఉచితంగా అందజేస్తున్నారని పేర్కొన్నారు. మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం రూ.10 లక్షలకు పెంచడం అభినందనీయమే కానీ మొత్తం వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందజేయాలని కోరారు.సీసన్స్ హాస్పిటల్స్ యాజమాన్యం ఆప్ కార్యాలయంలో ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వివిధ టెస్టులు చేసి, ఔషదాలు ఉచితంగా అందించడం అభినందనీయం అని చెప్పారు.ప్రతిఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య రక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డా.హరిచరణ్ మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, పుట్ట పాండురంగయ్య అధికార ప్రతినిధులు ఆపస, పరీక్షిత్, జావీద్ షరీఫ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, నేతలు రాకేష్ సింగ్, కొడంగల్ శ్రీనివాస్, శ్రీకాంత్, జైసింగ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు అభినందనలు తెలిపిన భూపేష్ సాగర్



నవతెలంగాణ - ముషీరాబాద్
తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు నీరడి భూపేష్ సాగర్ అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.



సూర్యకాంతం ఓ ప్రత్యేకం

రంగుల ప్రపంచం... అందులోకి రావాలని పేరు ప్రఖ్యాతులు గడించాలని ఎందరో కలలు కంటుంటారు. మరికొందరు కేవలం ఊహాలోకానికే పరిమితమైతే, కొందరికి అనుకోకుండా అవకాశాలు వస్తాయి. అదే సినిమా రంగం. ఈ రంగంలోకి అడుగుపెట్టాలంటే కలలు కనడమే కాదు అవకాశాలు రావాలి. వాటి కోసం పగలనకా, రాత్రనకా కష్టపడాలి. మరీ ముఖ్యంగా మన వాక్కు ఎవరైనా ఈ రంగంలో ఉండి తీరాలి. అప్పడే ఈ రంగంలో రాణించడం తేలికవుతుంది. అలాంటి రంగంలో తన నైపుణ్యంతో, స్వశక్తితో ఎదిగిన నటి సూర్యకాంతం. ఈ ఏడాది శతజయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ రోజు ఆమె వర్ధంతి సందర్భంగా మన తెలుగింటి గయ్యాళి అత్త పరిచయం నేటి మానవిలో...

అవకాశాల కోసం ఆశగా ఎదురు చూసే ఈ సినిమా ప్రపంచం కొన్ని ఏండ్ల కిందటే అంటే 1921లో ప్రారంభమయింది. అప్పటి నుండి ఎందరో నటి నటులు ఈ రంగంలోకి వచ్చారు. కొందరి నటులు గుర్తుండిపోతే, మరికొందరు శాశ్వతంగా చిరస్థాయిగా వారి పాత్రల ద్వారా మరచిపోలేని కీర్తిని గడించుకుంటారు. ఆ కోవలోకే వస్తారు సూర్యకాంతం.

నటించాలనే కోరికతో

సూర్యకాంతం అప్పటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని వెంకటకృష్ణరాయపురంలో బ్రాహ్మణ కుటుంబంలో 1924 అక్టోబర్ 28వ తేదీన జన్మించారు. తల్లిదండ్రులకు సూర్యకాంతం 14వ సంతానం. ఆరేండ్ల వయసులోనే పాటలు పాడటం, నాట్యం నేర్చుకున్నారు. చిన్నతనంలో హిందీ సినిమా పోస్టర్లు ఈమెను బాగా ఆకర్షించేవి. అప్పటి నుంచి సినిమాల్లో నటించాలనే కోరిక ఎక్కువై చెన్నై చేరుకున్నారు. సూర్యకాంతం అంటే గుర్తుకు వచ్చేది గయ్యాళి తనమే. ఎటువంటి పాత్రలో నైనా పరకాయ ప్రవేశం చేసి తన నటన ద్వారా ప్రేక్షకుల మనసులో శాశ్వతంగా నిలిచిపోవడం ఆమెకే చెల్లింది.

లీలాకుమారి సాయంతో...

మొదటి సారి ఆమె జెమినీ స్టూడియో వారు నిర్మించిన 'చంద్రలేఖ' చిత్రం ద్వారా ఒక నర్తకిగా పరిచయం అయ్యారు. తర్వాత 'ధర్మాంగదా' చిత్రంలో మూగవేషం వేశారు. ఇలా చిన్న చిన్న పాత్రలు వేస్తూ నటి లీలాకుమారి సాయంతో మొదటిసారిగా 'నారద నారది' సినిమాలో సహాయ నటిగా చేశారు. అయితే ఎంత ప్రయత్నించినా చిన్న చిన్న పాత్రల్లోనే అవకాశాలు వచ్చేవి. ఇది నచ్చక జెమినీ స్టూడియో నుండి బైటకి వచ్చేసారు.

కుటుంబ పరిస్థితుల రీత్యా

హిందీ సినిమాల్లో నటించాలనే కోరిక ప్రగాఢంగా ఉండేది. ఆ కోరికతో బొంబాయి వెళ్లాలని అనుకున్నారు. అయితే కుటుంబ పరిస్థితుల రీత్యా వెళ్లలేక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అలాంటి సమయంలోనే తను కలలుకంటున్న నాయిక పాత్ర 'సౌదామిని' చిత్రం ద్వారా వచ్చింది. అయితే ఆ సమయంలో కారు ప్రమాదం జరిగి ముఖానికి గాయం అవడంతో ఆ అవకాశం కోల్పోయారు. తిరిగి కోలుకున్నాక 'సంసారం' చిత్రంలో గయ్యాళి పాత్ర వచ్చింది. ఆ తర్వాత ఆమె వెను తిరిగి చూసుకోలేదు. 'కోడరికం' చిత్రం ఆమెకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది.

మనసు సున్నితం

అప్పటి రోజుల్లో అనేక సాంఘిక చిత్రాల్లో రేలంగి - సూర్యకాంతం, రమణారెడ్డి - సూర్యకాంతం, ఎస్వీ రంగారావు- సూర్యకాంతం, గుమ్మడి- సూర్యకాంతం జంటలుగా నటించేవారు. వీరి నటనతో హాస్యాన్ని పండించే వారు. షూటింగుల్లో జోకులు చెప్పడం సూర్యకాంతం సరదాల్లో ఒకటి. షూటింగ్ విరామ సమయాల్లో అందరితోనూ సరదాగా కబుర్లు చెబుతూ నవ్వుతూ, నవ్విస్తూ తన మంచితనంతో ఎదుటివారి హృదయాలను గెలుచుకునేవారు ఓ సినిమాలో నాగయ్యను నోటికి వచ్చినట్లు తిట్టాలి. ఆ షాట్ అయిపోయిన తర్వాత ఆయన కాళ్ళ మీద పడి క్షమించండి అని వేడుకున్నారు. 'పాత్ర తిట్టిందమ్మా, నువ్వెందుకు బాధపడతావుల' అని నాగయ్య లేవనెత్తితే కన్నీళ్లు తుడుచుకున్నారు. నటిగా గయ్యాళిగా కనిపించే ఆమె మనసు ఎంత సున్నితమైనదో తెలుసుకునేందుకు ఇదొక చక్కటి ఉదాహరణ. దబాయింపు, కచ్చితత్వము ఉన్న మనిషే అయిన మనసు మాత్రం సున్నితం.



హృదయాల్లో నిలిచిపోయారు

గయ్యాళి తనంతో పాటు అమాయకత్వంను కూడా జోడించి నటించగలిగిన నటి సూర్యకాంతం. ఎడమ చేతిని ఝళిపిస్తూ, కుడి చేతిని నడుం మీద పెట్టుకుని 'నీ జిమ్మడా, నీ మొహం మండ, నీ మొహం దొంగలు తొల, ఎక్కడ చచ్చ రుద్ర, అయ్యో అయ్యో మీకేం పోయే కాలం వచ్చిందిరా' అనే డైలాగులు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయాయి. 'అత్తా ఒకింటి కోడలే' చిత్రంలో కూతురి పట్ల మమకారం, కోడలి పట్ల దురుసు ప్రవర్తన కలిగిన పాత్రలో ఎంతో బాగా నటించారు. 'చదువుకున్న అమ్మాయిలు' సినిమాలో రేలంగి భార్యగా నటించారు. అందులో భర్త తెచ్చిన పూలు పెట్టుకుని జడ వేసుకుని సిగ్గుపడే సీన్ ప్రేక్షకులకు నవ్వుతెప్పిస్తుంది.

నిజ జీవితంలో...

'అదృష్టవంతులు' సినిమాలో పద్మనాభం తల్లిగా, పెసరట్ల పెరమ్మగా ఛాయాదేవితో గొడవ పడుతూ సై అంటే సై అంటూ హాస్యాన్ని పండించారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సినిమాలు, ఎన్నో వైవిధ్యమైన పాత్రలు. సినిమాల్లో గయ్యాళి పాత్రలు వేస్తూ సూర్యకాంతం అంటే గయ్యాళి అనే పేరు తెచ్చుకున్నారు. అయితే నిజ జీవితంలో మాత్రం ఆమె గొప్ప మానవతా వాదీ. చాలా ఓర్పు, సహనం కలిగిన మనిషి. అందరి మంచి కోరుకునేది. పది మందికి కడుపు నింపేది. షూటింగులకు వచ్చినప్పుడు ఇంటి నుండి ఏవో తినుబండారాలు తేవడం అందరికి పంచిపెట్టడం చేసేవారు.



చెరగని ముద్ర

సినిమా రంగ చరిత్రలో ఎంతో మంది నటి నటుల్ని చూసి ఉండవచ్చు. కానీ సూర్యకాంతం ఒక ప్రత్యేకం. ఆవిడలాంటి నటి ఇక రారు. సినిమాలలో అత్తారికాన్ని చేలాయించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారమే. ఒకే రకం పాత్రల్ని ఎక్కువ సినిమాల్లో నటించిన నటిగా గుర్తింపు పొందారమే. దాదాపు 750కి పైగా చిత్రాలలో నటించి ఎన్నో గుర్తుండి పోయే పాత్రల్లో వొదిగి పోయారామే. సూర్యకాంతం శత జయంతి వేడుకల సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ...

\- పాలపర్తి సంధ్యారాణి



ఇట్లా చేద్దాం

గుడ్డులోని తెల్లసొన బాగా గిలక్కొట్టి, కంటి చుట్టూ రాసి పదిహేను నిమిషాల పాటు అలాగే ఉండాలి. ఆరిన తర్వాత కడగాలి. ఇలా రోజూ చేస్తూంటే కండ్లు అందంగా కనిపిస్తాయి.





మృదువైన చర్మానికి

చలికాలం వచ్చిందంటే కాళ్ల పగుళ్లు, చర్మం పొడిబారిపోవడం, పెదాల పగుళ్లు, జుట్టు చిట్లిపోవడం వంటి పలు సమస్యలు వెంటాడుతాయి. అలాంటివారు ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తే సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

- పిల్లలకు స్నానం చేయించే ముందు ఆలివ్ ఆయిల్‌ను ఒంటికి పట్టించి, మృదువుగా మర్దనా చేసి, సెనగపిండితో రుద్ది స్నానం చేయిస్తే పిల్లల లేతచర్మం ఎంతో కాంతిగా వుంటుంది. ఎముకలు ధృడపడతాయి, రక్తప్రసరణ బాగా జరుగుతుంది.
- ఆలివ్ ఆయిల్‌ను తరచుగా పెదాలకు రాస్తూంటే పెదాలు పగలకుండా మృదువుగా వుంటాయి.
- ఆలివ్ ఆయిల్‌లో తాజా గులాబీపూల రసాన్ని కలిపి పెదాలకు రాస్తుంటే పెదాలు పగలవు.
- కేశాలు పటిష్టంగా వుండాలంటే ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి, వెంట్రుకల కుదుళ్ళకు పట్టించి, పది పదిహేను నిమిషాల తర్వాత తలస్నానం చేస్తే జుట్టు రాలిపోకుండా వుంటుంది.
- ఈ ఆయిల్‌లో వెల్లుల్లిపొట్టును కాల్చిన పొడిని కలిపి కానీ లేదా వెల్లుల్లి పొట్టును అలాగే ఆయిల్‌లో కలిపి కాచి కానీ తలకు రాసుకుంటే జుట్టు నల్లబడటమే కాకుండా త్వరగా జుట్టు నెరవదు.
- పొడిచర్మం ఉన్నవారు ఆలివ్‌ఆయిల్‌లో నిమ్మరసాన్ని కలిపి తరుచుగా ముఖానికి రాస్తూంటే ముఖ చర్మం తేమగా ఉంటుంది. కాంతిగానూ, మృదువుగానూ మారుతుంది.
- ఆలివ్‌ఆయిల్‌లో పసుపు పొడిని కలిపి పాదాల పగుళ్ళకు, వేళ్ళమధ్య పాసిన చర్మానికి రాస్తూంటే ఆ బాధ తగ్గిపోయి చర్మం చక్కగా ఉంటుంది.

మీరు 65..మేము 54 అనడం దేనికి సంకేతం?

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా కులాలు, మతాలు, తెగల మధ్య అస్థిత్వ భావజాలాన్ని ఉపయోగించి పబ్బం గడుపుకుంటున్న బీజేపీతో బీఆర్ఎస్ అంటకాగదలచుకున్నదా? అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభను అస్థిరం చేసే ఇలాంటి ప్రసంగాలను బీఆర్ఎస్ నాయకులు చేయడం సరికాదని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతోపాటు, ఇతర వాగ్దానాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వాటిని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు ప్రజా సమస్యలపై చర్చలకు, పరిష్కారాలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. సభ నడిచే సమయం మరింత పెరగాలనీ, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా ఉండాలని కోరారు.

షేక్ సాబ్జీ మృతికి తమ్మినేని సంతాపం

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం పట్ల తమ్మినేని వీరభద్రం సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉపాధ్యాయ రంగంలో చురుకైన నాయకుడిగా ఆయన పనిచేశారని పేర్కొన్నారు. ఆయన మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరనిలోటని తెలిపారు.

రేవంత్ రెడ్డి రేపు యాడుంటడో?

- కాంగ్రెస్ బతికిబట్టగట్టింది మావల్లనే
- ఆ పార్టీ వల్ల మాకు పదవులు రాలేదు : హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ఏబీవీపీ నుంచి షురూ అయ్యాడనీ, ఆ తర్వాత టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లోకి మారిన ఆయన రేపు యాడ ఉంటాడో తెలియదని బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు అన్నారు. పదవుల్ని గడ్డిపోచల్లా త్యజించిన చరిత్ర తమ పార్టీదని చెప్పారు. 2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందే టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఉట్టిగనే తమకు పదవులు ఇచ్చినట్టుగా రేవంత్‌రెడ్డి మాట్లాడటాన్ని ఖండించారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కాకుండానే హరీశ్‌రావును మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు మాట్లాడారు. చంద్రబాబు హయాంలో కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేదన్న విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే తెలంగాణ ఇస్తామని ప్రణబ్‌ముఖర్జీ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. కేసీఆర్‌ను ఎంపీ గెలిపించామని మాట్లాడటాన్ని కూడా తప్పుబట్టారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో తెలంగాణ అంశాన్ని చేర్చితేనే యూపీఏ ప్రభుత్వంలో చేరుతామని సోనియాగాంధీకి కేసీఆర్ తేల్చిచెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఆనాడు పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి చేసిన రాష్ట్రపతి ప్రసంగంలో సంప్రదింపుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. షిప్పింగ్ పోర్ట్‌పోలియో డీఎంకే పార్టీ తమకు ఇవ్వాలని పట్టుబడితే..తాను తెలంగాణ కోసం వచ్చానని కేంద్ర మంత్రి పదవిని కేసీఆర్ స్వచ్ఛందంగా వదులుకున్న చరిత్ర తమదని చెప్పారు. పోతిరెడ్డిపాడు, పులిచింతల, 610 జీవో, ఫేక్ ఎన్‌కౌంటర్లను వ్యతిరేకిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి బయటకు వచ్చామని గుర్తుచేశారు. పోతిరెడ్డిపాడు ఆపాలని ఓ బడ్జెట్ సెషన్ అంతా తాము ఆందోళన చేశామన్నారు.

తెలుగు అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు కల్పించండి

- కేరళ సీఎంకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శబరిమలలో తెలుగు అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కేరళ సీఎం పినరయి విజయన్‌ను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం లేఖ రాశారు. కేంద్రం తరపున అవసరమైన సాయం చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల తొక్కిసలాటలో బాలిక చనిపోవడం బాధాకరమని తెలిపారు.

అక్రమం పేరిట నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల గాజుల రామారం డివిజన్ పరిధిలో ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ ఉన్నతాధికారులు శనివారం కూల్చేశారు. కబ్జాదారుల చేతుల్లో మోసపోయి.. కష్టార్జితంతో కొన్న పేదలు లబోదిబోమంటున్నారు. ఇండ్లను కూల్చేస్తే తమకు చావే దిక్కని బాధితులు జేసీబీలకు అడ్డంగా నిలబడి ఆందోళన చేశారు. కిరోసిన్ పోసుకునేందుకు యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వివరాలిలా ఉన్నాయి..

కుత్బుల్లాపూర్ మండలం కైసర్ నగర్, దేవేందర్ నగర్ ప్రాంతాల్లో రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 307, 342, 329, 307 (ఎస్.ఎఫ్.సి)లో వందల ఇండ్లు ఉన్నాయి. అవి అక్రమ కట్టడాలంటూ అధికారులు జేసీబీలతో కూల్చేశారు. ఉదయం నుంచే ఆయా ప్రాంతాల్లో జగద్గిరిగుట్ట పోలీసులు, సీఆర్పీఎఫ్ పోలీసుల బందోబస్తు మధ్యన కూల్చివేతలకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆర్డీఓ శ్యామ్‌ప్రకాశ్ గుప్తా మాట్లాడుతూ.. కొద్ది రోజులుగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం శివారు ప్రాంతాల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో.. పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసుల బందోబస్తు నడుమ సుమారు 200 నిర్మాణాలను కూల్చేశామని, మిగతా వాటిని కూడా పూర్తిగా రెండు మూడ్రోజుల్లో కూల్చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో చిన్న చిన్న గదులు నిర్మించి పేదలకు విక్రయిస్తున్న కబ్జాదారులపై కేసులు పెడుతున్నామని, పీడీ యాక్ట్‌లు నమోదు చేయాలని పోలీసులకు చెప్పామన్నారు. ఇలాంటి అక్రమ కట్టడాల మధ్య కరెంట్ మీటర్లు, స్తంభాలు మంజూరు చేసిన విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదించే ప్రయత్నం చేయగా, ఎవరూ స్పందించట్లేదని, వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ భూములను గుర్తించి కంచె ఏర్పాటు చేస్తామని ఆర్డీవో తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రెహమాన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బాధితుల గగ్గోలు

గాజులరామారంలో ప్రభుత్వ స్థలంలో కొందరు గదులు నిర్మించి పేదలకు అమ్మినట్టు తెలుస్తోంది. వాటిని అధికారులు కూల్చేయడంతో కొన్న పేదలు లబోదిబోమన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడికి రావడంతో నిర్మాణదారులు రోదించారు. తమకు చావే దిక్కు అంటూ కొంతమంది పేదలు గుండెలు బాదుకున్నారు. అప్పు సప్పు చేసి బంగారం, నగలు అమ్మి రూ. లక్షలు పోసి స్థలాలను కొన్నామని, తాము మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీబీ ముందు ఆందోళన చేస్తున్న క్రమంలో అధికారులకు, బాధితులకు వాగ్వివాదం జరిగింది. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో కొందరు తమ ఇండ్లు కూల్చేస్తే చచ్చిపోతామంటూ కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకునేందుకు ప్రయత్నించారు. వెంటనే అక్కడున్న వారు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. పేద ప్రజలను మోసం చేస్తున్న భూకబ్జాదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

అప్పు చేసి కొన్నాం : బాధితుడు చంద్రయ్య



పుస్తెలతాడుతోపాటు అప్పు చేసి స్థలాన్ని కొన్నాం. ఇప్పుడు ఇలా కూల్చివేయడంతో తమలాంటి గరీబోడిని ఆదుకునేది ఎవరు..? సీఎం రేవంత్ రెడ్డి తమలాంటి పేదలను ఆదుకోవాలని, లేకపోతే తమకు చావే దిక్కు అని చంద్రయ్య వాపోయాడు.

ఇప్పుడైనా ప్రభుత్వ భూములను కాపాడండి
సీపీఐ మండల కార్యదర్శి ఈ.ఉమామహేష్



గాజులరామరం డివిజన్ పరిధిలో అధికారులు అక్రమ నిర్మాణాలను భారీగా కూల్చివేశారని.. కానీ మొత్తంగా తొలగించలేదని సీపీఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. గతంలో కూడా భారీ కూల్చివేతలు చేసి వదిలేస్తే మళ్లీ అక్రమ నిర్మాణాలు వెలిశాయని, భూమిని పరిరక్షించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతిమంగా పేదలు నష్టపోతున్నారన్నారు. అధికారులు చిత్తశుద్ధితో ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల నుంచి పోరాడుతుంటే అప్పుడే పట్టించుకుంటే ఇంత మంది పేదలు కబ్జాదారుల చేతిలో మోసపోయే వాళ్ళు కాదన్నారు. ఆ స్థలంలో ఇప్పటికైనా ప్రభుత్వ భూమి అని చెప్పే కంచెలు వేయ్యాలని కోరారు. ఈ కూల్చివేతలు తాత్కాలికం కాకుండా శాశ్వత పరిష్కారం కావాలని, మరోసారి కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వాడి వే'ఢీ'గా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగారు. తమ వైపు నుంచి ఒక్కరు మాట్లాడితే అధికార పక్షం వైపు నుంచి ముఖ్యమంత్రితో సహా నలుగురు మంత్రులు దాడి చేయటమేంటని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలోని అంశాలను ఆయన ఏకరువు పెడుతూ...'ఇంతటి దారుణమైన ప్రసంగాన్ని నేనెప్పుడూ చూడలేదు. ఈ ప్రసంగాన్ని చూసి సభలో ఒక సభ్యుడిగా సిగ్గు పడుతున్నా...' అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు. 'వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి.. తీర్థయాత్రలకు పోయిందనే' చందంగా కాంగ్రెస్ వ్యవహారశైలి ఉందంటూ దుయ్యబట్టారు. పదేండ్ల తమ హయాంని విధ్వంస పాలనంటూ అధికార పార్టీ చెబుతున్న నేపథ్యంలో దేశాన్ని, రాష్ట్రాన్ని దశాబ్దాల తరబడి పాలించి దివాళా తీయించిన కాంగ్రెస్ విధానాలను ఏమనాలంటూ ఆయన ఘాటుగా ప్రశ్నించారు.

కేటీఆర్ విమర్శలకు సీఎం రేవంత్ సైతం ధీటుగా సమాధానమిచ్చారు. కొంతమంది 'ఎన్ఆర్ఐ'లకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అంటే తెలియదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను ఉద్దేశించి ఆయన ఎద్దేవా చేశారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు సిరిసిల్లలో ఉద్యమ నాయకుడైన కెకె మహేందర్‌రెడ్డి చేసిన కృషిని పక్కనబెట్టి... తన కుమారుడైన ఎన్ఆర్ఐ కేటీఆర్‌కు మేనేజ్‌మెంట్ కోటాలో మాజీ సీఎం (కేసీఆర్) టిక్కెట్టును ఇచ్చారని దుయ్యబట్టారు. సభలో సభ్యుల సంఖ్య ముఖ్యం కాదనీ, ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన వివిధ అంశాలపై సాయంత్రం సమాధానమిచ్చిన రేవంత్... గత బీఆర్ఎస్ సర్కారు వైఫల్యాలను తూర్పారబట్టారు. ప్రగతి భవన్ గడీలను బద్ధలు కొట్టాం.. ఇనుప కంచెలను తొలగించామంటూ వ్యాఖ్యానించారు.

మరోవైపు ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, సీపీఐ సభ్యుడు కూనంనేని అధికార, విపక్షాలు రెండింటికీ చురకలంటించారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలు గతంలో బీఆర్ఎస్‌ను, ఇప్పుడు కాంగ్రెస్‌ను గెలిపించారని అక్బర్ గుర్తు చేశారు. కానీ ఆ రెండు పార్టీలు ఈ ఎన్నికల్లో ఒక్క ముస్లిం అభ్యర్థినీ గెలిపించుకోలేకపోయాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా ఉద్యమాలపై అణచివేత, వాటిపై నిర్బంధం కొనసాగాయని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను కాంగ్రెస్ మద్దతుతో గెలిచినప్పటికీ ఆ ప్రభుత్వం చేసే ప్రతి పనినీ సమర్థించబోనని అన్నారు. ఈ రకంగా శాసనసభ విమర్శలు, ప్రతి విమర్శలు, వాగ్బాణాలు, సెటైర్లతో గతంలో వైఎస్, చంద్రబాబుల హయాంను తలపించింది. సీఎం సమాధానం అనంతరం సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ : స్పీకర్

తొలుత ఉదయం 10.05 నిమిషాలకు సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్ ఎన్నికైనట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తమకు సమాచారం అందించారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. అధికార పక్షం తర్వాత ఆ పార్టీకే అత్యధిక మంది సభ్యులున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌ను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తిస్తున్నామని ఆయన తెలిపారు. అందువల్ల ఆ పార్టీ పక్షనేత కె.చంద్రశేఖరరావును ప్రధాన ప్రతిపక్ష నేతగా స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభాపతి సూచన మేరకు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని అధికార పార్టీ సభ్యుడు టి.రామ్మోహన్‌రెడ్డి ప్రతిపాదించారు. ఆ తీర్మానాన్ని అదే పార్టీకి చెందిన జి.వివేక్ బలపరిచారు.

ఇది ప్రజాస్వామ్యం.. రాచరికం కాదు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం ఆయన మాట్లాడుతూ నిర్బంధం నుంచి తెలంగాణకు స్వేచ్ఛావాయువులు వచ్చాయంటూ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. తాను ఆర్టీసీ బస్సు, మెట్రోలో ప్రయాణిస్తాననీ, ప్రజల మాటలను గమనిస్తానని అన్నారు. తన ప్రసంగంలో దాశరథి పాట, కాళోజీ, రవీంద్రనాథ్ ఠాగూర్, అబ్రహం లింకన్ మాటలను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. ఈ పది రోజుల్లో కాంగ్రెస్ పాలనలో ఉన్న స్వేచ్ఛ చివరి రోజుల వరకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళల స్వతంత్రతకు, స్వేచ్ఛగా సంపాదించే హక్కుకు దోహదపడుతుందని చెప్పారు. అయితే ఆర్టీసీకి ప్రతినెలా ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం అభినందనీయమని అన్నారు. ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చాలనీ, పీహెచ్‌సీలు, యూహెచ్‌సీలు, సీహెచ్‌సీలను పటిష్టం చేయాలని కోరారు. కౌలు రైతులకూ రైతుబంధు వర్తింపచేస్తామనే హామీ ఇవ్వడాన్ని అభినందించారు. ల్యాండ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అసైన్డ్ భూములను కబ్జా చేసిన వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షం, పాలకపక్షం అని కాకుండా అందరం ప్రజలపక్షం ఉండాలని చెప్పారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖలకు సంబంధించిన ఆర్థిక పరిస్థితి, అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై విచారణ జరపాల్సిందేనని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు నాలుగుసార్లు ప్రగతి భవన్‌కు వెళ్లినా కలవలేదని చెప్పారు. 160 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కూడా కలిసే సమయం లేదా?అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. అపాయింట్‌మెంట్ కావాలని 30 సార్లు లేఖ రాశాననీ, చివరికి శాసనమండలి ఛైర్మెన్ దృష్టికి కూడా తెచ్చానని గుర్తు చేశారు. అయినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. ఇది ప్రజాస్వామ్యం, రాచరికం కాదన్నారు. కానీ ఈ పది రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డిని నాలుగు సార్లు కలిశానని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తేవాలని కోరారు. రాష్ట్రంలో మిగిలిన కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పారు. ప్రభుత్వ బడుల బాగుకోసం చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్మికులతో పాఠశాలల పరిశుభ్రత పనులకు స్వస్తి పలకాలనీ, స్వచ్ఛ కార్మికులను నియమించాలని కోరారు. విద్యార్థులు ప్రయివేటు బడులకు ఎందుకు వెళుతున్నారో పరిశీలించాలని చెప్పారు. హైదరాబాద్‌లో 80 శాతం, మేడ్చల్‌లో 82 శాతం, సంగారెడ్డిలో 72 శాతం మంది పిల్లలు ప్రయివేటు బడుల్లో చదువుతున్నారని వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన యోధులను స్మరిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని బలపరుస్తున్నానని చెప్పారు.

కలవరపరుస్తున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్లుగా నియమించాలని సుప్రీంకోర్టు సూచించే రోజు కోసం ఎదురు చూస్తున్నానని వ్యాఖ్యానించారు.

ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఫెడరలిజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని జస్టిస్ నారిమన్ అభిప్రాయపడ్డారు. 'అప్పటికే రాష్ట్రపతి పాలన అమలులో ఉన్న జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని విభజించడం వెనుక కీలకమైన ఉద్దేశం ఉంది. రాష్ట్రపతి పాలనను సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగించరాదన్న ఆర్టికల్ 356లోని ఓ క్లాజును నీరుకార్చడమే దీని ఉద్దేశం. సుప్రీంకోర్టు తన నిర్ణయంలో కీలక ప్రశ్నను వదిలేసింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని సొలిసిటర్ జనరల్ ఇచ్చిన హామీని పరిగణనలోకి తీసుకుంది. అయితే ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చే అధికారం సొలిసిటర్ జనరల్‌కు లేదు. శ్రేయా సింఘాల్ కేసులో ఇచ్చిన తీర్పులో అలాంటి హామీని నేను అంగీకరించలేదు' అని నారిమన్ వివరించారు.



అఖండ విజయం

అమ్మాయిలు అద్భుతం చేశారు. స్వదేశంలో ఇంగ్లాండ్‌పై తొలిసారి టెస్టు విజయం రుచి చూశారు. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ఏకైక టెస్టులో ఇంగ్లాండ్‌ను 347 పరుగుల తేడాతో చిత్తు చేసిన టీమ్ ఇండియా అమ్మాయిలు సిరీస్‌ను సొంతం చేసుకున్నారు.

టీ20 సిరీస్‌లో ఇంగ్లీశ్ అమ్మాయిల జోరు చూశాక..ఎవరు ఊహించారు ఇంగ్లాండ్‌తో టెస్టును మనోళ్లు రెండున్నర రోజుల్లోనే ముగిస్తారని? రెండు ఇన్నింగ్స్‌ల్లో ఇంగ్లాండ్ కనీసం 140 పైచిలుకు పరుగులు కూడా చేయలేదని? డివై పాటిల్ స్టేడియంలో మన అమ్మాయిలు ఇవన్నీ సాధ్యం చేశారు. అగ్రజట్టు ఇంగ్లాండ్‌ను మట్టికరిపించి.. అఖండ విజయం సొంతం చేసుకున్నారు. 1-0తో టెస్టు సిరీస్ ట్రోఫీని దక్కించుకున్నారు.

- ఇంగ్లాండ్‌పై ఏకైక టెస్టులో భారత్ జయభేరి
- 347 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ చిత్తు
- భారత్ 428/10, 186/6 డిక్లేర్డ్
- ఇంగ్లాండ్ 136/10, 131/10


టెస్టు సిరీస్ ట్రోఫీతో భారత మహిళల జట్టు సెల్ఫీ సంబురం

నవతెలంగాణ-ముంబయి

ఏకపక్షంగా సాగిన ఏకైక టెస్టులో ఇంగ్లాండ్‌ను 347 పరుగుల తేడాతో చిత్తు చేసిన టీమ్ ఇండియా అమ్మాయిలు టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకున్నారు. బ్యాట్‌తో, బంతితో సమిష్టిగా కదం తొక్కిన హర్మన్‌ప్రీత్ సేన.. రెడ్ బాల్‌తో ఇంగ్లాండ్‌ను చిత్తు చేశారు. ఓవర్‌నైట్ డిక్లరేషన్‌తో ఇంగ్లాండ్‌కు 479 పరుగుల రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్.. 27.3 ఓవర్లలోనే లాంఛనం ముగించింది. స్పిన్నర్లు దీప్తి శర్మ (4/32), రాజేశ్వరి గైక్వాడ్ (2/20) సహా పేసర్లు పూజ (3/23), రేణుక సింగ్ (1/30) వికెట్ల వేటలో విజృంభించారు. దీంతో ఇంగ్లాండ్ ఛేదనలో 131 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 35.3 ఓవర్లలో 136 పరుగులకే చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాట్‌తో 67 పరుగుల విలువైన అర్థ సెంచరీతో చెలరేగిన దీప్తి శర్మ.. ఐదు వికెట్ల ప్రదర్శన చేసింది. ఓవరాల్‌గా 87 పరుగులు, 9 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. టెస్టు సిరీస్ ట్రోఫీని అందుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్.. అరంగ్రేట బ్యాటర్ శుభ సతీశ్‌కు అందించింది. టీమ్ ఇండియా అమ్మాయిలు డిసెంబర్ 21 నుంచి కంగారూ సవాల్ ఎదుర్కోనున్నారు. ఆస్ట్రేలియాతో ఓ టెస్టుతో మొదలెట్టి.. మూడు టీ20, మూడు వన్డేలు ఆడనున్నారు.



ఇంగ్లాండ్ విలవిల

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (44 నాటౌట్) క్రీజులో అజేయంగా నిలువటంతో.. మూడో రోజు ఉదయం సెషన్లో భారత్ మరిన్ని ఓవర్లు బ్యాటింగ్ చేస్తుందనే అనుకున్నారు. కానీ టీమ్ ఇండియా సారథి వ్యక్తిగత రికార్డులను పట్టించుకోకుండా.. ఓవర్‌నైట్ డిక్లరేషన్‌తో ఇంగ్లాండ్ శిబిరంలో ఒత్తిడి పెంచింది. దీంతో ఉదయం సెషన్లోనే ఇంగ్లాండ్ రికార్డు 479 పరుగుల లక్ష్య ఛేదనకు బరిలోకి దిగింది. టీ20ల్లో మెరిసిన ఇంగ్లీశ్ క్రికెటర్లు.. రెడ్ బాల్ క్రికెట్లో పూర్తిగా తేలిపోయారు. భారత పేసర్లు ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను లేపయగా.. మిగతా కథ స్పిన్నర్లు తేల్చేశారు. పూజ (3/23), రేణుక సింగ్ (1/30) మెరుపులతో సోఫీ డంక్లీ (15), టామీ బ్యూమొంట్ (17), కెప్టెన్ హీథర్ నైట్ (21) సహా తొలి ఇన్నింగ్స్ స్టార్ నటాలీ సీవర్ బ్రంట్ (0) స్వల్ప స్కోర్లకే నిష్క్రమించారు. బంతి స్పిన్నర్ల చేతికి అందటంతో ఇంగ్లాండ్ మిడిల్, లోయర్ ఆర్డర్ విలవిల్లాడింది. దీప్తి శర్మ, రాజేశ్వరి గైక్వాడ్ ఆరు వికెట్లు పడగొట్టారు. 27.3 ఓవర్లలో 131 పరుగులకే ఇంగ్లాండ్ కథ ముగిసింది. డానీ వ్యాట్ (12), ఆమీ జోన్స్ (5), కేట్ క్రాస్ (16), లారెన్ ఫైలర్ (0) దీప్తి శర్మ మాయలో పడగా.. సోఫీ ఎకల్‌స్టోన్ (10), లారెన్ బెల్ (8)లను రాజేశ్వరి గైక్వాడ్ తిప్పేసింది. లంచ్ విరామానికి ముందే లాంఛనం ముగించిన టీమ్ ఇండియా 347 పరుగుల భారీ తేడాతో ఏకపక్ష విజయం సాధించింది.

స్కోరు వివరాలు

భారత మహిళల తొలి ఇన్నింగ్స్ : 428/10
ఇంగ్లాండ్ మహిళల తొలి ఇన్నింగ్స్ : 136/10
భారత మహిళల రెండో ఇన్నింగ్స్ : 186/6 డిక్లేర్డ్
ఇంగ్లాండ్ మహిళల రెండో ఇన్నింగ్స్ : సోఫీ (సి) డియోల్ (బి) పూజ 15, టామీ (బి) రేణుక 17, హీథర్ (సి) భాటియా (బి) పూజ 21, నటాలీ సీవర్ (బి) పూజ 0, వ్యాట్ (సి) రానా (బి) దీప్తి 12, ఆమీ జోన్స్ (సి) షెఫాలీ (బి) దీప్తి 5, ఎకల్‌స్టోన్ (బి) రాజేశ్వరి 10, చార్లీ డీన్ నాటౌట్ 20, కేట్ క్రాస్ (బి) దీప్తి 16, లారెన్ ఫైలర్ (బి) దీప్తి 0, లారెన్ బెల్ (సి) జెమీమా (బి) రాజేశ్వరి 8, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం : (27.3 ఓవర్లలో ఆలౌట్) 131.**

వికెట్ల పతనం : 1-27, 2-37, 3-37, 4-68, 5-68, 6-68, 7-83, 8-108, 9-108, 10-131.

బౌలింగ్ : రేణుక సింగ్ 6-1-30-1, స్నేహ్ రానా 4-0-19-0, పూజ 4-1-23-3, దీప్తి శర్మ 8-2-32-4, రాజేశ్వరి 5.3-1-20-2.

ఇక వన్డే సవాల్

భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే నేడు
మ.1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



జొహనెస్‌బర్గ్ : 2023 ప్రపంచకప్ ముగిసింది. సఫారీ సెమీఫైనల్లో, భారత్ ఫైనల్లో పరాజయం చవిచూశాయి. రెండు జట్లూ వరల్డ్‌కప్ వేదన నుంచి బయటపడలేదు. మరో ప్రపంచకప్‌కు ఇంకో నాలుగేండ్ల సమయం ఉంది. ఇప్పుడు వన్డే ఫార్మాట్‌కు పెద్ద ప్రాధాన్యత లేకపోయినా.. ఇరు జట్లు కుర్ర క్రికెటర్లకు అవకాశం కల్పించటం కోసం ఈ సిరీస్‌ను వేదిక చేసుకుంటున్నాయి. టీ20 సిరీస్ 1-1 సమం కాగా.. వన్డే సిరీస్‌ను నెగ్గేందుకు ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. జొహనెస్‌బర్గ్ వాండరర్స్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే పోరు నేడు.

కొత్త కెప్టెన్లు : వన్డే సిరీస్‌లో ఇరు జట్లకు సారథులు కొత్తవారే. భారత్‌కు కెఎల్ రాహుల్, దక్షిణాఫ్రికాకు మార్‌క్రామ్ నాయకత్వం వహిస్తున్నారు. రోహిత్, విరాట్, బుమ్రా, జడేజా లేకుండా భారత్ బరిలోకి దిగుతోంది. తిలక్ వర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్‌లు ఈ ఫార్మాట్‌లో జట్టులో స్థానం సుస్థిరం చేసుకోవటమే లక్ష్యంగా ఆడుతున్నారు. శ్రేయస్ అయ్యర్, రాహుల్ బ్యాట్‌తో.. కుల్దీప్, అర్షదీప్, ముకేశ్‌లు బంతితో కీలకం కానున్నారు. ఇక సఫారీలు సైతం కుర్రాళ్లనే ఎంచుకుంది. బర్గర్, ముల్డర్, టోనీలు సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు. మార్‌క్రామ్, డెవిడ్ మిల్లర్, క్లాసెన్, మహరాజ్, విలియమ్స్‌లు సఫారీలకు కీలకం.

సఫారీ టూర్‌కు షమి దూరం

స్టార్ పేసర్ మహ్మద్ షమి దక్షిణాఫ్రికా పర్యటనకు దూరమయ్యాడు. చీలమండ గాయంతో బాధపడుతున్న షమి ఆశించిన సమయానికి ఫిట్‌నెస్ సాధించలేదు.

భావోద్వేగాల్లేని ఫ్రాంచైజీ

- ముంబయి ఇండియన్స్‌పై అభిమానుల ఆగ్రహం
- కెప్టెన్‌గా రోహిత్‌ను తప్పించటంపై విమర్శలు

సోషల్ మీడియాలో గణనీయంగా తగ్గిన ఫాలోవర్లు

నవతెలంగాణ-ముంబయి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అత్యంత విజయవంతమైన జట్లలో ముంబయి ఇండియన్స్ ఒకటి. చెన్నై సూపర్‌కింగ్స్‌తో సమానంగా ఆ జట్టు ఐదు సార్లు చాంపియన్‌గా నిలిచింది. గత మూడు సీజన్లలుగా ముంబయి ఇండియన్స్‌ను టైటిల్ దాహం వెంటాడుతోంది. మరో టైటిల్ కోసం ఎదురు చూసేందుకు ముంబయి ఇండియన్స్ యాజమాన్యం సహనం చూపించలేదు. అందులో భాగమే.. హార్దిక్ పాండ్యను సొంత గూటికి తెచ్చుకుని మరీ సారథ్య పగ్గాలు అప్పగించింది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ వదలుకుని హార్దిక్ పాండ్య ముంబయి ఇండియన్స్‌కు తిరిగి రావటంతోనే అందరికీ అసలు విషయం అర్థమైంది. ఐపీఎల్ 16 నాటికి రోహిత్ శర్మ వయసు 38 ఏండ్లకు దగ్గర కానుంది. దీర్ఘకాలిక ప్రణాళికలను సైతం దృష్టిలో ఉంచుకుని ముంబయి ఇండియన్స్ సారథ్య పగ్గాలు హార్దిక్ పాండ్యకు అప్పగించేందుకు సిద్ధమైంది. పాండ్య కెప్టెన్సీ పగ్గాలు అప్పగించటంపై ఎవరికీ ఆశ్చర్యం లేదు.. కానీ మరీ ఇంత త్వరగా ఇస్తారని ఎవరూ ఊహించలేదు.


ముంబయి ఇండియన్స్ యజమాని నీతా అంబానితో ఆ జట్టు స్టార్ క్రికెటర్లు

ముంబయి దారి రహదారి

ఆటగాళ్లను కుటుంబంగా భావించే ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో కచ్చితంగా ముంబయి ఇండియన్స్ ఒకటి. ఆ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన ఎంతో మంది క్రికెటర్లను.. వివిధ బాధ్యతల్లో ఫ్రాంచైజీ కొనసాగిస్తోంది. కానీ జట్టును నడిపించే అంశంలో ముంబయి ఇండియన్స్ ఎన్నడూ భావోద్వేగాలకు చోటు ఇవ్వలేదు. సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, హర్భజన్ సింగ్, లసిత్ మలింగ, కీరన్ పొలార్డ్ ముంబయి ఇండియన్స్‌ను ఐపీఎల్ దిగ్గజంగా నిలిపిన వారిలో కీలకం. అయినా.. ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు చేసేందుకు ఎప్పుడూ వెనుకాడలేదు. ఇప్పుడు రోహిత్ విషయంలోనూ అదే జరిగింది. 2013 ఐపీఎల్ సీజన్ మధ్యలో రోహిత్ శర్మ కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్నాడు. అటువంటి పరిస్థితి మరోసారి పునరావృతం కావద్దనే ముంబయి ఇండియన్స్ 16వ సీజన్‌కు మూడు నెలల ముందే కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. ముంబయి ఇండియన్స్ క్రికెట్ వ్యవహారాల్లో నిర్ణయాలను యాజమాన్యం స్వయంగా పర్యవేక్షిస్తుంది. నాయకత్వం బృందంతో క్రియాశీలంగా సమాలోచనలు చేస్తుంది. హార్దిక్ పాండ్యను సారథిగా ఎంపిక చేయటంలో యాజమాన్యం పాత్ర అత్యంత కీలకం.

సోషల్ మీడియాలో లక్షల సంఖ్యలో అన్‌ఫాలోలు సహా ముంబయి స్టార్ క్రికెటర్ల పోస్టులు సైతం వైరల్ అయ్యాయి. సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రాలు హృదయం ముక్కలైన ఎమోజీలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. దీంతో అభిమానులు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించినందుకే బుమ్రా, సూర్య ఇలా స్పందించారని భావిస్తున్నారు.

అక్కడే అభ్యంతరం

చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ పగ్గాలు రవీంద్ర జడేజా అందుకున్నప్పుడు.. ఎటువంటి అలజడి లేదు. ఎందుకంటే చెన్నై నేరుగా కొత్త సారథిగా జడేజాను ప్రకటించలేదు. ఎం.ఎస్ ధోని స్వయంగా తప్పుకుంటున్నట్టు ప్రకటించాడు. జడేజాకు అన్ని విధాలుగా తోడు ఉంటానని వెల్లడించాడు. జడేజా నాయకత్వ శైలి సూపర్‌కింగ్స్‌ను గెలుపు దారిలో నడిపించలేదు అది వేరే కథ. కానీ ముంబయి ఇండియన్స్ యాజమాన్యం రోహిత్ శర్మకు ఆ గౌరవం ఇవ్వలేదు. 2023 ఐపీఎల్ ముగిసిన వెంటనే హార్దిక్ అంశాన్ని రోహిత్‌తో చర్చించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే షరతుతోనే హార్దిక్ ముంబయి గూటికి చేరినట్టు వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ పక్కనపెడితే.. రోహిత్ గౌరవంగా నాయకత్వ బాధ్యతలు వదిలేసే అవకాశం ఇవ్వలేదని అభిమానులు ముంబయి ఇండియన్స్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా (ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్) వేదికల్లో లక్షల సంఖ్యలో అభిమానులు అన్‌ఫాలో అవుతున్నారు. రోహిత్ అభిమానులు ఏకంగా ముంబయి ఇండియన్స్ జెర్సీలు తగులబెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న వీడియోలు వైరల్‌గా మారాయి.

రోహిత్ ది లీడర్



రోహిత్ శర్మ ముంబయి ఇండియన్స్‌ను ఐదు సార్లు చాంపియన్‌గా నిలిపాడు. 2013, 2015, 2017 సహా వరుసగా 2019, 2020 సీజన్లలో టైటిల్ అందించాడు. పొలార్డ్, మలింగ, హర్భజన్, బుమ్రా, సూర్యకుమార్, హార్దిక్ వంటి మ్యాచ్ విన్నర్లతో టైటిల్ నెగ్గటం పెద్ద విషయం కాదనే వాళ్లు సైతం ఉన్నారు. కానీ 2015 ఐపీఎల్‌లో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానం నుంచి పుంజుకుని మరీ చాంపియన్‌గా అవతరించింది. కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ముంబయి ఇండియన్స్‌కు ఇబ్బంది లేదు. కానీ ఫ్రాంచైజీ భవిష్యత్‌ను యాజమాన్యం ముందు వరుసలో నిలిపింది. బ్యాటర్‌గా గత రెండు సీజన్లలో రోహిత్ బ్యాటింగ్ సగటు వరుసగా 19.14, 20.75గా ఉంది. 2023 ప్రపంచకప్‌లో రోహిత్ బ్యాటింగ్ విధ్వంసం అతడిలోని హార్డ్ హిట్టర్‌ను గుర్తు చేసింది. కెప్టెన్సీ బాధ్యతలు వదిలేసిన స్వేచ్ఛతో రోహిత్ రానున్న సీజన్లో మరింత ప్రమాదకరం కానున్నాడు. రోహిత్ శర్మ నాయకత్వ శైలి సింపుల్. ఆటగాళ్లతో స్పష్టమైన సమాచారం పంచుకోవటం, వ్యూహ రచనలో కచ్చితత్వం పాటించటం. ముంబయి ఇండియన్స్, టీమ్ ఇండియా డ్రెస్సింగ్‌రూమ్‌లో యువ క్రికెటర్లు రోహిత్‌ను ఇష్టపడేందుకు ఇదే ప్రధాన కారణం.

వ్యవసాయానికి 'ఉపాధి'ని అనుసంధానిస్తాం

- కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపిస్తాం
- మరో నాలుగు ట్రిబుల్ ఐటీలను ఏర్పాటు చేస్తాం
- బెల్టుషాపులను మూసివేయిస్తాం
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టిన టి.రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగానే వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ చట్టాన్ని అనుసంధానిస్తామని కాంగ్రెస్ సభ్యులు టి.రామ్మోహన్‌రెడ్డి నొక్కి చెప్పారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ఆయన ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ..టీపీసీసీ అధ్యక్షులుగా రేవంత్‌రెడ్డి అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో ప్రజలు నిర్బంధ, నియంతృత్వ పాలనకు చరమగీతం పాడారన్నారు. గతంలో ఏదైనా సమస్యపై ధర్నా చేద్దామంటే ఆ రోజు ఉదయమే ఇండ్ల ముందు వందల మంది పోలీసులు పోగయ్యేవారనీ, ఇండ్ల నుంచి బయటకు రానివ్వలేదని చెప్పారు. తమది ప్రజాస్వామ్యయుత ప్రభుత్వమనీ, అలాంటి వాటికి దూరంగా ఉంటామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచిన విషయాన్ని ప్రస్తావించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి ఇవ్వడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 42వేల ఇందిరమ్మ ఇండ్లను పేదలకు పంచితే దానిపై సీబీడీ విచారణ చేయించారని విమర్శించారు. పేదలకు ఇండ్లు కట్టివ్వలేని బీఆర్ఎస్ నేతలు ఓర్వలేనితనంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయనీ, వేలాది విద్యాసంస్థలు మూతపడ్డాయని చెప్పారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య పథకాన్ని గత ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రతి మండలంలోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో మోడల్ స్కూళ్లను కట్టిస్తుందని తెలిపారు. బాసర ట్రిబుల్ ఐటీ మాదిరిగానే రాష్ట్రంలో మరో నాలుగు ట్రిబుల్ ఐటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తమ ప్రభుత్వం రైతుపక్షపాతిగా ఉంటుందన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ముచ్చర్లలో ఫార్మాసిటీని రద్దు చేస్తామనీ, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని ప్రజలకిచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామన్నారు. ఇచ్చిన హామీ మేరకు బెల్ట్ షాప్‌లను మూసివేయిస్తామని చెప్పారు. బీసీ కుల గణన చేసి ప్రతి జిల్లాకు ఒక బీసీ భవన్ కట్టిస్తామన్నారు. గతంలో ఇంట్లో ఒకటే పింఛన్ ఇచ్చి భార్యాభర్తలకు గొడవ పెట్టారనీ, తాము మాత్రం ఇంట్లో ఎంత మంది అర్హులుంటే అంతమందికి పింఛన్లు ఇస్తామన్నారు. మహిళలకు కూడా రూ.2500 ఇస్తామని చెప్పారు. ఆ తీర్మానాన్ని బలపర్చిన కాంగ్రెస్ సభ్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో జరుగుతున్న అన్యాయంపై కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామనీ, అయితే, తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల లక్షలాది ఎకరాల భూములు నీట మునుగుతున్నాయనీ, మంచిర్యాల పట్టణంలోకి కూడా వాటర్ వస్తుందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా గ్రావిటీతో నీళ్లు వచ్చే అవకాశం ఉన్నా రీడిజైన్ చేశారనీ, ప్రాజెక్టును ఆంధ్రా కాంట్రాక్టర్‌కు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణ కాంట్రాక్టర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. చాలానియోజకవర్గాల్లో మిషన్‌భగీరథ ద్వారా నీళ్లే అందలేదన్నారు. 60 వేల కోట్ల రూపాయలు ఎక్కడకు పోయాయని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది

సీఎం గ్లోబల్స్ ప్రచారాలకు తెరలేపారు : మాజీ మంత్రి టి హరీష్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మాజీ మంత్రి టి.హరీష్ రావు విమర్శించారు. శనివారం శాసన సభ వాయిదా అనంతరం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ తమకు సభలో నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం పారిపోయిందని విమర్శించారు. ఎంఐఎం, బీజేపీలకు తగిన సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం భయపడిందనీ, సీఎం రేవంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారాలను,అబద్ధాలను సభలో చెప్పి, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగినా అవకాశం ఇవ్వకపోగా, తప్పులు బయటపెడతామనే భయంతో మూడు నిమిషాల్లో మూడు సార్లు మైక్ కట్ చేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలకు నిలయమైన కాంగ్రెస్ పార్టీనుంచి నీతులు చెప్పించుకునే అగత్యం తమకు పట్టలేదని అన్నారు. విదేశీయురాలైన సోనియాగాంధీని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలుగా చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలో పీ.వీ.నరసింహా రావు సమాధికి గుంట జాగా ఇవ్వకుండా అవమానించారనీ, టంగుటూరు అంజయ్యను మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అవమానించడాన్ని తెలంగాణ సమాజం మరిచి పోదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం అమరవీరులను స్మరించుకున్నామనీ. కానిస్టేబుల్ కిష్టయ్య కూతురుని డాక్టర్ చదివించింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడే హక్కు సీఎంకు లేదనీ, ఉద్యమంలో రైఫిల్ పట్టుకుని రేవంత్ రెడ్డి తిరగలేదా? అంటూ ప్రశ్నించారు. వందలాది మంది ఉద్యమకారుల కేసులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసిందనీ, తమ మీద కూడా తెలంగాణ ఉద్యమ కేసులు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. రాష్ట్రం 6.59 శాతం సగటుతో వ్యవసాయ రంగంలో దేశంలో రెండవ స్థానంలో నిలిచిందని అన్నారు.

ఉద్యోగులకు త్వరలో పాత పెన్షన్!

- అసెంబ్లీలో ప్రకటించిన కాంగ్రెస్‌కు టీఎస్‌సీపీఎస్‌ఈయూ ధన్యవాదాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు త్వరలో పాత పెన్షన్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వర్తింపచేయనున్నట్టు ఆ పార్టీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రకటించారని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) తెలిపింది. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్యానించడం పట్ల ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ, ప్రధానకార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగి నరేష్ గౌడ్ ధన్యవాదాలు ప్రకటించారు.

ఓపీఎస్ అమలు చేస్తామనడం హర్షణీయం : టీజీజేఎల్ఏ

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామంటూ కాంగ్రెస్ ప్రకటించడం హర్షణీయమని టీజీజేఎల్ఏ-475 వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలను తక్షణమే చెల్లిస్తామనీ, ఆర్నెల్లలో పీఆర్సీ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని కాంగ్రెస్ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి మాట్లాడ్డాన్ని స్వాగతిస్తున్నామని ప్రకటించారు.

సీపీఎస్ రద్దు ప్రకటనపై సీపీఎస్‌టీఈఏ హర్షం

సీపీఎస్ రద్దు ప్రకటనపై సీపీఎస్‌టీఈఏ హర్షం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటీ భూపతిరావు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే సీపీఎస్‌ను రద్దు చేస్తామంటూ ప్రకటించడాన్ని ఉద్యోగులు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

కాంగ్రెస్ బీసీలకిచ్చిన హామీలు అమలు చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తెలంగాణ బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో కలిసిన ఆయన సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీసీ క్రిమిలేయర్ ఎత్తి వేయడం, స్థానిక సంస్థల్లో బీసీలకు ఇప్పుడున్న 18 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం, జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడం తదితర అన్ని హామీలను నెరవేర్చాలని కోరారు.

సేవా పురస్కారాలను అందుకున్న దక్షిణమధ్య రైల్వే సిబ్బంది

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన పలువురు అధికారులు జాతీయ స్థాయి అతి విశిష్ట రైలు సేవ పురస్కారాలను దక్కించుకున్నారు. న్యూఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆయా పురస్కారాలను అందజేశారు. కాజీపేట డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ డీఎస్ రామారావు, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ సీఎచ్. దినేష్ రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ మల్లెల శ్రీకాంత్, డివిజనల్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ శివకుమార్ కశ్యప్, మహిళా సబ్ ఇన్స్‌పెక్టర్ ప్రత్యూష, టికెట్ ఇన్స్‌పెక్టర్ టి.నటరాజన్, ట్రాక్ మెయింటెయినర్ వీ.రంగయ్యలు మంత్రి నుంచి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు ఛైర్మన్ జయ వర్మ సిన్హా ఇతర అధికారులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో జవాబుదారి తనం తప్పనిసరి

- రెరా ఛైర్మెన్ ఎన్ సత్యనారాయణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రియల్‌ఎస్టేట్ రంగంలో కొనుగోలు దారులు తాము కష్టపడి సంపాదించిన సొమ్ములో 71 శాతం పొదుపు చేస్తున్నారనీ, ఈ కారణంగా ఆ రంగంలో పారదర్శకత, జవాబుదారీ తనం తప్పనిసరి అని రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఛైర్మెన్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడలోని ఐఎంసీ ఆధ్వర్యంలో రెరా అధికారులకు,నారెడ్కో, క్రెడాయ్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఎంపికైన ప్యానల్ సభ్యులకు 'మధ్యవర్తిత్వం రాజీమార్గం' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక, వత్తి, వ్యాపార పరమైన మానవ సంబంధాలను పునరుద్ధరించడంలో మధ్యవర్తిత్వం తో కూడిన రాజీమార్గం ఎంతో దోహద పడుతుందని తెలిపారు. వ్యవసాయ రంగం తర్వాత దేశ జాతీయాభివృద్ధిలో రియల్ ఎస్టేట్ రంగం కీలకపాత్ర వహిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఉపాధి కల్పన పరంగా ఆ రంగం ఎంతో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో 'రెరా' అథారిటీ సభ్యులు కె.శ్రీనివాసరావు, జె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిసీపీఎస్‌పై కేంద్రం వైఖరి మార్చుకోవాలి

- ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్రం తన వైఖరిని మార్చుకోవాలని కోరారు. ఏఐఎఫ్‌టీవో జాతీయ సమావేశాల్లో పాల్గొని శనివారం ఆయన మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసినా ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వబోమంటూ అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని చెప్పారు. ఆయా రాష్ట్రాల వాటా, ఉద్యోగుల వాటాను తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఏఐఎఫ్‌టీవో కార్యవర్గ సభ్యులు బి గీత, త్రివేణిదేవి, రామేశ్వర్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనవరి 11,12 తేదీల్లో ఏఐఎస్టీఎఫ్ జాతీయ మహాసభలు

- ప్రధాన కార్యదర్శి ఇంద్రశేఖర్ మిశ్రా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అఖిల భారత ఉపాధ్యాయ సమాఖ్య (ఏఐఎస్టీఎఫ్) 27వ జాతీయ మహాసభలు వచ్చేనెల 11,12 తేదీల్లో కర్నూల్ పట్టణంలో జరుగుతాయని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఇంద్రశేఖర్ మిశ్రా చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని ఎస్టీయూ కార్యాలయంలో ఏఐఎస్టీఎఫ్ ఆహ్వానసంఘ సమావేశాన్ని ఏపీ, తెలంగాణ అధ్యక్షులు ఎల్ సాయిశ్రీనివాస్, ఎం పర్వత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం, విద్యాహక్కు చట్టంపై చర్చా పత్రం ఉంటుందని చెప్పారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్టీఎఫ్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఏపీ, తెలంగాణ ఎస్టీయూ ప్రధాన కార్యదర్శులు హెచ్ తిమ్మన్న, జి సదానందంగౌడ్, ఏఐఎస్టీఎఫ్ కార్యదర్శి అన్సారీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్, వై కరుణాకర్‌రెడ్డి, పోల్‌రెడ్డి, కమల్ అహ్మద్, పరమేశ్వర్, భాస్కర్, ఇష్తకారుద్దీన్, రాధ, జయలక్ష్మి, అజర్ జహన్, పి ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- పాత అసెంబ్లీ భవనంలోకి మండలి
- ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై సమావేశం
- ఎంఐఎం, హైదరాబాద్ ప్రజా ప్రతినిధులతో సమావేశం
- అసెంబ్లీ వద్ద ముళ్లకంచెల తొలగింపుపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశం
- మండలిలో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, అవకతవకతలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం శాసనమండలిలో జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం పగిలిపోయిందని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఇసుక మీద బ్యారేజీ కట్టినట్టు ఎక్కడా లేదని తెలిపారు. నిర్మించిన మూడేండ్లకే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో శాసనసభ సమావేశాల అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కాళేశ్వరం సందర్శనకు తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ.. ప్రభుత్వంలో ఉండి పదే పదే కాళేశ్వరంలో ఏదో జరిగినట్టు విమర్శించడమెందుకు?... విచారణ జరిపించుకోవాలని సూచించారు. దీంతో రేవంత్ రెడ్డి ప్రతిస్పందిస్తూ... కవిత మంచి సూచన చేశారు, ఇలాంటి సూచనలను స్వీకరిస్తామనీ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, దోషులను శిక్ష పడేలా చూస్తామని బదులిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ విధానపరంగా ఇబ్బంది ఉంటే మిగిలిన సభ్యులను తీసుకెళ్లి చూపిస్తామని తెలిపారు.

ప్రస్తుత శాసనమండలిని పాత అసెంబ్లీ భవనంలోకి మారుస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభ, శాసనమండలి ఒకే దగ్గర ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండలిని పాత భవనంలోకి మార్చేందుకు నిర్ణయించి, ఆ మేరకు బడ్జెట్‌ను కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాసనసభ సమావేశాలు ముగిశాక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, సంబంధిత అధికారులతో నిర్వహించబోయే ఈ సమావేశంలో ప్రభుత్వ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు.

మూసీనది సమస్యలతో పాటు పాత నగరంలో మెట్రో విస్తరణ, మైనార్టీల సంక్షేమం తదితర అంశాలను చర్చించేందుకు ఎంఐఎం సభ్యులు, హైదరాబాద్‌లోని ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

అసెంబ్లీ వద్ద ఉన్న ముళ్ల కంచెలను తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు దేశపతి శ్రీనివాస్ చేసిన విజ్ఞప్తిపై సీఎం స్పందిస్తూ, ఆ అంశం ప్రభుత్వ పరిధిలో ఉండబోదని స్పష్టం చేశారు. దీనిపై ఒక నిర్ణయం తీసుకునేందుకు శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మెన్, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

ఎంఐఎంను మోసం చేసిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత స్నేహంలో పడొద్దనీ చెబుతూనే ఉన్నామని ఎంఐఎంను ఉద్దేశించి రేవంత్ వ్యాఖ్యానించారు. లబ్దిదారులకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని ఎంఐఎం ఎమ్మెల్సీ బేగ్ చెప్పగా, రేవంత్ స్పందిస్తూ తాము మొదట్నుంచి బీఆర్ఎస్ తో దోస్తానా చేస్తే మోసం చేస్తుందని ఎంఐఎంకు చెబుతూనే ఉన్నామన్నారు. చివరకు అదే జరిగిందనీ, మోసం చేసే వాళ్లే బౌన్స్ అయ్యే చెక్కులిస్తారని తెలిపారు.

ఎర్రజెండా నీడన.....

తెలంగాణ ప్రజలు నిర్బంధం పెరిగినప్పుడల్లా స్వేచ్ఛ కోసం పోరాడారని రేవంత్ గుర్తుచేశారు. నైజాం రాచరికానికి వ్యతిరేకంగా ఎర్రజెండా నీడన సాగిన పోరాటం చేశారని తెలిపారు. 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమం కొన్ని హక్కులను సాధించుకోగలిగిందని తెలిపారు. ఉమ్మడి పాలనలో సమాన అభివృద్ధి లేక జరిగిన మలి దశ పోరాటం, కీర్తిశేషులు జైపాల్ రెడ్డి వ్యూహంతో పలు రకాల ఆటంకాల మధ్య తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. 2004లో స్వరాష్ట్ర హామీ ఇచ్చిన సోనియాగాంధీ 2014లో ఆ మాట మేరకు తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రం వచ్చి పదేండ్లు గడిచినా నీళ్లు, నియామకాలు, నిధుల్లో అదే వివక్ష కొనసాగుతుందనే భావన ప్రజల్లో ఉండిపోయిందని తెలిపారు. ఆ నిర్బంధం లేకుండా ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పాలన అందిస్తామనే హామీలతో ప్రజలకు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు, ప్రజలకు మధ్య సంబంధం తెగిందని తెలిపారు. కులసంఘాలు, పౌర హక్కుల సంఘాలు స్వేచ్ఛాయుతంగా నిరసన తెలుపుకోవచ్చని తెలిపారు. ప్రగతిభవన్ ముళ్ల కంచెలను బద్ధలు కొట్టామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాధీశులు.. సమైక్య పాలకులను ఆదర్శంగా తీసుకున్నారేమో... వారు వేసిన కంచెలను అలాగే కొనసాగించారని ఎద్దేవా చేశారు.

బీజేపీ వచ్చాకే హక్కులపై దాడి

ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితుల సమస్యలను చేర్చాలి

ఢిల్లీలో రాజకీయ పార్టీలకు వ్యవసాయ కార్మిక, దళిత, స్వచ్ఛంద సంఘాల విజ్ఞప్తి

నవతెలంగాణ-న్యూఢిల్లీ

'దేశంలో 17 శాతం పైగా ఉండి, గ్రామీణ ఉత్పత్తిలో ముఖ్యభాగమైన దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడి జరుగుతుంది. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం కల్పించిన వారి హక్కులు కాలరాయబడుతున్నాయి. 2024లో దేశంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో దళితుల సమస్యలు చేర్చాలి' అని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజకీయ పార్టీలను కలుస్తున్నామని ఆయన తెలిపారు. శనివారం నాడిక్కడ దళిత సమస్యలపై ఏర్పడ్డ కోఆర్డినేషన్ కమిటీ ప్రతినిధులు మల్లేపల్లి లక్ష్మయ్య, బి. వెంకట్, రాజ్యసభ ఎంపి వి.శివదాసన్, నిర్మల్, విక్రమ్ సింగ్, సాయిబాలాజీ, నటుప్రసాద్ తదితరులు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి డిమాండ్ చార్టర్ అందజేశారు. ఇటీవల సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత్ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్ ఏపీ, తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, దళితుల సమస్యలపై హైదరాబాద్‌లో 100 సంఘాలు, వ్యక్తులు కలిసి దళిత్ సమ్మిట్ నిర్వహించామన్నారు. ఈ సమస్యలు రాజకీయ ఎజెండా కోసం కో ఆర్డినేషన్ కమిటీని రూపొందించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే డిసెంబర్ 4న "మార్చ్ టూ పార్లమెంట్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కమిటీ పిలుపులో భాగంగా దశలు వారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు కోటి సంతకాలు సేకరించి రాష్ట్రపతి కి అందిస్తామన్నారు. కో ఆర్డినేషన్ కమిటి ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సదస్సులు నిర్వహించి, దళితుల సమస్యలపై చర్చ చేస్తామన్నారు. ప్రతి రాష్ట్రంలో దళితుల సమస్యలు అధ్యయనం చేయడానికి క్షేత్ర స్థాయిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని సర్వే నిర్వహించుతామన్నారు.



బీజేపీకి వ్యతిరేకంగా పని చేసే పార్టీలతో భేటీ

ఢిల్లీలో అఖిల భారత నాయకులనే కాకుండా రాష్ట్ర స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా పని చేస్తున్న డిఎంకె, ఆర్జేడి, ఎస్పీ, జెడియు, జెఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి వంటి ఇండియా ఫోరంలోని పార్టీలు, బిఎస్పి లాంటి నాయకులను కూడా కలవాలని నిర్ణయం తీసుకున్నామని వెంకట్ తెలిపారు. 12 డిమాండ్లలో భూ పంపిణీ మొదలు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు, రాజ్యాంగ హక్కులు పరిరక్షణ, దళితుల సమస్యలు పరిష్కారం లాంటి ప్రధానమైన డిమాండ్లను తీసుకోవడం జరిగిందన్నారు.2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించి, సామాజిక న్యాయం, సమన్యాయం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం బిజెపి యేతరశక్తులని ఈ కమిటీతో కలిసి రావాలని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

- కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఘటనలు

నవతెలంగాణ - శంకరపట్నం/కామేపల్లి

లారీ, కారు, బొలేరో వాహనం, లారీ ఢీకొన్న ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలు శనివారం కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో జరిగాయి. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో జరిగిన ఘటనకు సంబంధించి ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన బెల్లంకొండ ఆకాష్, అతని స్నేహితులు పైడిపల్లి రాకేష్, మ్యాదగొని శ్రావణ్ హనుమకొండ నుంచి వేములవాడకు కారులో వెళ్తున్నారు. తాడికల్ శివారులో కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రావణ్, ఆకాష్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన రాకేష్‌ను ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉంది. ఆకాష్ తండ్రి బెల్లంకొండ రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఆగిన లారీని ఢీకొన్న బొలేరో వాహనం

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం అడవి మద్దలపల్లి గ్రామ సమీపంలో గంగమ్మ ఆలయం వద్ద ధాన్యం లోడుతో ఆగి ఉన్న లారీని కోళ్ల లోడుతో వెళుతున్న బొలేరో వాహనం వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ పక్కన కూర్చున్న కురసం వెంకన్న(40) మృతిచెందారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..



బయ్యారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన గోగుల సాయి, కురసం వెంకన్న బొలేరో ట్రాలీలో కోళ్లు వేసుకొని వరంగల్ నుంచి ఏన్కూరు వెళ్తున్నారు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలోని మెయిన్ రోడ్డు వద్ద గల గంగమ్మ గుడి సమీపంలో ధాన్యం లోడుతో ఉన్న లారీని డ్రైవర్ రోడ్డుపై ఆపాడు. బొలేరో వాహనం లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో బొలేరోలో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ పక్కన కూర్చున్న కురసం వెంకన్న అక్కడికక్కడే మృతిచెందారు. అతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య కురసం కార్తీక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది.

ఎంజి మోటార్‌కు ఎన్ఇసిఎ అవార్డ్



న్యూఢిల్లీ : ఎంజి మోటార్ ఇండియాకు నేషనల్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ (ఎన్ఇసిఎ) 2023 లభించింది. వాహన పరిశ్రమలో ఇంధన సామర్థ్యం వినిమయంలో మెరుగైన ప్రగతి ని కనబర్చినందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అవార్డు ను పొందినట్లు తెలిపింది. విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ అవార్డును ఎంజి మోటార్ ఇండియా తరుపున ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బిజూ బాలేంద్రన్‌కు ఇంధన శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ అందజేశారు. తమ ఉత్పత్తులపై కార్బన్‌డైఆక్సైడ్ ఉద్గారాలను 36 శాతం మేర తగ్గించేలా తమ బ్రాండ్ కృషి చేసిందని ఆ సంస్థ పేర్కొంది.

ప్రభుత్వం వ్యక్తిగత ప్రతిష్టకు పోయింది :అక్బరుద్దీన్ ఓవైసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గవర్నర్ ప్రసంగంలో నియంతత్వం, నిరంకుశం తదితర పదాలను వాడటం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తిగత ప్రతిష్టకు పోయిందనే విషయం విదితమవుతున్నదని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. ప్రజా ప్రతినిధిగా తన 25 ఏండ్ల అనుభవంలో ఇలాంటి ప్రసంగం ఎప్పుడూ చూడలేదని ఆయన విమర్శించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ ఎవరిచ్చినా, ఎవరు తెచ్చినా తెలంగాణ సాధించింది మాత్రం కేసీఆర్, బీఆర్ఎస్సేనని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేసిందని ప్రశంసించారు. కొన్ని విషయాల్లో మాత్రం సమావేశాలు నిర్వహించినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్స్ అన్నింటినీ ఉర్దూలో కూడా నిర్వహించాలని సూచించారు. ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరి తెలపాలని కోరారు. మైనార్టీలకు, బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆయా హామీల అమలుకు నిధులు ఎక్కడ్నుంచి సమీకరిస్తారో చెప్పాలని అక్బర్ ఈ సందర్భంగా కోరారు.

చిన్న వ్యాపారులపై మీషో మరింత దృష్టి

హైదరాబాద్ : లక్షలాది మంది చిన్న వ్యాపారులకు వ్యాపార అవకాశాలను విస్తరించాలని నిర్దేశించుకున్నట్లు ఇ-కామర్స్ వేదిక మీషో తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ మాసాల్లోనే కొత్తగా 25,000 మంది విక్రేతలను చేర్చుకున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సంవత్సర ఆరంభంలో మీషో అనేక సాంకేతికతలను అందిపుచ్చుకుని అమలుచేయటం ద్వారా 1 అక్టోబర్ 2023 నుండి జిఎస్‌టియేతర విక్రేతలకు కూడా అవకాశాలు కల్పించినట్లయ్యిందని తెలిపింది. రూ.40 లక్షల లోపు టర్నోవర్ కలిగిన జిఎస్‌టి యేతర సంస్థలను ఇ-కామర్స్ వేదికల్లోనూ జిఎస్‌టి కౌన్సిల్ అనుమతించిన విషయాన్ని గుర్తు చేసింది. గడిచిన రెండు నెలల్లో చేరిన విక్రేతల్లో 40 శాతం జిఎస్‌టియేతర వాళ్లేనని వెల్లడించింది. కొత్తగా చేరిన వారు దాదాపు 1.30 లక్షల నూతన ఉత్పత్తులను ప్రవేశపెట్టారన్నారు. 2027 నాటికి కోటి విక్రేతలను తమ వేదికపై నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించిన

- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చిన్న గోల్కొండలో 'మా సంకల్పం అభివృద్ధి భారతదేశం' పేరుతో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించే రథాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. బ్రోచర్ విడుదల చేశారు. "మన సంకల్పం - వికసిత భారత్" అని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు నమో డ్రోన్ (పిచికారీ డ్రోన్) ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047కు వందేండ్లు అవుతుందనీ, అప్పటిలోగా భారత్‌ను అగ్రదేశాల సరసన నిలపడమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. రాజకీయాలు, కులాలు, మతాలు, భాషలకు అతీతంగా ఏకమై దేశాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, రైతులు, యువకులు, పొదుపు సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు అందరూ యాత్రలో పాల్గొని మోదీ గ్యారంటీ వాహనానికి ఘన స్వాగతం పలకాలని కోరారు.

బీజేపీ ఎమ్మెల్యేకు 25 ఏండ్ల జైలు శిక్ష

- మైనర్‌పై లైంగికదాడి చేసిన కేసులో యూపీలోని కోర్టు తీర్పు
- రూ.10 లక్షల జరిమానా విధించిన న్యాయస్థానం

లక్నో : బేటీ బచావో-బేటీ పడావో అంటూ లెక్చర్లు ఇచ్చే బీజేపీ నాయకులు గాడి తప్పుతున్నారు. ప్రభుత్వంలో ఉండి మహిళలకు రక్షణ కల్పించాల్సింది పోయి.. వారి పైనే అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. మైనర్‌పై పలు మార్లు లైంగికదాడి చేసినందుకు యూపీలోని బీజేపీ ఎమ్మెల్యేకు 25 ఏండ్ల జైలు శిక్ష పడింది. రూ.10 లక్షల జరిమానాను సైతం విధించింది. బాధితురాలి కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం..15 ఏండ్ల బాలికపై లైంగికదాడి చేసిన కేసులో బీజేపీ ఎమ్మెల్యే రాందులర్ గోండ్‌ను యూపీలోని స్థానిక కోర్టు దోషిగా తేల్చింది. ఈయన సోన్‌భద్ర జిల్లాలోని దుద్ది నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కోర్టు తీర్పుతో అసెంబ్లీకి ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష విధించబడిన శాసనసభ్యుడు నేరారోపణ జరిగిన తేదీ నుంచి అనర్హుడవుతాడు. తర్వాత ఆరు సంవత్సరాల పాటు అనర్హుడిగా ఉంటాడు.

షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక ఆహారం ఉండాలి

- సుప్రీంకోర్టులో పిటిషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ

షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడే ఆహారాన్ని అన్ని చోట్ల దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సుప్రీంకోర్టులో పొత్తూరి భారతీ ఫౌండేషన్ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసింది. ఈ కేసు సుప్రీంకోర్టుకి సెలవులు అనంతరం విచారణకు జనవరి నెలలో రానుంది. ఇప్పుడు షుగర్ వ్యాధిగ్రస్తులకి ఉపయోగపడే ఆహారంపై అవగాహన అందరికీ ఉన్నా అది అందుబాటులో లేకపోవడం వలన వారు సాధారణ ఆహారం తీసుకుని వ్యాధిని పెంచుకుంటున్నారని, కనుక వెంటనే అన్ని రెస్టారెంట్లలోనూ షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడే ఆహారాన్ని అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఈ పిటిషన్‌లో కోరింది.